



పోర్టు స్టేడియంలో పుట్టలో పాలు పోస్తున్న భక్తులు

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

- పుట్టల్లో పాలు పోసేందుకు బారులుతీరిన భక్తులు
- కిటకిటలాడిన జూ, కంబాలకొండ
- ఎల్లమ్మపుట్ట వద్ద భారీగా క్యూ
- ఏయూ ఇంజనీరింగ్ కళాశాల రోడ్డులో ట్రాఫిక్ జామ్




జగదాంబ జంక్షన్ సమీపంలోని ఎల్లమ్మ పుట్ట వద్ద పాలు పోస్తున్న భక్తులు

నాగుల చవితిని జిల్లా వాసులు మంగళవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా నగరంలో ఉదయం నుంచీ సందడి వాతావరణం నెలకొంది. తెల్లవారుజాము నుంచి పుట్టవద్దకు చేరుకునేందుకు భక్తులు ఉత్సాహం చూపించారు. నగరంలోని పోర్టు స్టేడియం కిటకిటలాడింది, పోతురాజు పుట్ట, ఎల్లమ్మపుట్ట, ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలోని పుట్టల వద్ద పాలు పోసేందుకు భారీగా బారులు తీరారు. మరికొంతమంది శివారు ప్రాంతాలకు తరలివెళ్లారు. ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాలలోని పుట్టల్లో పాలు పోసి, సాయంత్రం వరకు అక్కడే సందడిగా గడిపారు. కంబాలకొండ పార్కులోని పుట్ట వద్ద భక్తులు పాలు పోసేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అంతటా పండుగ వాతావరణం కనిపించింది.

రెడ్డి మాస్టారు ఇకలేరు

మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణ కన్నుమూత




మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణ (ఫైల్ ఫొటో)

- ఉపాధ్యాయ వృత్తి నుంచి రాజకీయాల్లోకి...
- తెలుగుదేశం పార్టీతో అరంగేట్రం
- 1983 ఎన్నికల్లో డమ్మీగా నామినేషన్
- ప్రధాన అభ్యర్థి నామినేషన్ తిరస్కరణకు గురికావడంతో అనూహ్యంగా పోటీలో నిలిచిన వైనం
- తొలిసారే ఘన విజయం... వరుసగా ఐదుసార్లు గెలుపు
- ఉమ్మడి జిల్లాలో ఇంతవరకూ అదే రికార్డు
- ఎన్టీఆర్ కేబినెట్‌లో పశుసంవర్థక శాఖ నిర్వహణ
- టీటీడీ బోర్డు సభ్యునిగా, హస్తకళల బోర్డు చైర్మన్‌గా పదవులు నిర్వహణ
- ఎమ్మెల్యే అయిన తరువాత ఐదు ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం
- నిరాడంబర జీవితం... అజాత శత్రువుగా గుర్తింపు
- నేడు పెదగోగాడలో అంత్యక్రియలు

చోడవరం/మాడుగుల/చీడికాడ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): **మాజీ మంత్రి, మాడుగుల నుంచి వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన రెడ్డి సత్యనారాయణ (99) మంగళవారం తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారు. నియోజకవర్గ ప్రజలతోపాటు రాజకీయ నాయకులు 'రెడ్డి మాస్టారు'గా పిలుచుకునే ఆయన వృద్ధాప్య సమస్యలతో చీడికాడ మండలం పెదగోగాడలోని తన నివాసంలో ఉదయం 5.15 గంటలకు కన్నుమూశారు. రెడ్డి సత్యనారాయణ మాడుగుల నియోజకవర్గం నుంచి వరుసగా 1983, 1985, 1989, 1994, 1999 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎన్టీఆర్ కేబినెట్‌లో పశు సంవర్థక శాఖా మంత్రిగా పనిచేశారు. మూడుసార్లు తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యునిగా, రాష్ట్ర హస్త కళల బోర్డు చైర్మన్‌గా, టీడీఎల్‌పీ ఉపాధ్యక్షుడి పదవులు నిర్వహించారు.**





ఎన్టీఆర్, చంద్రబాబునాయుడులతో రెడ్డి సత్యనారాయణ

ఉపాధ్యాయ వృత్తి నుంచి రాజకీయాల్లోకి...

రెడ్డి రామస్వామినాయుడు, అచ్చాలమ్మ దంపతులకు 1925వ సంవత్సరంలో సత్యనారాయణ రెండో సంతానంగా జన్మించారు. వాస్తవంగా రామస్వామినాయుడు సొంతూరు ప్రస్తుత విజయనగరం జిల్లాలో ఉన్న కొత్తవలస మండలం కంటకాపల్లి గ్రామం. ఆయన చీడికాడ మండలం పెదగోగాడకు చెందిన అచ్చాలమ్మను వివాహం చేసుకుని ఇక్కడకు ఇల్లరికం వచ్చారు. కాగా ఎస్ఎస్ఎల్‌సీ (ప్రస్తుతం పదో తరగతి) వరకు చదివిన రెడ్డి సత్యనారాయణ ఉపాధ్యాయ శిక్షణ పూర్తి చేసుకుని 1952లో ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చారు. పెదగోగాడకు చెందిన నారాయణమ్మతో వివాహం అయ్యింది. వీరికి ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. రెడ్డి సత్యనారాయణ 1982 వరకు ఉపాధ్యాయునిగా పనిచేశారు. అదే ఏడాది ఎన్‌టీ రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో చేరారు.

వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా రికార్డు

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తరువాత 1983 ... మిగతా 4వ పేజీలో

ఇన్‌చార్జుల ఏలుబడిలో అటవీ శాఖ

- రెండు నెలలుగా డీఎఫ్‌వో పోస్టు ఖాళీ
- శ్రీకాకుళం డీఎఫ్‌వోకు అదనపు బాధ్యతలు
- జూలో ఏసీఎఫ్‌కు క్యూరేటర్, స్క్వాడ్ డీఎఫ్‌వో బాధ్యతలు

విశాఖపట్నం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జిల్లా అటవీ శాఖను అధికారుల కొరత వెంటాడుతోంది. అటవీ శాఖాధికారిగా పనిచేసిన అనంతశంకర్ మూడు నెలల క్రితం బదిలీపై రాష్ట్ర ప్రణాళికా విభాగానికి వెళ్లారు. తొలుత సబ్ డీఎఫ్‌వోకు కొద్ది రోజులు ఈ బాధ్యతలు అప్పగించారు. రెండు నెలల కిందట శ్రీకాకుళం డీఎఫ్‌వో వెంకటేశ్‌కు విశాఖ బాధ్యతలు అప్పగించారు. నగరానికి పొరుగునున్న అనకాపల్లి, విజయనగరం డీఎఫ్‌వోలను కాదని శ్రీకాకుళం డీఎఫ్‌వోకు అప్పగించడం గమనార్హం. విశాఖ డీఎఫ్‌వో పలు కీలక బాధ్యతలు నిర్వర్తించాల్సి ఉంటుంది. విశాఖ నుంచి భీమిలి వరకూ తీరం పొడవునా ఉన్న అటవీ శాఖ ఆస్తులు కాపాడుకోవాలి. దీనికితోడు సముద్ర తీరంలో నిర్మాణాలకు సీఆర్‌జడ్ అనుమతుల విషయంలో డీఎఫ్‌వోదే కీలకపాత్ర. ఇంకా 1,400 హెక్టార్ల కంబాలకొండ రిజర్వు ఫారెస్టును పర్యవేక్షించాలి. ఈ ... మిగతా 4వ పేజీలో

అక్కడ ఉన్నది సగం మొక్కలే...

- తీరంలో ప్లాంటేషన్‌పై అటవీ సంరక్షణాధికారి విచారణ
- ఆంధ్రజ్యోతి ఎఫెక్టు



సముద్ర తీరంలో కనిపించని మొక్కలు

విశాఖపట్నం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): సాగర్‌నగర్ వద్ద బీచ్‌లో అటవీ శాఖ ఏడాది క్రితం నాటిన 25 వేల మొక్కల్లో ప్రస్తుతం సగం మాత్రమే ఉన్నాయని తేల్చారు. వాటిలో చాలా వరకూ నాటినవి నాటినట్టే ఉన్నాయి. 'మొక్కల పేరుతో మెక్కేశారు' శీర్షికన గత నెల 29న 'ఆంధ్రజ్యోతి' కథనం ప్రచురించింది. ఈ నేపథ్యంలో విశాఖ సర్కిల్ ముఖ్య అటవీ సంరక్షణాధికారి బి.మహ్మద్ దివాన్ మైదీన్ విచారణకు ఆదేశించారు. విశాఖ రేంజ్ అధికారి శాస్త్రి తన సిబ్బందితో ఒక దఫా విచారణ చేపట్టారు. మొక్కలు ఏ మేరకు ఉన్నదీ అంచనా వేశారు. తీరంలో కొన్ని వరుసల్లో మొక్కలు లేకపోవడం గుర్తించిన సిబ్బంది...అసలు అక్కడ నాటలేదని నిర్ధారణకు వచ్చారని తెలిసింది. ప్రస్తుతం సగం మొక్కలు మాత్రమే ప్రస్తుతం ఉన్నాయని ఉన్నతాధికారులకు నివేదిక ఇచ్చారని తెలిసింది. అయితే మరోసారి విచారణ చేపట్టాలన్న ఆదేశాల మేరకు రేంజ్ అధికారి తన బృందంతో మొక్కలు లెక్కించే పనిలో ఉన్నారు. అయితే మొక్కలు నాటినప్పటి నుంచి పెంపకం వరకూ అవినీతి జరిగిందని వాదన వినిపిస్తోంది.

మున్సిపల్ ఉపాధ్యాయుల పదోన్నతులపై గందరగోళం

- రోస్టర్, ఖాళీలపై స్పష్టత కరువు
- సిద్ధంకాని సీనియారిటీ జాబితా

విశాఖపట్నం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ పరిధిలోని మునిసిపల్ పాఠశాలల్లో పనిచేసే టీచర్ల పదోన్నతుల వ్యవహారం గందరగోళంగా మారింది. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సీనియారిటీ వివరాలు వెల్లడించిన విద్యాశాఖ, స్కూలు అసిస్టెంట్/తత్సమాన కేడర్‌లకు సంబంధించి సీనియారిటీ జాబితాపై తర్జనభర్జన పడుతుంది. మునిసిపల్ టీచర్ల జీతభత్యాలు, పదోన్నతులు గతంలో జీవీఎంసీ విద్యా విభాగం చూసేది. మూడేళ్ల క్రితం ఆ బాధ్యత జిల్లా విద్యాశాఖకు అప్పగించారు. జీవీఎంసీ ఆధీనంలో ఉన్నప్పుడు టీచర్ల సర్వీస్ వ్యవహారాల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం జరిగింది. చివరకు విద్యా శాఖకు వచ్చిన తరువాత అదే కొనసాగింది. డీఈవో కార్యాలయంలో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న ఒక ఉద్యోగి నిర్వాకంతో ప్రస్తుతం పదోన్నతుల వ్యవహారంలో స్పష్టత లేదని టీచర్లు ఆరోపిస్తున్నారు. పదోన్నతులకు సంబంధించి గత నెల 28వ తేదీన తాత్కాలిక సీనియారిటీ జాబితా విడుదల చేసి అభ్యంతరాలు స్వీకరించి తుది ... మిగతా 4వ పేజీలో

ఎక్సైజ్‌లో వసూల్‌రాజాలు



- మద్యం దుకాణాలకు ఇండెంట్
- నెలవారీ మామూళ్లు ఇవ్వాలని అడుగుతున్న సిబ్బంది
- ఇప్పుడున్న పరిస్థితిలో ఇవ్వలేమని చేతులెత్తేస్తున్న కొంతమంది వ్యాపారులు
- కొందరు మాత్రం కేసుల భయంతో చూస్తామంటూ దాటవేత ధోరణి
- అధికారుల ప్రమేయం ఉందనే అనుమానాలు
- అవన్నీ అవాస్తవమని కొట్టిపారేస్తున్న ఉన్నతాధికారులు

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి) **ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖలోని కొంతమంది సిబ్బంది వసూళ్లకు తెరలేపారు. నెలవారీ మామూలు ఇవ్వాలంటూ వ్యాపారులకు హుకుం జారీచేస్తున్నారు. అధికారుల ప్రమేయం ఉన్నట్టు బయటపడనప్పటికీ వారి ఆదేశాలతోనే సిబ్బంది రంగంలోకి దిగారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పుడున్న పరిస్థితుల్లో తాము మామూళ్లు ఇవ్వలేమని కొంతమంది వ్యాపారులు స్పష్టంగా చెప్పేస్తుండగా, మరి కొందరు మాత్రం కేసులు పెడతారేమోననే భయంతో చూద్దామంటూ దాటవేత ధోరణి అవలంబిస్తున్నారు.**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మద్యం దుకాణాలను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించాలని నిర్ణయించింది. రెండేళ్ల కాల పరిమితితో దుకాణాలను లాటరీ విధానంలో కేటాయించింది. విశాఖ జిల్లాలో 155 దుకాణాలకు గత నెల 14న లాటరీ నిర్వహించారు. లాటరీలో దుకాణాలు దక్కించుకున్న వారంతా గత నెల 16 నుంచి విక్రయాలు ప్రారంభించుకునేందుకు అనుమతులు జారీచేశారు. అయితే పలు కారణాల వల్ల ఇప్పటికీ 25 దుకాణాలు ప్రారంభం కాలేదు. మిగిలిన దుకాణాల్లో మాత్రం విక్రయాలు జరుగుతున్నాయి. ఇదిలావుంటే ఎక్సైజ్ శాఖకు చెందిన కొంతమంది సిబ్బంది మద్యం దుకాణాల నుంచి నెలవారీ ... మిగతా 4వ పేజీలో

వీఎంఆర్‌డీఏకు నిధుల కొరత



- ఆదాయం రూ.150 కోట్లు, వ్యయం రూ.200 కోట్లు
- గతంలో రూ.వెయ్యి కోట్లకుపైగా డిపాజిట్లు
- వైఎస్ హయాంలో ప్రభుత్వానికి జమ
- జగన్ హయాంలో జగనన్న కాలనీల్లో అభివృద్ధి పనులకు రూ.450 కోట్లు ఖర్చు
- ఆ నిధులు వెనక్కి రాక ఇప్పుడు ఉక్కిరిబిక్కిరి

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి) విశాఖ మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) నిధుల కొరతతో ఉక్కిరిబిక్కిరి అవుతోంది. లేఅవుట్లకు అనుమతులు ఇచ్చేటప్పుడు రియల్టర్లు కట్టే ఫీజులు, భూవినియోగ మార్పిడి రుసుములు, వాణిజ్య సముదాయాలపై అద్దెలు, పార్కులు, మ్యూజియాల ద్వారా వీఎంఆర్‌డీఏకు ఏడాదికి రూ.150 కోట్లకు మించి ఆదాయం రాదు. మాస్టర్ ప్లాన్ రహదారుల నిర్మాణం, సిబ్బంది జీతభత్యాలు, నిర్వహణ ఖర్చులు, కొత్త ప్రాజెక్టుల కోసం ఏటా వచ్చే ఆదాయం కంటే అదనంగా మరో రూ.50 కోట్లు ఖర్చు అవుతోంది. అయితే అప్పుడప్పుడు భూములు వేలం వేసినప్పుడు కొంత మొత్తం వస్తుంది. ఖర్చులు పోను ఆ మొత్తం సుమారు రూ.1,400 కోట్ల వరకూ బ్యాంకులో డిపాజిట్ల రూపంలో ఉండేవి. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రభుత్వ అవసరాల కోసం భూములు విక్రయించే బాధ్యత వుడాకు అప్పగించారు. అయితే అనుకున్నంత మొత్తం రాకపోవడంతో వుడా తన దగ్గరున్న రూ.1,000 కోట్ల డిపాజిట్లను బ్యాంకుల నుంచి డ్రా చేసి నాటి ప్రభుత్వానికి జమ చేసింది. ఆ మొత్తం వేలం ద్వారా వుడాకు వచ్చినట్టు భావించి ఆదాయ పన్ను శాఖ ట్యాక్స్ కట్టాల్సిందిగా నోటీసులు జారీచేసింది. సమాధానం ఇచ్చేలోగానే బ్యాంకుల్లో ఉన్న నిధులు లాగేసుకుంది. ఇలా దాదాపు రూ.420 కోట్లు ఆదాయ పన్ను శాఖ వద్ద ఉండిపోయాయి. ట్రిబ్యునల్‌ను ఆశ్రయించినా ఫలితం కనిపించలేదు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం జరిగిందంతా కేంద్ర ఆర్థిక శాఖకు వివరించి ఐటీ శాఖ నుంచి ఓ రూ.250 కోట్ల వరకు వెనక్కి రప్పించింది. దశల వారీగా కొద్దికొద్దిగా ... మిగతా 4వ పేజీలో

7,777

ఇదీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు నమోదుకు వచ్చిన దరఖాస్తుల సంఖ్య



- శ్రీకాకుళం జిల్లా నుంచి అత్యధికంగా 2,074 రాక
- అల్లూరి జిల్లా నుంచి కేవలం 179...
- ఓటర్ల నమోదుకు నేడే తుది గడువు
- 23వ తేదీ తరువాత మరోమారు అవకాశం

విశాఖపట్నం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): **వచ్చే ఏడాది నిర్వహించనున్న ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించి ఓటర్ల నమోదుకు బుధవారంతో గడువు ముగియనున్నది. ఇప్పటివరకూ 7,777 మంది ఉపాధ్యాయులు ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిలో 5,702 మంది దరఖాస్తులు పరిశీలించి అప్‌లోడ్ చేయగా, మిగిలినవి వేర్వేరు దశల్లో ఉన్నాయి.**

ఓటర్ల నమోదుకు సెప్టెంబరు 30వ తేదీ నుంచి ఎన్నికల సంఘం అనుమతి ఇచ్చినా... తొలి నుంచి టీచర్లు అంతగా ఆసక్తి చూపలేదు. రెవెన్యూ యంత్రాంగం పదేపదే విద్యాశాఖ అధికారులతో సమావేశాలు నిర్వహించిన నేపథ్యంలో గడచిన వారం, పది రోజుల నుంచి దరఖాస్తుల రాక పెరిగింది. బుధవారం నాటికి ఆన్‌లైన్‌లో 3,060, ఆఫ్‌లైన్‌లో 2,642 దరఖాస్తులు వచ్చాయి. ఆన్‌లైన్‌లో వచ్చిన మరో 575 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవికాకుండా మరో 1500 దరఖాస్తులు ఆరు జిల్లాల పరిధిలో తహసీల్దార్ల కార్యాలయాలకు చేరాయి. ఇప్పటివరకూ వచ్చిన దరఖాస్తులు పరిశీలిస్తే...శ్రీకాకుళం జిల్లా నుంచి అత్యధికంగా 2,074 వచ్చాయి. విశాఖపట్నం జిల్లా నుంచి 1,305, విజయనగరం జిల్లాలో 1,079, అనకాపల్లి నుంచి 631, పార్వతీపురం మన్యం నుంచి 434 దరఖాస్తులు రాగా...అల్లూరి సీతారామరాజు జిల్లా నుంచి కేవలం 179 మంది టీచర్లు మాత్రమే ఓటు నమోదుకు (ఇప్పటివరకూ అప్‌లోడ్ చేసినవి) ముందుకొచ్చారు. ఓటర్ల నమోదుకు బుధవారంతో గడువు ముగియనున్నది. గడువులోగా వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన తరువాత ఓటర్ల జాబితా రూపొందించి ఈనెల 23వ తేదీన ముసాయిదా విడుదల చేస్తారు. ముసాయిదా జాబితాపై ... మిగతా 4వ పేజీలో

పుట్టలు మాయం.. కృత్రిమమే ఆధారం

▸ కాంక్రీట్ జంగిల్‌లో భక్తుల అవస్థలు


అబ్దుల్ కలాం పార్కులో ఉందా లేదా అన్నట్టు ఉన్న పుట్ట వద్ద పూజలు


ఎంపీవీ కాలనీలో కృత్రిమ పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు

వెంకోజీపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నాగుల చవితి పండుగ వచ్చిందంటే చాలు తెలుగువారు అత్యంత గౌరవంగా నిర్వహించుకునే వేడుక. తెల్లవారు జామునే లేచి ఇంటిలో పూజ చేసుకుని, అనంతరం పాలు, గ్రుడ్లు, వివిధ పండ్లు, నువ్వుపప్పు, బెల్లంతో పిండివంటలు తయారు చేసుకుని పుట్టలో వేసి పూజ చేసుకుంటారు. అలా చేసుకునేందుకు భక్తులు మంగళవారం వాడవాడలా పుట్టల కోసం అన్వేషించారు. ఒకప్పుడు అటవి ప్రాంతంలా ఖాళీ స్థలాలు ఉండేవి. ఇప్పుడు కొండలను సైతం పిండి చేసి బహుళ అంతస్తులు నిర్మిస్తుండడంతో పుట్టల జాడ లేకుండా పోయింది. ఈ క్రమంలో పాత వెంకోజీపాలెం, హెచ్‌బీ కాలనీ ప్రాంతాలలో పుట్టల జాడ కనిపించకుండా పోయింది. హెచ్‌బీ కాలనీ అబ్దుల్ కలాం పార్కులో ఉన్న చిన్నపాటి పుట్టనే భక్తులు ఉపయోగించుకున్నారు. అంతే కాకుండా మరికొంత మంది ఇక్కడి స్టీల్‌ప్లాంట్ క్వార్టర్స్ ప్రాంతంలో ఖాళీగా స్థలాలలో ఉన్న చిన్న చిన్న పుట్టలలోనూ భక్తులు పూజలు నిర్వహించుకున్నారు. మరికొందరు కొండల పైకి, మరికొంతమంది దూర ప్రాంతాలకు వెళ్లి మరీ పుట్ట పూజ నిర్వహించుకున్నారు.

ఎంవీ కాలనీలో..

ఎంవీపీ కాలనీ (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ దరి అప్పుఘర్ సమీపంలో ప్రధాన రహదారిని ఆనుకుని ఓ చిన్న ఆలయం వద్ద పుట్ట ఉంటుంది. అది కృత్రిమ పుట్ట. కానీ అందులోనే చాలా మంది భక్తులు నాగుల చవితి సందర్భంగా గుడ్లు, పాలు పోసి పూజలు చేశారు. చాలా కాలంగా మత్స్యకారులు ఇక్కడ పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అప్పుఘర్ ఏపీ టూరిజం అతిథి గృహం సమీపంలో ఉన్న యల్లమ్మ తల్లి ఆలయం ఎదురుగా ఉన్న ఈ పుట్ట వద్ద మత్స్యకారులు పూజలు నిర్వహిస్తుంటారు. 'అంతా భవనాలమయం అయిపోయిన ఈ మహా నగరంలో సహజమైన పుట్ట ఎక్కడ దొరుకుతుంది, అయిన కాడికా అయిందనిపించడం తప్ప' అంటూ పలువురు భక్తులు వ్యాఖ్యానించారు.

ఆర్కే బీచ్‌లో ఛట్ పూజా వేడుక రేపు

మద్దిలపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఆర్కే బీచ్ పాండురంగాపురం ఆలయం ఎదురుగా ఈ నెల 7న ఛట్ పూజా వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్టు ఛట్ పూజాసమితి అధ్యక్షుడు ప్రకాష్ భరతియా చెప్పారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉత్తర భారతదేశంలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే అతిపెద్ద పండుగ ఛట్‌పూజ అన్నారు. ఇక్కడ స్థిరపడిన ఉత్తరాది ప్రజల కోసం గత ఆరేళ్లుగా ఆర్కే బీచ్‌లో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సూర్య భగవానునికి తన సోదరి చేటమాతా ద్వారా అర్ఘ్యం నిర్వహించడమే ఛట్ పూజా విశేషమని చెప్పారు. సూర్యభగవానుడుకి అత్యంత ప్రీతికరమైన కార్తీక షష్టి తిది రోజున ఈ పండుగ జరుపుకుంటామన్నారు. 7న సాయంత్రం 4 గంటల నుంచి బీచ్ రోడ్డులో నిర్వహించే చట్‌పూజ వేడుకలకు స్థానిక ప్రజలు పాల్గొనాలని కోరారు. ఛట్ మాతా సూర్యదేవుని సందర్శించి చేటతో అర్ఘ్యం ఇచ్చి, మరుసటి రోజు ఉదయం కూడా అర్ఘ్యం ఇవ్వాలని, అప్పుడే సూర్యభగవానుడు ఆశీర్వాదం పొందుతారని చెప్పారు. ఈ సమావేశంలో చట్‌పూజా సమితి నిర్వహకులు సుభాస్‌చంద్రరాయ్, వికాస్ భర్తియా, ఆనంద్ పాథక్ పాల్గొన్నారు.

భక్తిపారవశ్యంతో నాగులచవితి పూజలు

▸ తెల్లవారు జాము నుంచే భక్తుల కోలాహలం ▸ సహజ సిద్ధమైన పుట్టల వద్ద భక్త'జనం'


పూజలు చేస్తున్న మేయర్ దంపతులు


వెంకోజీపాలెం : పూజలు చేస్తున్న భక్తులు

వెంకోజీపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం మంగళవారం, నాగుల చవితిని పురస్కరించుకుని కొత్త వెంకోజీపాలెంలోని జ్ఞానానంద ఆశ్రమం శ్రీగౌరీజ్ఞానలింగేశ్వరాలయ దేవస్థానంలో వేంచేసి ఉన్న నాగదేవత, శివుడు సమేతంగా ఉన్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని విశేష అభిషేకాలు నిర్వహించారు. పాలు, పెరుగు, తేనే, నెయ్యి, పంచదార. పసుపు, కుంకుమ, విభూది, పుష్పాలు, రోజ్‌వాలు తదితరాలతో స్వామిని భక్తులు స్వయంగా అభిషేకం జరిపారు. భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. కార్యక్రమంలో అర్చకులు సుబ్రహ్మణ్యశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ (ఆంధ్రజ్యోతి) : నాగులు చవితి సందర్భంగా పలు చోట్ల పుట్టల వద్ద భక్తులు పూజలు చేశారు. నగర మేయర్ హరివెంకట కుమారి కుటుంబ సభ్యులతో కలిసి ముడసర్లోవ పార్కులో గల పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు. బీఆర్‌టీఎస్ రోడ్డులో గల పుట్టల వద్దకు అధిక సంఖ్యలో భక్తులు చేరుకొని పూజలు చేశారు. జూ పార్కు, కంబాల కొండ పార్కు, విమ్స్ ఆస్పత్రి తదతర ప్రాంతాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. వేకుల జాము నుంచి సాయంత్రం వరకూ ఆయా ప్రాంతాల్లో సందడి నెలకొంది. విశాఖ వ్యాలీ స్కూలు వద్ద కూడా అధికంగా పుట్టలు ఉండడంతో ఆ ప్రాంతంలో కోలాహలం నెలకొంది.

ట్రాఫిక్ సమస్యపై ఉమ్మడి కార్యాచరణ

▸ వివిధ విభాగాల అధికారులతో జీవీఎంసీ కమిషనర్, సీపీ సమావేశం


సమీక్షలో పాల్గొన్న జీవీఎంసీ, పోలీసు అధికారులు

వెంకోజీపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నగరంలో ట్రాఫిక్‌కు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించుటకు జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్, నగర పోలీసు కమిషనర్ శంకబ్రత బాగ్చి పలు విభాగాల అధికారులతో జీవీఎంసీలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాలు, కూడళ్లలో కలుగుతున్న ట్రాఫిక్‌నకు సంబంధించి సీసీ కెమెరాలు, వీధిలైట్లు, ట్రాఫిక్ సిగ్నల్, జంక్షన్ లైట్లు, జాతీయ రహదారిపై లైట్లు, కాంతివంతం లేని లైట్లు, గుర్తించిన చీకటి ప్రదేశాలు, కొత్తగా ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటు రోడ్ల మరమ్మతులు తదితర సమస్యల పరిష్కారానికి జీవీఎంసీ సహకారం అవసరం అన్నారు. నగరంలో హత్యలు, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి తాగే బృందాలు వంటి వాటిని నియంత్రణకు పటిష్ట చర్యలు అవసరమన్నారు. రోడ్డు ఆక్రమణలు ఎక్కువగా ఉండడం కూడా ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారుతోందన్నారు.

అనంతరం జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ స్పందిస్తూ నగరంలో 1.18 లక్షలకు పైగా వీధి దీపాలు వివిధ జంక్షన్లలో ఉన్నాయన్నారు. పని చేయని వాటిని మరమ్మతులు చేపడుతున్నామని, చీకటి ప్రాంతాలను గుర్తించి అక్కడ కొత్త లైట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలకు సంబంధించి పోలీసు వారు సహకరించాలని, ఈ విషయమై పోలీసు, జీవీఎంసీ సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి పలు కూడళ్లలో ట్రాఫిక్ ఐలాండ్‌లను ఏర్పాటు పరిశీలనలో ఉందన్నారు. డిసెంబరు ఆఖరి నాటికి పలు సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి.శివప్రసాద్‌రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు పీవీవీ సత్యనారాయణరాజు, సంపత్‌కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీధర్, స్మార్ట్ సిటీ అధికారులు, కంట్రోల్ రూమ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్, ఈస్ట్-2 ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అమ్మి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జీవీఎంసీ కమిసనర్ విస్తృత పర్యటన


ప్రియదర్శిని కాలనీలోని శ్మశాన వాటిక పరిశీలిస్తున్న కమిషనర్

వెంకోజీపాలెం/ ఎంవీపీ కాలనీ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్ మంగళవారం జీవీఎంసీ పరిధిలోని 3, 5, 6 జోన్లలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. 3వ జోన్ పరిధిలోని ఎంవీపీ కాలనీ సెక్టార్-11 వద్ద ఉన్న శ్మశాన వాటిక, కేఆర్ఎం కాలనీలో ఉన్న శ్మశాన వాటికను, 5వ జోన్ పరిధిలోని దొండపర్తి జంక్షన్ నుంచి అక్కయ్యపాలెం ప్రధాన రహదారి వరకు అభివృద్ధి చేస్తున్న రోడ్డును, గొల్లలపాలెం మార్కెట్ వద్ద ఉన్న శ్మశాన వాటిక, యారాడ కొండపై వేస్తున్న రోడ్డు, 6వ జోన్ పరిధిలోని సుందరయ్య కాలనీ హెడ్ వాటర్ వర్క్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దొండపర్తి జంక్షన్ వద్ద కాలువలు విస్తరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం 6వ జోన్ గాజువాక ప్రాంతంలో సుందరయ్య కాలనీ హెడ్ వాటర్ వర్క్స్‌లో 10 ఎంజీడీ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ పునరుద్ధరణతో పాటు సాంకేతిక పనులు చేపట్టాలని ఆదేశించారు.

సినిమా గైడ్

- **క :** జగదాంబ, శ్రీరామ, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), గణేష్ (తగరపువలస)
- **లక్కీ భాస్కర్ :** మెలోడి, శరత్, కామేశ్వరి, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **అమరన్ :** శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), మోహిని కాంప్లెక్స్ (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **బఘీర :** వెంకటేశ్వర, సంగం, కిన్నెర, గోకుల్, శ్రీనరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ)
- **దేవర :** రమాదేవి, శ్రీకన్య (గాజువాక). తాతా (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 52, టమాటా 38, వంకాయలు (తెలుపు)34, వంకాయలు (నలుపు) 46, బెండకాయలు 32, పచ్చిమిర్చి 52 కాకరకాయలు 42, బీరకాయలు 40, ఆనపకాయ 26, కాలీఫ్లవర్ 60, క్యాబేజీ 36, క్యారెట్ 62 దొండకాయలు 38, బంగాళదుంపలు 32, అరటికాయ (పె) 7, మునక్కాడలు (కిలో) 60, అల్లం (పాతది) 60, బరబటి 40, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 76, గోరుచిక్కుడు 46, దోస కాయలు 38, వెల్లుల్లి (పెద్దవి) 290, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 120, పొటల్స్ 42, కీరదోస 28, కాప్సికమ్ 84, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 48, చిలగడదుంపలు 30, కంద 72, దేముడు చిక్కుడు 72, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడికాయ 30, క్రపెండలం 45, మామిడి అల్లం 60, బొప్పాయి 40, జామకాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	110
ఫారం ధర	130
విత్ స్కిన్	230
స్కిన్‌లెస్	240

రెడ్డి మాస్టారు ఇకలేరు

... 3వ పేజీ తరువాయి

జనవరిలో జరిగిన ఎన్నికల్లో మాడుగుల టికెట్‌ను పార్టీ అధిష్ఠానం అల్లు భానుమతికి కేటాయించింది. రెడ్డి సత్యనారాయణ ఆమెకు డమ్మీగా నామినేషన్ వేశారు. నామినేషన్ల పరిశీలనలో భానుమతి నామినేషన్ తిరస్కరణకు గురైంది. దీంతో డమ్మీగా నామినేషన్ వేసిన రెడ్డి సత్యనారాయణ టీడీపీ అధికారిక అభ్యర్థి అయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి బొడ్డు సూర్యనారాయణపై16,882 ఓట్ల మెజారిటీతో గెలుపొంది తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. 1985 మధ్యంతర ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కురచా రామునాయుడుపై 28,421 ఓట్లు, 1989 ఎన్నికల్లో కూడా కురచా రామునాయుడుపై 10,084 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 1994 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కిలపర్తి సూరిఅప్పారావుపై 27,091 ఓట్లు, 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి దొండా కన్నబాబుపై 5,831 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కరణం ధర్మశ్రీ చేతిలో ఓడిపోయారు. తరువాత ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఉమ్మడి విశాఖ జిల్లాలో వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఏకైక వ్యక్తిగా రెడ్డి సత్యరాయణ రికార్డు సృష్టించారు.

ఎన్టీఆర్‌తో అనుబంధం

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావుతో రెడ్డి సత్యనారాయణకు ప్రత్యేక అనుబంధం ఉంది. పార్టీ కార్యక్రమాల్లో గానీ, ఇతర చోట్ల గానీ ఎంతమంది ఉన్నాసరే సత్యనారాయణ కనిపిస్తే...రెడ్డి మాస్టారు...రండి బ్రదర్ అంటూ ఆప్యాయంగా పిలిచేవారు. తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యునిగా నియమించిన తరువాత, వేంకటేశ్వరస్వామికి బంగారు కిరీటం చేయించే బృహత్తర బాధ్యతను ఎన్టీఆర్ తనకు అప్పగించడం తాను చేసుకున్న పుణ్యమని ఆయన తరచూ అంటుంటారు.

నేడు పెదగోగాడలో అంత్యక్రియలు

మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణ అంత్యక్రియలు బుధవారం పెదగోగాడలో నిర్వహించడానికి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి కావడంతో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తారు. రెడ్డి సత్యనారాయణ మృతి పట్ల ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, ఉపాధ్యాయ సంఘాలు, ప్రజా సంఘాల నేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

ఎక్సైజ్‌లో వసూల్‌రాజాలు

... 3వ పేజీ తరువాయి

మామూళ్ల కోసం ఇండెంట్ పెడుతున్నారు. ఎక్సైజ్ మంత్రితోపాటు ఇతర మంత్రులు ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు చాలా ఖర్చయ్యిందని,ఆ మొత్తాన్ని ఎక్సైజ్ శాఖ భరించాల్సి ఉంటుంది కాబట్టి వ్యాపారులు తలాకొంత సర్దుబాటు చేయక తప్పదని సిబ్బంది చెబుతున్నట్టు తెలిసింది. అయితే అధికారుల ఆదేశాలతోనే సిబ్బందినెలవారీ మామూళ్లు అడుగుతున్నారని వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు. మామూళ్లు ఇవ్వడం గతం నుంచి వస్తున్నప్పటికీ ప్రస్తుతం పరిస్థితి గతానికి భిన్నంగా ఉందంటున్నారు. భవనాల సమస్య స్థానికుల అభ్యంతరాలు, రాజకీయంగా ఎదురవుతున్న అవాంతరాల మధ్య ఇప్పటికీ దుకాణాలను పూర్తిస్థాయిలో ఏర్పాటుచేసుకోలేదని వాపోతున్నారు. మరోవైపు ప్రభుత్వం తమకు ఇస్తామని ప్రకటించిన 20 శాతం మార్జిన్ కూడా రావడం లేదని, దీనిపై అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేశామని చెబుతున్నారు. ఇలాంటి తరుణంలో నెలవారీ మామూళ్లు ఇవ్వడం వీలుకాదని కొంతమంది వ్యాపారులు చెబుతుండగా, మరికొందరు మాత్రం కొద్దిరోజులు ఆగండంటూ దాటవేస్తున్నట్టు తెలిసింది. నెలవారీ మామూళ్ల గురించి జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారి వద్ద ప్రస్తావించగా అవన్నీ పుకార్లేనని కొట్టిపారేశారు. తమ శాఖ నుంచి ఎవరూ మామూళ్లు అడగడం లేదని, అలా ఎవరైనా అడిగినట్టయితే తమ దృష్టికి తీసుకొస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టంచేశారు. కొంతమంది వ్యాపారులు కావాలనే అధికారులను ఇరకాటంలో పెట్టేందుకు ఇలాంటి ప్రచారం చేస్తుండవచ్చునని అభిప్రాయపడ్డారు.

7,777

... 3వ పేజీ తరువాయి

అభ్యంతరాలు స్వీకరిస్తారు. అదే సమయంలో కొత్తగా ఓటరుగా నమోదుకు అవకాశం ఉందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, విశాఖ డీఆర్వో బీహెచ్ భవానీశంకర్ పేర్కొన్నారు.

2019లో 19,593 మంది ఓటర్లు

2019లో జరిగిన ఎన్నికల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రభుత్వ ప్రైవేటు టీచర్లు కలిపి 19,593 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు.

2019లో ఉమ్మడి విశాఖ జిల్లాలో 9,694 మంది ఓటర్లు ఉన్నారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలకు సంబంధించి 10,899 మంది ఓటర్లు ఉన్నారు.

పదోన్నతులపై గందరగోళం

... 3వ పేజీ తరువాయి

జాబితా ఈనెల నాలుగో తేదీన విడుదల చేయాలి. అయితే రెండు హెచ్ఎం పోస్టుల కోసం ఇద్దరు సీనియర్ల పేర్లను ఖరారు చేసి మంగళవారం సర్టిఫికెట్లు పరిశీలించారు. బుధవారం పదోన్నతుల కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్స్ ఇవ్వనున్నారు. స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో తెలుగు ఏడు, ఫిజికల్ సైన్స్ ఐదు, గణితం, సోషల్, ఒరియా, పీడీ ఖాళీలు ఒక్కొక్కటి ఉన్నాయని ఉపాధ్యాయలు చెబుతున్నారు. ప్రాథమిక పాఠశాలల హెచ్ఎం పోస్టులు ఐదు ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. ఉన్న ఖాళీలకు సీనియారిటీ జాబితా విడుదల చేసి ఈనెల ఎనిమిదో తేదీన కౌన్సెలింగ్ నిర్వహించాలి. కానీ ఇప్పటివరకూ సీనియారిటీ జాబితానే విడుదల చేయలేదు.

జూకు సందర్శకుల తాకిడి

▸ సుమారు 10 వేల మంది రాక.. రూ.7.58 లక్షల ఆదాయం


సందర్శకులతో కిటకిటలాడుతున్న జంతు ప్రదర్శన శాల

ఆరిలోవ, నవంబరు 5 : (ఆంధ్రజ్యోతి) నాగుల చవితి నేపథ్యంలో ఇందిరా గాంధీ జంతు ప్రదర్శన శాల మంగళవారం సందర్శకులతో కిటకిటలాడింది. పార్కులో సహజ సిద్ధంగా వెలిసిన పుట్టలు ఉండడంతో ప్రతియేటా భక్తులు నాగుల చవితి రోజు పెద్ద సంఖ్యలో ఇక్కడకు తరలి వస్తుంటారు. ఈ ఏడాది కూడా ఉత్సాహంగా తరలి వచ్చారు. అసిస్టెంట్ క్యూరేటర్ గోపి ఆధ్వర్యంలో జూ సిబ్బంది లోపలకు వచ్చిన సందర్శకులు బ్యాగులు తనిఖీ చేశారు. కొందరు బాణసంచా తీసుకురావడంతో వారించి తీసుకున్నారు. జూలోని జంతువులకు హాని తలపెట్టేలా ఎలాంటి చర్యలకు పాల్పడవద్దనిసూచించారు. జూ పార్కులో గల పుట్టల వద్ద వేలాది మంది భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం కుటుంబసమేతంగా జూ కలియ తిరిగారు. పిల్లలు జంతువులను చూసి మురిసిపోయారు.ఈ పార్కులో ఊడల మర్రి సందర్శకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సందర్శకులు ఎక్కడ స్థలం దొరికితే అక్కడ కూర్చొని భోజనాలు చేస్తూ సరదాగా గడిపారు. చిల్డ్రన్ పార్కులో చిన్నారులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. సుమారు 9,914 మంది జూ సందర్శించారని, వీరి నుంచి రూ.7,58,270 ఆదాయం సమకూరినట్టు జూ క్యూరేటర్ మంగమ్మ తెలిపారు.

అటవీ శాఖకు అధికారుల కొరత

... 3వ పేజీ తరువాయి

బాధ్యతలను శ్రీకాకుళం నుంచి డీఎఫ్‌వో పర్యవేక్షించడం కష్టం. అందువల్ల ప్రభుత్వం తక్షణమే విశాఖ డీఎఫ్‌వోగా రెగ్యులర్ కేడర్ ఐఎఫ్ఎస్ అధికారిని నియమించాలని కోరుతున్నారు.

ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల క్యూరేటర్‌గా పనిచేసిన నందినీ సలారియా బదిలీపై వెళ్లడంతో అక్కడ అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టుగా ఉన్న మంగమ్మకు ఆ బాధ్యతలు అప్పగించారు. జూలో నిత్యం పని ఉంటుంది. జంతువుల సంరక్షణ, సందర్శకులకు వసతి, వారి నుంచి జంతువులకు ఇబ్బంది లేకుండా చూడాల్సి ఉంటుంది. ఇంకా ఉత్తరాంధ్ర జిల్లాల స్క్వాడ్ డీఎఫ్‌వో సోమసుందరం రాయలసీమకు బదిలీ కావడంతో ఆ పోస్టు కూడా మంగమ్మకు అదనంగా అప్పగించారు. ఇచ్ఛాపురం నుంచి పాయకరావుపేట వరకు కలప రవాణా, అటవీ ఉత్పత్తుల రవాణాను నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి. ప్రధానంగా పాడేరు ప్రాంతం నుంచి అటవీ సంపద తరలింపుపై నిఘా పెట్టాలి. సిరిచందనం, ఎర్ర చందనం చెట్లు కటింగ్‌కు స్క్వాడ్ డీఎఫ్‌వో మాత్ర మే అనుమతి ఇవ్వాలి. స్క్వాడ్ డీఎఫ్‌వోగా బాధ్యతలు నిర్వహిస్తే...జూలో పనులు పెండింగ్‌లో ఉండిపోతాయి. అందువల్ల జూ క్యూరేటర్ పోస్టును కూడా ప్రభుత్వం తక్షణం భర్తీ చేయాల్సి ఉంది.

వీఎంఆర్‌డీఏకు నిధుల కొరత

... 3వ పేజీ తరువాయి

వస్తున్నాయి. ఇంకా రూ.105.24 కోట్లు రావలసి ఉంది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన రాజశేఖర్‌రెడ్డి తనయుడు జగన్మోహన్‌రెడ్డి కూడా వీఎంఆర్‌డీఏ నిధులపై కన్నేశారు. జగనన్న కాలనీలకు మౌలిక వసతులు కల్పించే బాధ్యత అప్పగించారు. బ్యాంకుల్లో మిగిలిన డిపాజిట్లన్నీ తీయించేసి, రూ.450 కోట్లు ఖర్చు పెట్టించారు. ఈ నిధులు కూడా వెనక్కి వచ్చే సూచనలు కనిపించకపోవడంతో అధికారులు మేల్కొన్నారు. ఆ మొత్తానికి సమాన విలువ కలిగిన భూములు ఇవ్వాలని ప్రభుత్వానికి లేఖ రాసి కేటాయింపజేసుకున్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం వీఎంఆర్‌డీఏపై అదనంగా మరికొన్ని భారాలు మోపింది. అవన్నీ లెక్క గడితే రూ.435.68 కోట్లుగా రావలసి ఉందని తేలింది. ఇటీవల విశాఖపట్నం వచ్చిన పురపాలక శాఖా మంత్రి నారాయణకు అధికారులు ఈ వివరాలన్నీ సమర్పించి, తమకు ఆ మొత్తం ఇప్పించే ఏర్పాటు చేయాలని అభ్యర్థించారు. అయితే ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా నిధులకు కటకటలాడుతున్నందున వీలు చూసుకొని ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు.

నర్సింగ్‌తో చక్కని ఉపాధి అవకాశాలు

▸ విశాఖ ఎంపీ శ్రీభరత్


బీఎస్సీ గ్రాడ్యుయేషన్ ప్రదానోత్సవంలో ఎంపీ శ్రీభరత్

సిరిపురం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నర్సింగ్ విద్య అభ్యసించే విద్యార్థులకు అనేక ఉద్యోగావకాశాలు ఉన్నాయని విశాఖ ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. మంగళవారం సిరిపురం వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ థియేటర్‌లో సెయింట్ లూక్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, విజయా లూక్ కాలేజీ ఆఫ్ నర్సింగ్ సంయుక్త ఆధ్వర్యంలో బీఎస్సీ గ్రాడ్యుయేషన్ ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన పట్టభద్రులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. నర్సింగ్ చేసిన వారికి మన దేశంలోనే చక్కని వేతనాలతో ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా పరిషత్ మెడికల్ కాలేజీ సర్జరీ విభాగం హెడ్ ప్రొఫెసర్ జి.అర్జున డాక్టర్ ఎస్.ప్రభాకరశర్మ, ఏఎన్ఎం అండ్ హెల్త్ విజిటర్స్ కౌన్సిల్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే.సుసీల, విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు గండి బాబ్జీ, సెయింట్ లూక్స్ విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ప్రీతం లూక్, ప్రతినిధులు ఎం.విజయాలూక్, మమతా ప్రసాద్, షావీలా ప్రీతమ, షైనీ సుమన్ పాల్గొన్నారు.

కాలనీ సంక్షేమ సంఘాల జాతీయ సదస్సులో ఏపీఫెర్వాస్‌కు పతకాల పంట

వెంకోజీపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 9, 10 ల్లో హైదరాబాద్‌లో జరుగనున్న 11వ కాలనీ సంక్షేమ సంఘాల జాతీయ సదస్సులో విశాఖకు చెందినఆంధ్రప్రదేశ్ కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య (ఏపీఫెర్వాస్)కు 6 బహుమతుల అందుకోనున్నట్టు ఏపీఫెర్వాస్ కార్యదర్శి డాక్టర్ కేఎస్ఆర్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. వ్యక్తిగత హోదాలో ఉత్తమ కాలనీ సంక్షేమ సారధులుగా ఏపీఫెర్వాస్‌కు 4 బహుమతులు లభించాయన్నారు. జోన్-8 (సింహాచలం)కు చెందిన పులకాల మాధవరావు, జోన్-5 (మురళినగర్)కు చెందిన కర్రి శేషగిరిరావులు ఎన్నికయ్యారన్నారు. విశాఖ నగరంలో జలసంరక్షణ కొరకు వారు చేసిన కృషికి ఈ అవార్డు లభించిందన్నారు. విజయవాడ, ఏపీఐఐసీ కాలనీకి చెందిన పాతూరి సాంబశివరావు, గుంటూరు మల్లికార్జునపురం కాలనీకి చెందిన నారా జోషిలు కాలనీ సంక్షేమ కార్యక్రమాలలో కనబరచిన ప్రతిభకు ఈ అవార్డుకు ఎన్నికయ్యారన్నారు. ఉత్తమ కాలనీ సంక్షేమ సంఘాలుగా ఈ సంవత్సరంలో జల సంరక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయ బహుమతులు పొందిన పాత వెంకోజీపాలేనికి చెందిన జేఆర్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం, కూర్మన్నపాలేనికి చెందిన తిరుమలనగర్ కాలనీ సంక్షేమ సంఘాలకు కూడా ఈ జాతీయ సదస్సులో బహుమతులు ప్రదానం చేయనున్నట్టు డాక్టర్ కేఎస్ఆర్.మూర్తి పేర్కొన్నారు.

పూర్వ శాసనాల అధ్యయనంపై ప్రసంగం


ప్రసంగిస్తున్న ఆచార్య సోమసుందర్‌రావు

వెంకోజీపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఏయూ హిస్టరీ ఆర్కియాలజీ విభాగంలో సి.సోమసుందర్‌రావు పూర్వ శాసనాల అధ్యయనంపై మంగళవారం ప్రసంగించారు.ఆర్కియాలజీ చరిత్ర చదువుతున్న విద్యార్థులకు ఈ సబ్జెక్టు ప్రాధాన్యం, ఉపయోగాలను వివరించారు. ఇటీవల ఆయన చరిత్ర పురాతత్వ శాస్త్రంపై రాసిన పుస్తకం రివైజ్డ్ ఎడిషన్‌పై క్లుప్తంగా చర్చించారు. విభాగంపై ఉన్న మక్కువతో 2023-25 బ్యాచ్ విద్యార్థులకు ఈ రివైజ్డ్ ఎడిషన్ పుస్తకాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సమావేశంలో విభాగాధిపతి సి.హెచ్.మధుసూద్ రావు సమన్వయం చేశారు. కార్యక్రమంలో ఎం.రమేష్‌బాబు, బి.ఆనంద్, బి.రాజు, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి సంస్థల సేవలు ప్రశంసనీయం

▸ కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్


ప్రసంగిస్తున్న డాక్టర్ శివానంద్

ఎంవీపీ కాలనీ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : సత్యసాయి సంస్థల సేవలు ప్రశంసనీయమని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద్ అన్నారు. ఎంవీపీ కాలనీలోని శ్రీసత్యసాయి విద్యా విహార్ పాఠశాల ఆవరణలోని సత్యసాయి ప్రేమ సదన్ మందిర్‌లో కమ్యూనిటీ హెల్త్ కేర్ సహకారాన్ని పెంపొందించడానికి విశాఖ జిల్లా సత్యసాయి సేవా సంస్థలు నిర్వహించిన ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్‌లో 50 మంది సీనియర్ వైద్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శివానంద్ కేజీహెచ్‌లో రోగుల సహాయకులకు ఆహారం అందించడానికి ముందుకు వచ్చిన సత్యసాయి సంస్థలను అభినందిస్తూ, అందుకు కావాల్సిన ఏర్పాట్లను చేస్తామని హామీ ఇచ్చారు. ఉచిత వైద్య కేంద్రం, ఉచిత వైద్య శిబిరాల వల్ల నిరుపేదలకు మేలు జరుగుతోందని న్యూరాలజిస్ట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. సత్యసాయి సేవా సంస్థల విశాఖ జిల్లా అధ్యక్షుడు పీఆర్ఎస్ఎన్ నాయుడు, మొబైల్ వైద్య బృందం అధిపతి డాక్టర్ జీవీఎస్ రావు సత్యసాయి సంస్థల సేవలను వివరించారు.

ఏయూ రెక్టార్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం పరిశీలన


విద్యార్థులతో మాట్లాడుతున్న రెక్టార్ ఆచార్య కిషోర్‌బాబు

వెంకోజీపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఏయూ రెక్టార్ ఆచార్య ఎన్.కిషోర్‌బాబు నేతృత్వంలోని కమిటీ సభ్యులు మంగళవారం ఏయూ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం, న్యూ క్లాస్ రూమ్ కాంప్లెక్స్‌లను తనిఖీ చేశారు. విద్యార్థులకు తరగతులను నిర్వహిస్తున్న విధానాన్ని కమిటీ సభ్యులు ప్రత్యక్షంగా పరిశీలించారు. విభాగాల్లో అవసరమైన మౌలిక వసతులు అభివృద్ధి చేయాలని విభాగాధిపతులను సూచించారు.సిబ్బంది హాజరు పట్టికలను ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పరిశీలించారు.

పుట్టలు మాయం.. కృత్రిమమే ఆధారం

» కాంక్రీట్ జంగిల్‌లో భక్తుల అవస్థలు


అబ్దుల్ కలాం పార్కులో ఉందా లేదా అన్నట్టు ఉన్న పుట్ట వద్ద పూజలు


ఎంపీవీ కాలనీలో కృత్రిమ పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు

వెంకోజీపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నాగుల చవితి పండుగ వచ్చిందంటే చాలు తెలుగువారు అత్యంత గౌరవంగా నిర్వహించుకునే వేడుక. తెల్లవారు జామునే లేచి ఇంటిలో పూజ చేసుకుని, అనంతరం పాలు, గ్రుడ్లు, వివిధ పండ్లు, నువ్వుపప్పు, బెల్లంతో పిండివంటలు తయారు చేసుకుని పుట్టలో వేసి పూజ చేసుకుంటారు. అలా చేసుకునేందుకు భక్తులు మంగళవారం వాడవాడలా పుట్టల కోసం అన్వేషించారు. ఒకప్పుడు అటవి ప్రాంతంలా ఖాళీ స్థలాలు ఉండేవి. ఇప్పుడు కొండలను సైతం పిండి చేసి బహుళ అంతస్థులు నిర్మిస్తుండడంతో పుట్టల జాడ లేకుండా పోయింది. ఈ క్రమంలో పాత వెంకోజీపాలెం, హెచ్‌బీ కాలనీ ప్రాంతాలలో పుట్టల జాడ కనిపించకుండా పోయింది. హెచ్‌బీ కాలనీ అబ్దుల్ కలాం పార్కులో ఉన్న చిన్నపాటి పుట్టనే భక్తులు ఉపయోగించుకున్నారు. అంతే కాకుండా మరికొంత మంది ఇక్కడి స్టీల్‌ప్లాంట్ క్వార్టర్స్ ప్రాంతంలో ఖాళీగా స్థలాలలో ఉన్న చిన్న చిన్న పుట్టలలోనూ భక్తులు పూజలు నిర్వహించుకున్నారు. మరికొందరు కొండల పైకి, మరికొంతమంది దూర ప్రాంతాలకు వెళ్లి మరీ పుట్ట పూజ నిర్వహించుకున్నారు.

ఎంవీ కాలనీలో..

ఎంవీపీ కాలనీ (ఆంధ్రజ్యోతి) : ఎంవీపీ కాలనీ దరి అప్పుఘర్ సమీపంలో ప్రధాన రహదారిని ఆనుకుని ఓ చిన్న ఆలయం వద్ద పుట్ట ఉంటుంది. అది కృత్రిమ పుట్ట. కానీ అందులోనే చాలా మంది భక్తులు నాగుల చవితి సందర్భంగా గుడ్లు, పాలు పోసి పూజలు చేశారు. చాలా కాలంగా మత్స్యకారులు ఇక్కడ పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. అప్పుఘర్ ఏపీ టూరిజం అతిథి గృహం సమీపంలో ఉన్న యల్లమ్మ తల్లి ఆలయం ఎదురుగా ఉన్న ఈ పుట్ట వద్ద మత్స్యకారులు పూజలు నిర్వహిస్తుంటారు. 'అంతా భవనాలమయం అయిపోయిన ఈ మహా నగరంలో సహజమైన పుట్ట ఎక్కడ దొరుకుతుంది, అయిన కాడికా అయిందనిపించడం తప్ప' అంటూ పలువురు భక్తులు వ్యాఖ్యానించారు.

ఆర్కే బీచ్‌లో ఛట్ పూజా వేడుక రేపు

మద్దిలపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఆర్కే బీచ్ పాండురంగాపురం ఆలయం ఎదురుగా ఈ నెల 7న ఛట్ పూజా వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్టు ఛట్ పూజాసమితి అధ్యక్షుడు ప్రకాష్ భరతియా చెప్పారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉత్తర భారతదేశంలో ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే అతిపెద్ద పండుగ ఛట్‌పూజ అన్నారు. ఇక్కడ స్థిరపడిన ఉత్తరాది ప్రజల కోసం గత ఆరేళ్లుగా ఆర్కే బీచ్‌లో నిర్వహిస్తున్నట్టు చెప్పారు. సూర్య భగవానునికి తన సోదరి చేటమాతా ద్వారా అర్ఘ్యం నిర్వహించడమే ఛట్ పూజా విశేషమని చెప్పారు. సూర్యభగవానుడుకి అత్యంత ప్రీతికరమైన కార్తీక షష్టి తిది రోజున ఈ పండుగ జరుపుకుంటామన్నారు. 7న సాయంత్రం 4 గంటల నుంచి బీచ్ రోడ్డులో నిర్వహించే చట్‌పూజ వేడుకలకు స్థానిక ప్రజలు పాల్గొనాలని కోరారు. ఛట్ మాతా సూర్యదేవుని సందర్శించి చేటతో అర్ఘ్యం ఇచ్చి, మరుసటి రోజు ఉదయం కూడా అర్ఘ్యం ఇవ్వాలని, అప్పుడే సూర్యభగవానుడు ఆశీర్వాదం పొందుతారని చెప్పారు. ఈ సమావేశంలో ఛట్‌పూజా సమితి నిర్వహకులు సుభాస్‌చంద్రరాయ్, వికాస్ భర్తియా, ఆనంద్ పాథక్ పాల్గొన్నారు.

భక్తిపారవశ్యంతో నాగులచవితి పూజలు

» తెల్లవారు జాము నుంచే భక్తుల కోలాహలం » సహజ సిద్ధమైన పుట్టల వద్ద భక్త'జనం'


పూజలు చేస్తున్న మేయర్ దంపతులు


వెంకోజీపాలెం : పూజలు చేస్తున్న భక్తులు

వెంకోజీపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : కార్తీక మాసం మంగళవారం, నాగుల చవితిని పురస్కరించుకుని కొత్త వెంకోజీపాలెంలోని జ్ఞానానంద ఆశ్రమం శ్రీగౌరీజ్ఞానలింగేశ్వరాలయ దేవస్థానంలో వేంచేసి ఉన్న నాగదేవత, శివుడు సమేతంగా ఉన్న సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి భక్తులు ఆలయానికి చేరుకుని విశేష అభిషేకాలు నిర్వహించారు. పాలు, పెరుగు, తేనే, నెయ్యి, పంచదార. పసుపు, కుంకుమ, విభూది, పుష్పాలు, రోజ్‌వాలు తదితరాలతో స్వామిని భక్తులు స్వయంగా అభిషేకం జరిపారు. భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిటకిటలాడింది. కార్యక్రమంలో అర్చకులు సుబ్రహ్మణ్యశాస్త్రి తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవలో..

ఆరిలోవ (ఆంధ్రజ్యోతి) : నాగులు చవితి సందర్భంగా పలు చోట్ల పుట్టల వద్ద భక్తులు పూజలు చేశారు. నగర మేయర్ హరివెంకట కుమారి కుటుంబ సభ్యులతో కలిసి ముడసర్లోవ పార్కులో గల పుట్టలో పాలు పోసి పూజలు నిర్వహించారు. బీఆర్‌టీఎస్ రోడ్డులో గల పుట్టల వద్దకు అధిక సంఖ్యలో భక్తులు చేరుకొని పూజలు చేశారు. జూ పార్కు, కంబాల కొండ పార్కు, విమ్స్ ఆస్పత్రి తదతర ప్రాంతాలకు పెద్ద ఎత్తున భక్తులు తరలి వచ్చారు. వేకుల జాము నుంచి సాయంత్రం వరకూ ఆయా ప్రాంతాల్లో సందడి నెలకొంది. విశాఖ వ్యాలీ స్కూలు వద్ద కూడా అధికంగా పుట్టలు ఉండడంతో ఆ ప్రాంతంలో కోలాహలం నెలకొంది.

బీచ్ పార్కులో రాజ్యమేలుతున్న చీకటి

భీమునిపట్నం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): భీమిలి సాగర తీరంలో ఉన్న బీచ్ పార్కులో అంధకారం రాజ్యమేలుతుంది. దీంతో వివిధ ప్రాంతాల నుంచి తీరానికి వచ్చే సందర్శకులతో పాటు స్థానికులు పార్కులో చీకటి అలుముకోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఇక్కడకు విచ్చేసే సందర్శకులు భీమిలి బీచ్ గుర్తుగా పార్కులో సెల్ఫీలు, ఫొటోలు తీసుకునేందుకు ఎంతో ఉత్సాహపడతారు. అయితే గత కొద్ది రోజులుగా బీచ్ పార్కులోని లైట్లు వెలగకపోవడంతో సాయంత్రమయ్యేసరికి చీకటి నెలకొంటుండడంతో సందర్శకులు అసంతృప్తికి గురవుతున్నారు. కాగా ఈ పార్కుని ఆనుకుని ఉన్న గాంధీజీ పార్కులో జీవీఎంసీ అధికారులు హైమాస్ట్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఆ పార్కు నుంచి వస్తున్న చాలీచాలని వెలుగులతోనే బీచ్ పార్కుకు విచ్చేసే సందర్శకులు సరిపెట్టుకోవాల్సి వస్తుంది. బీచ్ పార్కు ప్రహరీకి ఆనుకుని బీచ్ రోడ్డు వైపు లైట్లు ఏర్పాటు చేశారని, వాటిలో కొన్నింటినైనా పార్కు వైపు వెలుగులు వచ్చేలా ఏర్పాటు చేసినా బాగుండేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులో స్పందించి బీచ్ పార్కులో విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టాలని పలువురు సందర్శకులు కోరుతున్నారు.


చీకటిమయంగా భీమిలి బీచ్ పార్కు

జీవీఎంసీ కమిసనర్ విస్తృత పర్యటన

వెంకోజీపాలెం/ ఎంవీపీ కాలనీ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్ మంగళవారం జీవీఎంసీ పరిధిలోని 3, 5, 6 జోన్లలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. 3వ జోన్ పరిధిలోని ఎంవీపీ కాలనీ సెక్టార్-11 వద్ద ఉన్న శ్మశాన వాటిక, కేఆర్‌ఎం కాలనీలో ఉన్న శ్మశాన వాటికను, 5వ జోన్ పరిధిలోని దొండపర్తి జంక్షన్ నుంచి అక్కయ్యపాలెం ప్రధాన రహదారి వరకు అభివృద్ధి చేస్తున్న రోడ్డును, గొల్లలపాలెం మార్కెట్ వద్ద ఉన్న శ్మశాన వాటిక, యారాడ కొండపై వేస్తున్న రోడ్డు, 6వ జోన్ పరిధిలోని సుందరయ్య కాలనీ హెడ్ వాటర్ వర్క్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ అన్ని మౌలిక వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. దొండపర్తి జంక్షన్ వద్ద కాలువలు విస్తరణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం 6వ జోన్ గాజువాక ప్రాంతంలో సుందరయ్య కాలనీ హెడ్ వాటర్ వర్క్స్‌లో 10 ఎంజీడీ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ పునరుద్ధరణతో పాటు సాంకేతిక పనులు చేపట్టాలని ఆదేశించారు.


ప్రియదర్శిని కాలనీలోని శ్మశాన వాటిక పరిశీలిస్తున్న కమిషనర్

నర్సింగ్‌తో చక్కని ఉపాధి అవకాశాలు

» విశాఖ ఎంపీ శ్రీభరత్


బీఎస్సీ గ్రాడ్యుయేషన్ ప్రదానోత్సవంలో ఎంపీ శ్రీభరత్

సిరిపురం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నర్సింగ్ విద్య అభ్యసించే విద్యార్థులకు అనేక ఉద్యోగావకాశాలు ఉన్నాయని విశాఖ ఎంపీ శ్రీభరత్ పేర్కొన్నారు. మంగళవారం సిరిపురం వీఎంఆర్డీఏ చిల్డ్రన్స్ థియేటర్‌లో సెయింట్ లూక్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, విజయా లూక్ కాలేజీ ఆఫ్ నర్సింగ్ సంయుక్త ఆధ్వర్యంలో బీఎస్సీ గ్రాడ్యుయేషన్ ప్రదానోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై బీఎస్సీ నర్సింగ్ పూర్తి చేసిన పట్టభద్రులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. నర్సింగ్ చేసిన వారికి మన దేశంలోనే చక్కని వేతనాలతో ఉపాధి అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో గాయత్రి విద్యా పరిషత్ మెడికల్ కాలేజీ సర్జరీ విభాగం హెడ్ ప్రొఫెసర్ జి.అర్జున డాక్టర్ ఎస్.ప్రభాకర్‌శర్మ, ఏఎన్ఎం అండ్ హెల్త్ విజిటర్స్ కౌన్సిల్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కే.సునీల, విశాఖ జిల్లా టీడీపీ అధ్యక్షుడు గండి బాబ్జీ, సెయింట్ లూక్స్ విద్యా సంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ప్రీతం లూక్, ప్రతినిధులు ఎం.విజయాలూక్, మమతా ప్రసాద్, షావీలా ప్రీతమ, షైనీ సుమన్ పాల్గొన్నారు.

కాలనీ సంక్షేమ సంఘాల జాతీయ సదస్సులో ఏపీఫెర్వాస్‌కు పతకాల పంట

వెంకోజీపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఈ నెల 9, 10ల్లో హైదరాబాద్‌లో జరుగనున్న 11వ కాలనీ సంక్షేమ సంఘాల జాతీయ సదస్సులో విశాఖకు చెందినఆంధ్రప్రదేశ్ కాలనీ సంక్షేమ సంఘాల సమాఖ్య (ఏపీఫెర్వాస్)కు 6 బహుమతుల అందుకోనున్నట్టు ఏపీఫెర్వాస్ కార్యదర్శి డాక్టర్ కేఎస్ఆర్ మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. వ్యక్తిగత హోదాలో ఉత్తమ కాలనీ సంక్షేమ సారధులుగా ఏపీఫెర్వాస్‌కు 4 బహుమతులు లభించాయన్నారు. జోన్-8 (సింహాచలం)కు చెందిన పులకాల మాధవరావు, జోన్-5 (మురళినగర్)కు చెందిన కర్రి శేషగిరిరావులు ఎన్నికయ్యారన్నారు. విశాఖ నగరంలో జలసంరక్షణ కొరకు వారు చేసిన కృషికి ఈ అవార్డు లభించిందన్నారు. విజయవాడ, ఏపీఐఐసీ కాలనీకి చెందిన పాతూరి సాంబశివరావు, గుంటూరు మల్లికార్జునపురం కాలనీకి చెందిన నారా జోషిలు కాలనీ సంక్షేమ కార్యక్రమాలలో కనబరచిన ప్రతిభకు ఈ అవార్డుకు ఎన్నికయ్యారన్నారు. ఉత్తమ కాలనీ సంక్షేమ సంఘాలుగా ఈ సంవత్సరంలో జల సంరక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరచి జాతీయ బహుమతులు పొందిన పాత వెంకోజీపాలేనికి చెందిన జేఆర్‌నగర్ కాలనీ సంక్షేమ సంఘం, కూర్మన్నపాలేనికి చెందిన తిరుమలనగర్ కాలనీ సంక్షేమ సంఘాలకు కూడా ఈ జాతీయ సదస్సులో బహుమతులు ప్రదానం చేయనున్నట్టు డాక్టర్ కేఎస్ఆర్.మూర్తి పేర్కొన్నారు.

పూర్వ శాసనాల అధ్యయనంపై ప్రసంగం


ప్రసంగిస్తున్న ఆచార్య సోమసుందర్‌రావు

వెంకోజీపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఏయూ హిస్టరీ ఆర్కియాలజీ విభాగంలో సి.సోమసుందర్‌రావు పూర్వ శాసనాల అధ్యయనంపై మంగళవారం ప్రసంగించారు.ఆర్కియాలజీ చరిత్ర చదువుతున్న విద్యార్థులకు ఈ సబ్జెక్టు ప్రాధాన్యం, ఉపయోగాలను వివరించారు. ఇటీవల ఆయన చరిత్ర పురాతత్వ శాస్త్రంపై రాసిన పుస్తకం రివైజ్డ్ ఎడిషన్‌పై క్లుప్తంగా చర్చించారు. విభాగంపై ఉన్న మక్కువతో 2023-25 బ్యాచ్ విద్యార్థులకు ఈ రివైజ్డ్ ఎడిషన్ పుస్తకాన్ని ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సమావేశంలో విభాగాధిపతి సి.హెచ్.మధుసూద్ రావు సమన్వయం చేశారు. కార్యక్రమంలో ఎం.రమేస్‌బాబు, బి.ఆనంద్, బి.రాజు, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సత్యసాయి సంస్థల సేవలు ప్రశంసనీయం

» కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్


ప్రసంగిస్తున్న డాక్టర్ శివానంద్

ఎంవీపీ కాలనీ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : సత్యసాయి సంస్థల సేవలు ప్రశంసనీయమని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.శివానంద్ అన్నారు. ఎంవీపీ కాలనీలోని శ్రీసత్యసాయి విద్యా విహార్ పాఠశాల ఆవరణలోని సత్యసాయి ప్రేమ సదన్ మందిర్‌లో కమ్యూనిటీ హెల్త్ కేర్ సహకారాన్ని పెంపొందించడానికి విశాఖ జిల్లా సత్యసాయి సేవా సంస్థలు నిర్వహించిన ప్రత్యేక ఇంటరాక్టివ్ సెషన్‌లో 50 మంది సీనియర్ వైద్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన శివానంద్ కేజీహెచ్‌లో రోగుల సహాయకులకు ఆహారం అందించడానికి ముందుకు వచ్చిన సత్యసాయి సంస్థలను అభినందిస్తూ, అందుకు కావాల్సిన ఏర్పాట్లను చేస్తామని హామీ ఇచ్చారు. ఉచిత వైద్య కేంద్రం, ఉచిత వైద్య శిబిరాల వల్ల నిరుపేదలకు మేలు జరుగుతోందని న్యూరాలజిస్ట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. సత్యసాయి సేవా సంస్థల విశాఖ జిల్లా అధ్యక్షుడు వీఆర్ఎస్ఎన్ నాయుడు, మొబైల్ వైద్య బృందం అధిపతి డాక్టర్ జీవీఎస్ రావు సత్యసాయి సంస్థల సేవలను వివరించారు.

ఏయూ రెక్టార్ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం పరిశీలన


విద్యార్థులతో మాట్లాడుతున్న రెక్టార్ ఆచార్య కిషోర్‌బాబు

వెంకోజీపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : ఏయూ రెక్టార్ ఆచార్య ఎస్.కిషోర్‌బాబు నేతృత్వంలోని కమిటీ సభ్యులు మంగళవారం ఏయూ కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విభాగం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం, న్యూ క్లాస్ రూమ్ కాంప్లెక్స్‌లను తనిఖీ చేశారు. విద్యార్థులకు తరగతులను నిర్వహిస్తున్న విధానాన్ని కమిటీ సభ్యులు ప్రత్యక్షంగా పరిశీలించారు. విభాగాల్లో అవసరమైన మౌలిక వసతులు అభివృద్ధి చేయాలని విభాగాధిపతులను సూచించారు.సిబ్బంది హాజరు పట్టికలను ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పరిశీలించారు.

సినిమా గైడ్

- **క** : జగదాంబ, శ్రీరామ, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), గణేష్ (తగరపువలస)
- **లక్కీ భాస్కర్** : మెలోడి, శరత్, కామేశ్వరి, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), శ్రీరాములమ్మ (తగరపువలస)
- **అమరన్** : శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), మోహిని కాంప్లెక్స్ (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)
- **బఘీర** : వెంకటేశ్వర, సంగం, కిన్నెర, గోకుల్, శ్రీనరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ)
- **దేవర** : రమాదేవి, శ్రీకన్య (గాజువాక). తాతా (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 52, టమాటా 38, వంకాయలు (తెలుపు)34, వంకాయలు (నలుపు) 46, బెండకాయలు 32, పచ్చిమిర్చి 52 కాకరకాయలు 42, బీరకాయలు 40, ఆనపకాయ 26, కాలీఫ్లవర్ 60, క్యాబేజీ 36, క్యారెట్ 62 దొండకాయలు 38, బంగాళ దుంపలు 32, అరటికాయ (పె) 7, మునక్కాడలు (కిలో) 60, అల్లం (పాతది) 60, బరబటి 40, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 76, గోరుచిక్కుడు 46, దోస కాయలు 38, వెల్లుల్లి (పెద్దవి) 290, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్ (పెన్సిల్) 120, పొటల్స్ 42, కీరదోస 28, కాప్సికమ్ 84, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 48, చిలగడ దుంపలు 30, కంద 72, దేముడు చిక్కుడు 72, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్దకట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాల కూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, బూడిద గుమ్మడికాయ 30, క్రరపెండలం 45, మామిడి అల్లం 60, బొప్పాయి 40, జామకాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)	
విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు	
బ్యాగ్	
రైతు ధర	110
ఫారం ధర	130
విత్ స్కిన్	230
స్కిన్‌లెస్	240

రసాయన వ్యర్థాల శుద్ధిపై 'గీతం' పరిశోధన


జీవితకాల సభ్యత్వసర్టిఫికెట్‌ను అందుకుంటున్న ఆచార్య కృష్ణ

సాగర్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రసాయన వ్యర్థాల నుంచి విశాఖలోని తీరప్రాంతాలను పరిరక్షించే ప్రాజెక్టులో రీసస్టైనబిలిటీ లిమిటెడ్ సంస్థ (రాంకీ ఎన్విరో ఇంజనీర్స్ లిమిటెడ్)తో కలసి గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ పరిశోధకులు పని చేయనున్నారు. సంస్థ కోస్టల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులో స్కూల్ ఆఫ్ సైన్స్ జీవితకాల భాగస్వామిగా వ్యవహరించనుంది. తీర ప్రాంత పరిరక్షణతో పాటు ప్రయోగశాలలో వినియోగించే రసాయనాలును శుద్ధి చేసిన మీదటే పర్యావరణంలోకి సురక్షిత విధానంలో విడిచిపెడతారు. దీనికి సంబంధించి మంగళవారం జరిగిన కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణకు రీసస్టైనబిలిటీ లిమిడెట్ సంస్థ అధికారి సాంబశివరావు జీవితకాల సభ్యత్వ సర్టిఫికేట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి, రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా భక్తి వేదాంతస్వామి ప్రభుదాస తిరోభావ దినోత్సవం


స్వామివారికి పంచామృతాభిషేకాలు చేస్తున్న వేదపండితులు

ఆనందపురం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గంభీరం పంచాయతీ పరిధిలోని ఐఐఎం రోడ్డులో ఉన్న హరేకృష్ణ వైకుంఠం ప్రాంగణంలో హరేకృష్ణ మూవ్‌మెంట్ వ్యవస్థాపక గురువు భక్తి వేదాంతస్వామి ప్రభుదాస 47వ తిరోభావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా భక్తి వేదాంతస్వామి ప్రభుదాస విగ్రహాన్ని వేదపండితుల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి పంచామృతాభిషేకాలు జరిపారు. ఈ సందర్భంగా హరేకృష్ణ మూవ్‌మెంట్ అధ్యక్షుడు డాక్టర్ నిష్కించిన భక్తదాస మాట్లాడుతూ కృష్ణ చైతన్యాన్ని ప్రపంచ నలుమూలల్లో వ్యాప్తి చేయడంలో భక్తి వేదాంత స్వామి ప్రభుదాస ఎంతో కృషి చేశారన్నారు. ప్రస్తుత కలియుగంలో కుల, మత, జాతి, ప్రాంత, లింగ భేదాలతో గొడవలు జరుగుతూ ప్రశాంతత లోపిస్తుందన్నారు. భక్తి వేదాంత స్వామి చెప్పిన ఒకే మంత్రంతో ప్రపంచంలోని అన్ని దేశాల వారు కులమతాలకు అతీతంగా హరేకృష్ణ జప యజ్ఞంతో సంకీర్తనలు నిర్వహిస్తూ ప్రశాంతతను కలుగజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు

జిల్లా సివిల్ జడ్జి ఎం.వెంకటశేషమ్మ



కొమ్మాది, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కళాశాలల్లో ర్యాగింగ్ నిషేధించడం జరిగిందని, అందువల్ల ర్యాగింగ్ పేరుతో జూనియర్లను సీనియర్ విద్యార్థులు ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొనవలసి ఉంటుందని జిల్లా సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఎం.వెంకటశేషమ్మ పేర్కొన్నారు. మంగళవారం గాయత్రి విద్యాపరిషత్ ఇనిస్టిట్యూట్ ఫర్ హెల్త్ కేర్ అండ్ మెడికల్ టెక్నాలజీలో వైద్య విద్యలో కొత్తగా ప్రవేశాలు పొందిన విద్యార్థులతో పాటు సీనియర్లకు యాంటీ ర్యాంగిగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. నార్త్ జోన్ ఏసీపీ అప్పలరాజు ర్యాగింగ్ వల్ల జరిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో డీన్ ఎన్.సుబ్బారావు, సూపరింటెండెంట్ సత్యవరప్రసాద్, స్టూడెంట్ కో-ఆర్డినేటర్ జి.ఎం.కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరు : సీపీఐ


మాట్లాడుతున్న పైడిరాజు

కొమ్మాది, నవంబర్ 5 : (ఆంధ్రజ్యోతి) : స్థానిక సమస్యల పరిష్కారానికి సీపీఐ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మురిపిళ్ల పైడిరాజు తెలిపారు. శివశక్తినగర్‌లో నిర్వహించిన పార్టీ సభ్యుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ శివశక్తినగర్‌లో 54 మందికి తొలుత పట్టాలు ఇప్పించి శివశక్తినగర్ అని పేరు పెట్టింది కూడా సీపీఐ అని గుర్తు చేశారు. సమావేశంలో జిల్లా సమితి సభ్యురాలు ఎండీ బేగం, ఏరియా కార్యదర్శి వి.సత్యనారాయణ, బి.కేశవయ్య, సల్మా పాల్గొన్నారు.

జూకు సందర్శకుల తాకిడి

» సుమారు 10 వేల మంది రాక.. రూ.7.58 లక్షల ఆదాయం


సందర్శకులతో కిటకిటలాడుతున్న జంతు ప్రదర్శన శాల

ఆరిలోవ, నవంబరు 5 : (ఆంధ్రజ్యోతి) నాగుల చవితి నేపథ్యంలో ఇందిరా గాంధీ జంతు ప్రదర్శన శాల మంగళవారం సందర్శకులతో కిటకిటలాడింది. పార్కులో సహజ సిద్ధంగా వెలిసిన పుట్టలు ఉండడంతో ప్రతియేటా భక్తులు నాగుల చవితి రోజు పెద్ద సంఖ్యలో ఇక్కడకు తరలి వస్తుంటారు. ఈ ఏడాది కూడా ఉత్సాహంగా తరలి వచ్చారు. అసిస్టెంట్ క్యూరేటర్ గోపి ఆధ్వర్యంలో జూ సిబ్బంది లోపలకు వచ్చిన సందర్శకులు బ్యాగులు తనిఖీ చేశారు. కొందరు బాణసంచా తీసుకురావడంతో వారించి తీసుకున్నారు. జూలోని జంతువులకు హాని తలపెట్టేలా ఎలాంటి చర్యలకు పాల్పడవద్దనిసూచించారు. జూ పార్కులో గల పుట్టల వద్ద వేలాది మంది భక్తులు తండోపతండాలుగా తరలివచ్చి పూజలు నిర్వహించారు. అనంతరం కుటుంబసమేతంగా జూ కలియ తిరిగారు. పిల్లలు జంతువులను చూసి మురిసిపోయారు.ఈ పార్కులో ఊడల మర్రి సందర్శకులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సందర్శకులు ఎక్కడ స్థలం దొరికితే అక్కడ కూర్చొని భోజనాలు చేస్తూ సరదాగా గడిపారు. చిల్డ్రన్ పార్కులో చిన్నారులు కేరింతలు కొడుతూ సందడి చేశారు. సుమారు 9,914 మంది జూ సందర్శించారని, వీరి నుంచి రూ.7,58,270 ఆదాయం సమకూరినట్టు జూ క్యూరేటర్ మంగమ్మ తెలిపారు.

అప్పన్న సన్నిధిలో వైభవంగా తిరు నక్షత్ర పూజలు


పూజలు చేస్తున్న అర్చకులు

సింహాచలం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : సింహాద్రి అప్పన్న స్వామి సన్నిధిలో విశిష్టాద్వైత మతవ్యాపకులు నమ్మాళ్వార్ తిరునక్షత్ర పూజలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నాలుగో రోజైన మంగళవారం వేకువజామున సుప్రభాతసేవ, ప్రభాతారాధనలు తర్వాత ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో, ఆళ్వార్లతో ఆస్థాన మండపంలోని ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. షోడశోపచరాలు సమర్పించాక ప్రత్యేక పూజలు చేశారు. స్థానాచార్యులు డాక్టర్ టీపీ రాజగోపాల్ పర్యవేక్షణలో అధ్యాపకులు నాలాయిర దివ్యప్రబంధంలోని వందలాది పాశురాలను సుమారు నాలుగు గంటలపాటు పారాయణం గావించి, మధ్యాహ్నం రాజభోగం సమయంలో ప్రత్యేక నివేదనలు జరిపారు.

12 అర్జీల స్వీకరణ

పద్మనాభం-రూరల్ నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తునివలసలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే డీటీ వరలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది రైతుల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి 12 దరఖాస్తు లను తీసుకున్నారు. రీ సర్వేలో విస్తీర్ణ సవరణ, పేర్లను సరిచేయడం వంటి సమస్య లకు సంబంధించి అర్జీలను స్వీకరించినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఎం.మహేశ్వరరావు, ఆర్ఏఎన్ మూర్తి, తునివలస, నరసాపురం గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

వన్‌టౌన్‌లో చాక్లెట్ సీఐ



దేముడు బాబు

జగదాంబ కూడలి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): 'పోలీసులూ ప్రజల్లో భాగమే.. ప్రజలూ పోలీసులే' అంటూ ఆ శాఖ ఉన్నతాధికారులు కలుపుగోలుమాటలు చెప్పినా పోలీసు స్టేషన్ మెట్లెక్కగానే చాలామంది ఇప్పటికీ భయం వ్యక్తపరుస్తారు. బెరుకు పోగొట్టి, ఆత్మీయతను పెంచడానికి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ దేముడు బాబు చాక్లెట్‌ను ఎంచుకున్నారు. కొత్త సంప్రదాయానికి తెరతీసిన ఆయన ఛాంబరుకు వెళ్లే వారి చేతిలో తొలుత చాక్లెట్ పెట్టి పలకరిస్తారు. కేసుల పనిపై వచ్చేవారికి పోలీస్ స్టేషన్, పోలీసుల పట్ల సదభిప్రాయం కలిగించాలనేది తన ఉద్దేశమని సీఐ దేముడు తెలిపారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వెంటనే స్నేహ పూర్వక సేవలకు పోలీస్ స్టేషన్‌లో పరిస్థితులు కనిపించేలా అడుగులు వేశారు. ఈ విషయమై ఆయనను ఆంధ్రజ్యోతి ప్రశ్నించగా ప్రజల్లో భయం పోగొట్టాలన్నదే తన ప్రయత్నమన్నారు. నేరస్థులను వదిలేది లేదని, రాజకీయ సిఫార్సులకు తలొగ్గనని స్పష్టం చేశారు. బాధితులు భయపడకుండా పోలీసులతో స్నేహపూర్వకంగా మెలిగేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. తాను ఉద్యోగ జీవితం ప్రారంభించిన దగ్గర నుంచి ఇదే పంథా అనుసరిస్తున్నట్లు చెప్పారు. బాధితులకు న్యాయం చేసేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. వన్‌టౌన్‌లాంటి మాస్ క్రిమినల్ రికార్డులున్న పోలీస్ స్టేషన్‌లో చాక్లెట్ సీఐ ప్రయత్నం ఏమేరకు ఫలితమిస్తుందన్నది చూడాలి.

కనకమహాలక్ష్మికి కుంకుమ పూజలు

పూర్ణామార్కెట్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): వన్‌టౌన్ శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మంగళవారం అష్టదళ పద్మారాధన సేవలు నిర్వహించారు. మూలవిరాట్‌ను 108 స్వర్ణ పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. అనంతరం కనకమహాలక్ష్మికి దేవాలయం ఈవో కె.శోభారాణి కుంకుమ పూజ చేశారు. అనంతరం భక్తులు దర్శనాలు చేసుకున్నారు.

డాబాగార్డెన్స్‌లో గాఢాంధకారం

డాబాగార్డెన్స్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ పరిధి 31వ వార్డు డాబాగార్డెన్స్‌లోని పలు ప్రాంతాల్లో గాఢాంధకారం నెలకొంది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలతో పాటు రాకపోకలు సాగించే డాబాగార్డెన్స్ ద్వారకాబజార్, శారదాస్ట్రీట్, రంగాస్ట్రీట్, లలితాకాలనీ ప్రాంతాల్లో కొన్నిచోట్ల వెలుగులు విరబూస్తే, .మరికొన్నిచోట్ల పూర్తిగా వెలగడం లేదు. దీంతో ఆయా ప్రాంతాల మీదుగా రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్వారకాబజార్ వద్ద మలుపు తిరిగే సమయంలో చీకటి ఉండటంతో అటుగా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో వాహనదారులు అసహనం వ్యక్తం చేశారు. డాబాగార్డెన్స్ నుంచి సుధా నర్సింగ్ హోమ్‌కు వెళ్లే ప్రధాన రహదారిలోని మూడు విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో డౌన్ రోడ్డుగా వచ్చే పాదచారులు, వాహనదారులు జారి పడిపోతున్నారు. కొన్నిచోట్ల దీపాలు వెలగకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే వీటికి కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పూర్తి స్థాయిలో దీపాలు వెలిగేలా చూడాలని, దీంతో ప్రమాదాల నివారణతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్టవేసే అవకాశం ఉంటుందని పలువురు ప్రజలు కోరుతున్నారు.



లలితాకాలనీలో వెలగని విద్యుత్ దీపాలు

బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉదారత

మహారాణిపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కేజీహెచ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగానికి రూ.20 లక్షల విలువైన ఎండో స్కోపి వైద్య పరికరాన్ని బ్యాంక్ ఆఫ్ ఇండియా సమకూర్చింది. మంగళవారం బ్యాంక్ జోనల్ మేనేజర్ కె.శ్రీనివాస్, ఇతర అధికారులు ఎండోస్కోపి పరికరాన్ని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్ సమక్షంలో ఈ విభాగానికి అందించారు. దీని ద్వారా రోగి అంతర్భాగాలను పరిశీలించి వ్యాధి నిర్ధారణ చేయవచ్చు. విలువైన పరికరాన్ని సమకూర్చిన బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులకు సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్ కృతజ్ఞతలు తెలిపారు. బ్యాంక్ అధికారులు ఎస్ సీతారామ్, జి.నాగేశ్వరరావు, డాక్టర్ గిరినాథ్, డాక్టర్ వంశీయాదవ్, డాక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



కేజీహెచ్‌కు సమకూర్చిన ఎండోస్కోపి పరికరంతో బ్యాంక్ అధికారులు

ట్రాఫిక్ సమస్యపై ఉమ్మడి కార్యాచరణ

- వివిధ విభాగాల అధికారులతో జీవీఎంసీ కమిషనర్, సీపీ సమీక్ష
- సమస్యలు వివరించిన పోలీసు కమిషనర్
- పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామన్న గ్రేటర్ కమిషనర్

వెంకోజీపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నగరంలో ట్రాఫిక్‌కు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించుటకు జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్, నగర పోలీసు కమిషనర్ శంకబ్రత బాగ్చి పలు విభాగాల అధికారులతో జీవీఎంసీ సమావేశంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాలు, కూడళ్లలో కలుగుతున్న ట్రాఫిక్‌నకు సంబంధించి సీసీ కెమెరాలు, వీధిలైట్లు, ట్రాఫిక్ సిగ్నల్, జంక్షన్ లైట్లు, జాతీయ రహదారిపై లైట్లు, కాంతివంతం లేని లైట్లు, గుర్తించిన చీకటి ప్రదేశాలు, కొత్తగా ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటు రోడ్ల మరమ్మతులు తదితర సమస్యల పరిష్కారానికి జీవీఎంసీ సహకారం అవసరం అన్నారు. నగరంలో హత్యలు, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి తాగే బృందాలు వంటి వాటిని నియంత్రణకు పటిష్ఠ చర్యలు అవసరమన్నారు. రోడ్డు ఆక్రమణలు ఎక్కువగా ఉండడం కూడా ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారుతోందన్నారు.

అనంతరం జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ స్పందిస్తూ నగరంలో 1.18 లక్షలకు పైగా వీధి దీపాలు వివిధ జంక్షన్లలో ఉన్నాయన్నారు. పని చేయని వాటిని మరమ్మతులు చేపడుతున్నామని, చీకటి ప్రాంతాలను గుర్తించి అక్కడ కొత్త లైట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాంతివంతమైన లైట్లను ఏర్పాటు చేయాలని ఇప్పటికే అధికారులకు , సంబంధిత ఏజెన్సీలకు ఆదేశించినట్టు చెప్పారు. అలాగే సీసీ కెమెరాలను, పెడస్ట్రియన్ క్రాసింగ్ సిగ్నల్స్‌లను పునరుద్ధరిస్తున్నామని, ప్రజా అవగాహన కోసం జీబ్రా లైన్స్‌ను, పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలకు సంబంధించి పోలీసు వారు సహకరించాలని, ఈ విషయమై పోలీసు, జీవీఎంసీ సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి పలు కూడళ్లలో ట్రాఫిక్ ఐలాండ్‌లను ఏర్పాటు పరిశీలనలో ఉందన్నారు. డిసెంబరు ఆఖరి నాటికి పలు సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి.శివప్రసాద్‌రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు పీవీవీ సత్యనారాయణరాజు, సంపత్‌కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీధర్, స్మార్ట్ సిటీ అధికారులు, కంట్రోల్ రూమ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్, ఈస్ట్-2 ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అమ్మి నాయుడు పాల్గొన్నారు.



సమీక్షలో పాల్గొన్న పోలీసు, జీవీఎంపీ అధికారులు

'పోర్టు ఆసుపత్రి నిర్ణయం ఉపసంహరించుకోవాలి'

అక్కయ్యపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పోర్టు ఆసుపత్రిని ప్రైవేటు అజమాయిషీలో ఉంచాలనే యోచన విరమించుకోవాలని పోర్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆసుపత్రి ఎదుట నిర్వహిస్తున్న నిరాహార దీక్షలు మంగళవారానికి 36వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల తరబడి 40 వేల మందికి సేవలందిస్తున్న ఆసుపత్రిని ప్రైవేటుకు ఇవ్వడాన్ని పోర్టులో ఉన్న యూనియన్లు వ్యతిరేకించినా కేంద్ర ప్రభుత్వం, పోర్టు యాజమాన్యం ఈ నెల 8న టెండరు ఓపెన్ చేయడానికి సిద్ధమవుతున్నట్లు చెప్పారు.

ఇన్‌చార్జుల ఏలుబడిలో అటవీ శాఖ

... 3వ పేజీ తరువాయి

బాధ్యతలను శ్రీకాకుళం నుంచి డీఎఫ్‌వో పర్యవేక్షించడం కష్టం. అందువల్ల ప్రభుత్వం తక్షణమే విశాఖ డీఎఫ్‌వోగా రెగ్యులర్ కేడర్ ఐఎఫ్ఎస్ అధికారిని నియమించాలన్నారు. ఇందిరా గాంధీ జంతు ప్రదర్శనశాల క్యూరేటర్‌గా పనిచేసిన నందినీ సలారియా బదిలీపై వెళ్లడంతో అక్కడ అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టుగా ఉన్న మంగమ్మకు ఆ బాధ్యతలు అప్పగించారు. జూలో నిత్యం పని ఉంటుంది. జంతువుల సంరక్షణ, సందర్శకులకు వసతి, వారి నుంచి జంతువులకు ఇబ్బంది లేకుండా చూడాల్సి ఉంటుంది. ఇంకా ఉత్తరాంధ్ర జిల్లాల స్క్వాడ్ డీఎఫ్‌వో సోమసుందరం రాయలసీమకు బదిలీ కావడంతో ఆ పోస్టు కూడా మంగమ్మకు అదనంగా అప్పగించారు. ఇచ్ఛాపురం నుంచి పాయకరావుపేట వరకు కలప రవాణా, అటవీ ఉత్పత్తుల రవాణాను నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి. ప్రధానంగా పాడేరు ప్రాంతం నుంచి అటవీ సంపద తరలింపుపై నిఘా పెట్టాలి. సిరిచందనం, ఎర్ర చందనం చెట్లు కటింగ్‌కు స్క్వాడ్ డీఎఫ్‌వో మాత్ర మే అనుమతి ఇవ్వాలి. స్క్వాడ్ డీఎఫ్‌వోగా బాధ్యతలు నిర్వహిస్తే...జూలో పనులు పెండింగ్‌లో ఉండిపోతాయి. అందువల్ల జూ క్యూరేటర్ పోస్టును కూడా ప్రభుత్వం తక్షణం భర్తీ చేయాల్సి ఉంది.

వీఎంఆర్‌డీఏకు నిధుల కొరత

... 3వ పేజీ తరువాయి

వస్తున్నాయి. ఇంకా రూ.105.24 కోట్లు రావలసి ఉంది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన రాజశేఖర్‌రెడ్డి తనయుడు జగన్మోహన్‌రెడ్డి కూడా వీఎంఆర్‌డీఏ నిధులపై కన్నేశారు. జగనన్న కాలనీలకు మౌలిక వసతులు కల్పించే బాధ్యత అప్పగించారు. బ్యాంకుల్లో మిగిలిన డిపాజిట్లన్నీ తీయించేసి, రూ.450 కోట్లు ఖర్చు పెట్టించారు. ఈ నిధులు కూడా వెనక్కి వచ్చే సూచనలు కనిపించకపోవడంతో అధికారులు మేల్కొన్నారు. ఆ మొత్తానికి సమాన విలువ కలిగిన భూములు ఇవ్వాలని ప్రభుత్వానికి లేఖ రాసి కేటాయింపజేసుకున్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం వీఎంఆర్‌డీఏపై అదనంగా మరికొన్ని భారాలు మోపింది. అవన్నీ లెక్క గడితే రూ.435.68 కోట్లుగా రావలసి ఉందని తేలింది.

ఇటీవల విశాఖపట్నం వచ్చిన పురపాలక శాఖ మంత్రి నారాయణకు అధికారులు ఈ వివరాలు సమర్పించి, తమకు ఆ మొత్తం ఇప్పించాలని అభ్యర్థించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిధులకు కటకటలాడుతున్నందున వీలు చూసుకొని ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు.

పదోన్నతులపై గందరగోళం

... 3వ పేజీ తరువాయి

జాబితా ఈనెల 4న విడుదల చేయాలి. అయితే రెండు హెచ్‌ఎం పోస్టుల కోసం ఇద్దరు సీనియర్ల పేర్లను ఖరారు చేసి మంగళవారం సర్టిఫికెట్లు పరిశీలించారు. బుధవారం పదోన్నతుల కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్స్ ఇవ్వనున్నారు. స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో తెలుగు ఏడు, ఫిజికల్ సైన్స్ ఐదు, గణితం, సోషల్, ఒరియా, పీడీ ఖాళీలు ఒక్కొక్కటి ఉన్నాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎం పోస్టులు 5 ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. ఉన్న ఖాళీలకు సీనియారిటీ జాబితా విడుదల చేసి ఈనెల 8న కౌన్సెలింగ్ నిర్వహించాల్సి ఉన్నా సీనియారిటీ జాబితానే విడుదల కాలేదు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పూజలు



పంచనాగేంద్రుడి పుట్ట వద్ద మొక్కు తీర్చుకుంటున్న నగరవాసులు



మేరీమాత ఆలయానికి చేరుకున్న భక్తులు



నక్కవానిపాలెం ఉమానీలకంఠునికి పూజలు

జగదాంబ కూడలి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): నాగుల చవితి పర్వదినం సందర్భంగా జగదాంబ థియేటర్ వద్ద ఎల్లగుడి పోతురాజు పుట్టకు మంగళవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పుట్టలో పాలు పోసిన వారికి మేలు జరుగుతుందని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల నుంచి కుటుంబాలతో పుట్ట వద్దకు చేరుకున్నారు. ఉదయం 6 గంటల నుంచే పుట్టలో పాలు పోసేందుకు క్యూ కట్టారు. పుట్ట వద్ద నుంచి ఎల్లగుడి మార్గం వరకు జనం బారులు తీరారు. నగరంలో ఎంతో ప్రసిద్ధి చెందిన పురాతన పుట్ట కావడంతో భక్తులు అత్యధిక శాతం ఎల్లమ్మగుడి పోతురాజు పుట్టలోనే పాలు పోసి మొక్కులు చెల్లించుకునేందుకు ఇష్టపడతారు వేదపండితుల సూచన మేరకు మంచి ముహూర్తంలోనే పుట్టలో పాలు పోయాలన్న ఉద్దేశంతో కుటుంబాలతో గుంపులుగా తరలివచ్చారు.

పోతురాజు పుట్టను దర్శించిన ఎంపీ

ఎల్లమ్మతోట (జగదాంబ జంక్షన్) వద్ద పోతురాజు పుట్టను విశాఖ ఎంపీ శ్రీభరత్ సందర్శించారు. టీడీపీ దక్షిణ ఇన్‌చార్జ్ సీతంరాజు సుధాకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి, సీనియర్ నాయకులతో కలసి ఎంపీ ఎల్లమ్మ గుడి వద్ద అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం పోతురాజు పుట్ట వద్ద పంచ నాగేంద్రుడ్ని దర్శించారు. విశాఖ చరిత్రలో తొలిసారి ఒక ప్రజాప్రతినిధి ఎల్లమ్మ తల్లి పోతురాజు పుట్టను దర్శించడం విశేషంగా స్థానికులు సంతోషపడుతున్నారు. అక్కడ భక్తులు ఎంపీతో సెల్ఫీలు తీసుకునేందుకు ఉత్సాహం చూపారు.

సీతమ్మధార: విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి 24వ వార్డు నక్కవానిపాలెంలో ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో నాగుల చవితి పూజలను భక్తి శ్రద్ధలతో చేశారు. ఆలయానికి ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి నాగేంద్రుడు, నాగదేవతలకు పాలతో అభిషేకాలు నిర్వహించారు. రావిచెట్టు, వేపచెట్టు చుట్టూ ఉన్న నాగదేవతలను పూజిస్తూ ప్రదక్షిణ చేశారు.

అక్కయ్యపాలెం: నాగుల చవితి వేడుకలను భక్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని పుట్టల్లో పాలు, గుడ్లు, తాటి గుజురు, నాగ ప్రతిమలు, నువ్వు చిమ్మిడి, నాగల తువ్వాలు పెట్టి వారి భక్తిని చాటుకున్నారు. అలాగే రైల్వే ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీ సాయి ధ్యానమందిరం ఆవరణలో వేంచేసిన నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి భక్తులు స్వహస్తాలతో పంచామృతాభిషేకాలు, విశేష అభిషేకాలు, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు, సభ్యుడు త్రిపురాన రాంబాబు పాల్గొన్నారు.

కంచరపాలెం: కంచరపాలెం పరిసర ప్రాంతాల్లో ప్రజలు పుట్టలో పాలు పోసి నాగేంద్రుడికి మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, తాటిచెట్లపాలెం రైల్వే క్వార్టర్స్ ప్రాంతాలకు ప్రజలు తండోపతండాలుగా వెళ్లి చవితి వేడుకల్లో పాల్గొన్నారు. పుట్టల వద్ద పూజలు నిర్వహించి నాగదేవతను ఆరాధించారు. జనాభాకు తగ్గట్టు పుట్టలు దొరక్క చాలా మంది జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న గ్రీన్‌బెల్ట్‌లో పూజలు చేశారు.

కన్నెమరియ గుడికి నాగుల చవితి శోభ

జ్ఞానాపురం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : భారతీయతకు మూలం భిన్నత్వంలో ఏకత్వం. ఏళ్లతరబడి అది మన సంస్కృతిలో జీర్ణించుకుపోయింది. కుల, మత విభేదాలు వెర్రితలలు వేసే ఘర్షణలు అక్కడ లేవు. ఆచారం, అనాచారం అసుంట వంటి విభజన రేఖలు అక్కడ భూతద్దం పెట్టినా కనిపించవు. ఇదంతా ఆధునిక నాగరిక సమాజానికి దూరంగా ఎక్కడో అడవుల్లోనో, ఏ కొండ కోనల్లోనో అనుకుంటే తప్పులో కాలేసినట్టే. శరవేగంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న విశాఖ మహానగరంలోనే. అన్యమత ప్రచారం అంటూ బురద జల్లడాలు పెచ్చుమీరుతున్న ఈ రోజుల్లోనూ పాత పోస్టాఫీసు పరిసర వీధుల్లో మతసామరస్యం చెక్కు చెదరలేదు. రమారమి 500 ఏళ్లుగా బంగాళాఖాతం అలల తీవ్రత నుంచి నగరాన్ని కాపాడే ఒడ్డు రాస్ హిల్స్‌పై ఉన్న కన్నె మరియమ్మ కొండ చుట్టూ మంగళవారం నాగుల చవితి శోభ సంతరించుకుంది. నిజానికి పునీత మరియమ్మ కొండపై ప్రసిద్ధ రోమన్ కేథలిక్ ఆలయం ఉంది. ఏటా డిసెంబరు 8న అక్కడ జరిగే పండగను క్రైస్తవులే కాదు.. అన్ని మతాల వారూ జరుపుకొంటారు. పెయిందొరపేట, అంబుసరంగ్ వీధి, బురుజుపేట, లక్ష్మీటాకీస్ ఏరియా వాసులే కాక, నగరం నలు చెరగుల నుంచి పలు కుటుంబాల వారు ఈ కొండకు వచ్చి నాగుల చవితి పండగ, బాణసంచాతో అట్టహాసంగా జరుపుకున్నారు. పూజ అనంతరం కొండపైకి వెళ్లి ఆలయంలో ప్రార్థనలు చేశారు.

ఎక్సైజ్‌లో వసూల్ రాజాలు

... 3వ పేజీ తరువాయి

మామూళ్ల కోసం ఇండెంట్ పెడుతున్నారు. ఎక్సైజ్ మంత్రితోపాటు ఇతర మంత్రులు ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు చాలా ఖర్చయ్యిందని, ఆ మొత్తాన్ని ఎక్సైజ్ శాఖ భరించాల్సి ఉంటుంది కాబట్టి వ్యాపారులు తలాకొంత సర్దుబాటు చేయక తప్పదని సిబ్బంది చెబుతున్నట్టు తెలిసింది. అయితే అధికారుల ఆదేశాలతోనే సిబ్బంది నెలవారీ మామూళ్లు అడుగుతున్నారని వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు. మామూళ్లు ఇవ్వడం గతం నుంచి వస్తున్నప్పటికీ ప్రస్తుతం పరిస్థితి గతానికి భిన్నంగా ఉందంటున్నారు. భవనాల సమస్య, స్థానికుల అభ్యంతరాలు, రాజకీయంగా ఎదురవుతున్న అవాంతరాల మధ్య ఇప్పటికీ దుకాణాలను పూర్తి స్థాయిలో ఏర్పాటుచేసుకోలేదని వాపోతున్నారు. మరోవైపు ప్రభుత్వం తమకు ఇస్తామని ప్రకటించిన 20 శాతం మార్జిన్ కూడా రావడం లేదని, దీనిపై అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేశామని చెబుతున్నారు. ఇలాంటి తరుణంలో నెలవారీ మామూళ్లు ఇవ్వడం వీలుకాదని కొంత మంది వ్యాపారులు చెబుతుండగా, మరికొందరు మాత్రం కొద్దిరోజులు ఆగండంటూ దాటవేస్తున్నట్టు తెలిసింది. నెలవారీ మామూళ్ల గురించి జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారి వద్ద ప్రస్తావించగా అవన్నీ పుకార్లేనని కొట్టిపారేశారు. తమ శాఖ నుంచి ఎవరూ మామూళ్లు అడగడం లేదని, అలా ఎవరైనా అడిగినట్టయితే తమ దృష్టికి తీసుకొస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొంతమంది వ్యాపారులు కావాలనే అధికారులను ఇరకాటంలో పెట్టేందుకు ఇలాంటి ప్రచారం చేస్తుండవచ్చునని అభిప్రాయపడ్డారు.

7,777

... 3వ పేజీ తరువాయి

అభ్యంతరాలు స్వీకరిస్తారు. అదే సమయంలో కొత్తగా ఓటరుగా నమోదుకు అవకాశం ఉందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, విశాఖ డీఆర్వో బీహెచ్ భవానీశంకర్ పేర్కొన్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు టీచర్లు కలిపి 19,593 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2019లో ఉమ్మడి విశాఖ జిల్లాలో 9,694 మంది ఓటర్లు ఉన్నారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో 10,899 మంది ఓటర్లు ఉన్నారు.

సునామీ జాగ్రత్తలపై జబ్బరుతోటలో మాక్ డ్రిల్



మాక్ డ్రిల్‌లో పాల్గొన్న బృందం

మహారాణిపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): సునామీ వచ్చే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా అధికారులు మంగళవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. మహారాణిపేట పరిధిలోని జబ్బరుతోట ప్రాంతంలో మాక్‌డ్రిల్ నిర్వహించి, తీసుకోవలసిన చర్యలు, అనుసరించవలసిన విధానాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మహారాణిపేట తహసీల్దార్ మండల విభాగం ఆధ్వర్యంలో ఏపీఎస్‌డీఆర్‌ఎఫ్, పోలీసు, పంచాయతీ రాజ్, విపత్తు ప్రతిస్పందన అగ్నిమాపక సేవల విభాగం, జీవీఎంసీ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

అధిక చెమటతో ముప్పు

మహారాణిపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత వాతావరణంలో అధిక చెమటతో డీహైడ్రేషన్ ముప్పు తప్పదని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ నాగరాజన్ రామసుబ్రమణ్యం తెలిపారు, మంగళవారం పందిమెట్ట జంక్షన్ రోడ్డులోని ఒక సమావేశమందిరంలో 'ప్రస్తుత వాతావరణ పరిస్థితులు.. మానవ శరీరంలో డీహైడ్రేషన్' తదితర అంశాలపై వైద్య విద్య అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుతుపవనాల కారణంగా వస్తున్న వర్షాలతో వేడి నుంచి ఉపశమనం కలిగి ఉండవచ్చు.. కాని అధిక తేమను ప్రజలు అనుభవిస్తున్నారని తెలిపారు, వర్షాకాలం సీజన్‌లోనూ హీట్ స్ట్రోక్ సంబంధిత అనారోగ్యాలను కలిగిస్తుందని తెలిపారు. దశాబ్ద కాలంగా రాష్ట్రంలో వేడి కారణంగా శరీరంలో అధిక చెమట ఎలక్ట్రోలైట్‌లు అవసరమైన ద్రవాలను కోల్పోయి డీహైడ్రేషన్‌కు గురవుతున్నారని దీనితో అనేక మంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు వర్షాకాలంలో చెమట పట్టడం ద్వారా శరీరం నుంచి అధిక మొత్తంలో నీరు ఎలక్ట్రోలేట్లు కోల్పోతామని ఇది అతిసార పరిస్థితులకు దారి తీస్తుందని, అందువల్ల ప్రపంచ ఆరోగ్య సంస్థ ఓ ఆర్ ఎస్ ద్రావణాల ద్వారా శక్తిని త్వరగా కోలుకోనే విదంగా సమస్యను పరిష్కరించి కాపాడతాయని తెలిపారు, ఈ సమావేశంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పీడీఎఫ్ అభ్యర్థిగా కోరెడ్ల విజయగౌరి

డాబాగార్డెన్స్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి, యూటీఎఫ్, వివిధ సంఘాలు బలపరిచిన కోరెడ్ల విజయగౌరిని గెలిపించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. మంగళవారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. విజయగౌరి విజయానికి సమష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. ఉద్యోగ, అధ్యాపక, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ గొంతుకగా ఉన్న విజయగౌరి గెలుపు అవసరమన్నారు. ఉత్తరాంధ్రలో గిరిజన యూనివర్సిటీని స్థాపించాలంటే, ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా శాసన మండలిలో ఆమె ఉండాలన్నారు. ప్రభుత్వ రంగాన్ని బతికించుకోవాలంటే ప్రజాతంత్ర హక్కులను, ప్రజల హక్కులను కాపాడుకోవాలంటే పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలవాలని కోరారు. ఈ సమావేశంలో ద్రవిడ యూనివర్సిటీ మాజీ వీసీ కె.ఎస్.చలం, మాజీ ఎమ్మెల్సీ ఎం.ఎ స్.శర్మ, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ అజయ్‌శర్మ, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎస్.మురళీమోహన్‌రావు, ఆర్.మోహనరావు, ఎస్.కిషోర్‌కుమార్, వి.శ్రీలక్ష్మి, డి.రాము, సీహెచ్ రవీంద్ర, ఎస్.ఎస్.నాగమణి, యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టి.ఆర్.అంబేడ్కర్, చిన్నబాయి, రమేష్‌చంద్ర, ఈశ్వరరావు, రమేష్, భాస్కర్, బాబురావు, శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.



ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల విజయకు మద్దతుగా సంఘీభావం ప్రకటిస్తున్న వక్తలు

రెడ్డి మాస్టారు ఇకలేరు

... 3వ పేజీ తరువాయి

జనవరిలో జరిగిన ఎన్నికల్లో మాడుగుల టికెట్‌ను పార్టీ అధిష్ఠానం అల్లు భానుమతికి కేటాయించింది. రెడ్డి సత్యనారాయణ ఆమెకు డమ్మీగా నామినేషన్ వేశారు. పరిశీలనలో భానుమతి నామినేషన్ తిరస్కరణకు గురైంది. దీంతో డమ్మీగా నామినేషన్ వేసిన రెడ్డి సత్యనారాయణ టీడీపీ అధికారిక అభ్యర్థి అయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి బొడ్డు సూర్యనారాయణపై 16,882 ఓట్ల మెజారిటీతో గెలుపొంది తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. 1985 మధ్యంతర ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కురచా రామునాయుడుపై 28,421 ఓట్లు, 1989 ఎన్నికల్లోనూ అతనిపైనే 10,084 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 1994 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కిలపర్తి సూరిఅప్పారావుపై 27,091 ఓట్లు, 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి దొండా కన్నబాబుపై 5,831 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కరణం ధర్మశ్రీ చేతిలో ఓడిపోయారు. తరువాత ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఉమ్మడి విశాఖ జిల్లాలో వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఏకైక వ్యక్తిగా రెడ్డి సత్యనారాయణ రికార్డు సృష్టించారు.

ఎన్టీఆర్‌తో అనుబంధం

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావుతో రెడ్డి సత్యనారాయణకు ప్రత్యేక అనుబంధం ఉంది. పార్టీ కార్యక్రమాల్లోగానీ, ఇతరచోట్లగానీ ఎంతమంది ఉన్నాసరే సత్యనారాయణ కనిపిస్తే...రెడ్డి మాస్టారు...రండి బ్రదర్ అంటూ ఆప్యాయంగా పిలిచేవారు. తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యునిగా నియమించిన తరువాత, వేంకటేశ్వరస్వామికి బంగారు కిరీటం చేయించే బృహత్తర బాధ్యతను ఎన్టీఆర్ అప్పగించడం తాను చేసుకున్న పుణ్యమని ఆయన తరచూ అనేవారు.

నేడు పెదగోగాడలో అంత్యక్రియలు

మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణ అంత్యక్రియలు బుధవారం పెదగోగాడలో నిర్వహించడానికి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యే, మాజీ మంత్రి కావడంతో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తారు.ఆయన మృతికి ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నేతలు, వివిధ రంగాల ప్రముఖులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు


సమావేశంలో మాట్లాడుతున్న పైడిరాజు

ప్రజా సమస్యలపై నిరంతర పోరు : సీపీఐ

కొమ్మాది, నవంబర్ 5 : (ఆంధ్రజ్యోతి) : స్థానిక సమస్యల పరిష్కారానికి సీపీఐ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మురిపిళ్ల పైడిరాజు తెలిపారు. శివశక్తినగర్‌లో నిర్వహించిన పార్టీ సభ్యుల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ శివశక్తినగర్‌లో 54 మందికి తొలుత పట్టాలు ఇప్పించి శివశక్తినగర్ అని పేరు పెట్టింది కూడా సీపీఐ అని గుర్తు చేశారు. సమావేశంలో జిల్లా సమితి సభ్యురాలు ఎండీ బేగం, ఏరియా కార్యదర్శి వి.సత్యనారాయణ, బి.కేశవయ్య సల్మా పాల్గొన్నారు.

రసాయన వ్యర్థాల శుద్ధిపై 'గీతం' పరిశోధన

సాగర్‌నగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : రసాయన వ్యర్థాల నుంచి విశాఖలోని తీరప్రాంతాలను పరిరక్షించే ప్రాజెక్టులో రీసస్టైనబిలిటీ లిమిటెడ్ సంస్థ (రాంకీ ఎన్విరో ఇంజనీర్స్ లిమిటెడ్)తో కలసి గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ పరిశోధకులు పని చేయనున్నారు. సంస్థ కోస్టల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టులో స్కూల్ ఆఫ్ సైన్స్ జీవితకాల భాగస్వామిగా వ్యవహరించనుంది. తీరప్రాంత పరిరక్షణతో పాటు ప్రయోగశాలలో వినియోగించే రసాయనాలును శుద్ధి చేసిన మీదటే పర్యావరణంలోకి సురక్షిత విధానంలో విడిచిపెడతారు. దీనికి సంబంధించి మంగళవారం జరిగిన కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ కె.ఎస్.కృష్ణకు రీసస్టైనబిలిటీ లిమిటెడ్ సంస్థ అధికారి సాంబశివరావు జీవితకాల సభ్యత్వ సర్టిఫికేట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.వేదవతి, రసాయన శాస్త్ర విభాగం అధిపతి ప్రొఫెసర్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సంప్రదాయబద్ధంగా నాగులచవితి

పద్మనాభం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పలు గ్రామాల్లో నాగుల చవితి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. పలువురు కుటుంబ సభ్యులందరితో కలసి వెళ్లి పుట్ట వద్దకు చేరుకొని ప్రత్యేక పూజలు చేపట్టారు సంప్రదాయబద్ధంగా ఈ ఉత్సవాన్ని ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. కలసి విందు భోజనాలు ఆరగించారు. రెడ్డిపల్లి బాబాజీ మఠంలోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో అర్చకులు రామస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పద్మనాభంలోని కుంతీమాధవస్వామి ఆలయం, నారాయణేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

అప్పన్న సన్నిధిలో వైభవంగా తిరు నక్షత్ర పూజలు


పూజలు చేస్తున్న అర్చకులు

సింహాచలం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): సింహాద్రి అప్పన్న స్వామి సన్నిధిలో విశిష్టాద్వైత మతవ్యాపకులు నమ్మావాళ్ తిరునక్షత్ర పూజలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నాలుగో రోజైన మంగళవారం వేకువజామున సుప్రభాతసేవ, ప్రభాతారాధనలు తర్వాత ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో, ఆళ్వార్లతో ఆస్థాన మండపంలోని ప్రత్యేక వేదికపై అధిష్ఠింపజేశారు. షోడశోపచరాలు సమర్పించాక ప్రత్యేక పూజలు చేశారు. స్థానాచార్యులు డాక్టర్ టీపీ రాజగోపాల్ పర్యవేక్షణలో అధ్యాపకులు నాలాయిర దివ్యప్రబంధంలోని వందలాది పాశురాలను సుమారు నాలుగు గంటలపాటు పారాయణం గావించి, మధ్యాహ్నం రాజభోగం సమయంలో ప్రత్యేక నివేదనలు జరిపారు.

'రైతులంతా ఓటు హక్కు నమోదు చేసుకోవాలి'

పద్మనాభం.రూరల్. నవంబర 5 (ఆంధ్రజ్యోతి): త్వరలో జరగనున్న నీటి సంఘాల ఎన్నికలకు సంబంధించి రైతులందరూ తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాల తహసీల్దార్ కె.ఆనందరావు కోరారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఏడు గ్రామాల్లో ఉన్న చెరువుల పరిధిలో నీటి సంఘాల ఎన్నికలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. ఎన్నికల్లో పాల్గొనే రైతుల వివరాలతో కూడిన ఓటరు జాబితాను అందరూ పరిశీలించాలని, ఎవరికైనా ఓటు హక్కు లేకపోతే తమ కార్యాలయానికి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

12 అర్జీల స్వీకరణ

పద్మనాభం-రూరల్ నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తునివలసలో మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వే డీటీ వరలక్ష్మి, రెవెన్యూ సిబ్బంది రైతుల నుంచి వివిధ సమస్యలకు సంబంధించి 12 దరఖాస్తులను తీసుకున్నారు. రీ సర్వేలో విస్తీర్ణ సవరణ, పేర్లను సరిచేయడం వంటి సమస్యలకు సంబంధించి అర్జీలను స్వీకరించినట్టు వారు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఎం.మహేశ్వరరావు, ఆర్‌పిఎన్ మూర్తి, తునివలస, నరసాపురం గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో నాగులచవితి

- వేకువ జాము నుంచే పుట్టల వద్ద పూజలు
- కొన్నిచోట్ల పూజా స్థలాల కోసం వెతుకులాట


భీమిలి రూరల్ : మెట్టమీద పాలెంలో పుట్ట వద్ద భక్తుల సందడి

భీమునిపట్నం, నవంబరు 5 : భీమిలిలో మంగళవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో నాగులచవితి పండుగ జరుపుకున్నారు. తెల్లవారు జాము నుంచి భక్తులు బీచ్‌రోడ్డు, దొరతోట రోడ్డు, యాతకుమ్మరిపాలెం రోడ్డు, తగరపువలస పుట్టలవద్దకు పెద్ద ఎత్తున చేరుకొని నాగేంద్రుడికి పూజలు చేశారు. కార్తీక శుద్ధ నాగులచవితిని పురస్కరించుకుని పుట్టలో కోడిగుడ్లు, పాలు, పండ్లు, చలిమిడి తదితరాలు సమర్పించారు. భీమిలి పట్టణం, నాలుగో వార్డులోని చేపలుప్పాడ, జేవీ అగ్రహారం, కె.నగరపాలెం, కాపులుప్పాడ, నిడిగట్టు ప్రాంతాల నుంచి కుటుంబ సమేతంగా పుట్టల వద్దకు చేరుకుని నాగదేవతకు పూజలు చేశారు.

భీమునిపట్నం (రూరల్) నవంబర్ 5 (ఆంధ్రజ్యోతి) :నాగులచవితి సందర్భంగా పుట్టలో పాలు పోయడానికి భక్తులు పుట్టల కోసం వెతుకులాడటం ప్రతి గ్రామంలో కనిపించింది. భీమిలి రూరల్ మండలంలో చాలా గ్రామాల్లో పాము పుట్టలు కనిపించకపోవడంతో చాలామంది దూర ప్రాంతాలకు వెళ్లి పుట్టలను వెతుక్కుని పాలు పోశారు. చాలా గ్రామాల్లో పంట పొలాలు లే అవుట్లుగా మారిపోవడంతో పుట్టలు ఆనవాళ్లు లేకుండా పోయాయి. దీంతోచాలామంది గత ఏడాది పాలు పోసిన చోటకు వచ్చి తీరా అక్కడ పుట్ట లేకపోవడంతో ఆశ్చర్యాని కి గురవడం కనిపించింది. పగరపాలెం, తాటితూరు, మజ్జివలస, చిప్పాడ, దాకమర్రి తదితర గ్రామాలలో పుట్టలు ఒకట్రెండు కనిపించడంతో భక్తులు అక్కడకు క్యూ కట్టారు. దీంతో పుట్టల వద్ద కోలాహలం నెలకొంది.

పుట్టల కోసం వెతుకులాట..

కొమ్మాది, నవంబర్ 5 : (ఆంధ్రజ్యోతి) : నాగులచవితి పర్వదినం సందర్భంగా మధురవాడ పరిసర ప్రాంతాల్లో పుట్టల వద్ద భక్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. బొట్టవానిపాలెంలోని పుట్ట వద్ద 5వవార్డు కార్పొరేటర్ మొల్లి హేమలత కుటుంబసభ్యులతో కలిసి పుట్ట వద్ద పూజలు చేశారు. బక్కన్నపాలెం 16వ పోలీస్ బెటాలియన్‌లో కమాండెంట్ మురళీకృష్ణ పుట్టల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే మధురవాడ పరిసర ప్రాంతాలైన గాయత్రి ఇంజనీరింగ్, సీఎంఆర్ గార్డెన్ చుట్టు పక్కల ప్రాంతాలు, మారికవలస, పరదేశిపాలెం, మారికవలస శివాలయం వద్ద ఉన్న పుట్టలు, కొమ్మాది దరి సిద్ధేశ్వరస్వామి దేవాలయం, అష్టలక్ష్మీ దేవాలయ ప్రాంగణంలోని వైశాఖేశ్వరస్వామి, సుబ్రహ్మణ్యదేవాలయాల్లో క్షీరాభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మధురవాడలో..

మధురవాడ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నగర శివారు మధురవాడ పరిసరాల్లో మంగళవారం ప్రజలు భక్తిప్రవత్తులతో నాగులచవితి పండుగ చేసుకున్నారు. మధురవాడస్వతంత్రనగర్‌కాలనీ, చంద్రంపాలెం, పోతుల మల్లయ్యపాలెం, నగరంపాలెం, పోర్టుకాలనీ, అయోధ్యనగర్, మిథిలాపురి వుడా కాలనీ తదితర ప్రాంతాలకు చెందిన ప్రజలు స్థానికంగా ఉన్న పుట్టలువద్దకు కుటుంబ సమేతంగా వెళ్ళి పాలు పోసి పూజలు నిర్వహించారు. పలువురు కంబాలకొండ, జూపార్కు, రుషికొండబీచ్ తదితర ప్రాంతాలకు బృందాలుగా వెళ్ళి పూజలు చేపట్టారు. చంద్రంపాలెంలో ఒకే ఇంటి పేరు గల పిళ్ళా వారు కుటుంబం పదుల సంఖ్యలో వెళ్ళి పూజలు చేయడం విశేషం.


మధురవాడ : పుట్ట వద్దకు కుటుంబాలతో కలిసి వెళుతున్న భక్తులు


భీమిలి : కుమ్మరిపాలెం రోడ్డులో పుట్ట వద్ద భక్తులు


ఎండాడ : జోడుగుళ్లపాలెం తీరంలో పుట్ట వద్ద పూజలు

ఎండాడలో నాగుల చవితి వేడుకలు

ఎండాడ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 8, 9వ వార్డు పరిధిలోని ప్రాంతాలలో నాగులచవితి వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ మేరకు ఎండాడ, గొల్లల ఎండాడ, ఎస్‌ఎల్‌పీ లే అవుట్, వరహగిరినగర్ ప్రాంతాలతో పాటు కైలాసగిరి కొండ పైన, తెన్నేటి పార్కు, జోడుగుళ్లపాలెం తీర ప్రాంతాల్లో ఉన్న పుట్టల వద్ద నాగుల చవతి వేడుకలు ఘనంగా జరిగాయి.

ఎండాడ రోడ్డులో వెళ్లేదెలా?

- ఛిద్రమైన ఎండాడ-బీచ్ రోడ్డు
- గజానికో గుంత
- ప్రమాదాల బారిన వాహన చోదకులు

ఎండాడ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : జీవీఎంసీ 8వ వార్డు పరిధిలోని ఎండాడ నుంచి బీచ్‌కు వెళ్లే అనుసంధాన రహదారి అస్తవ్యస్తంగా మారింది. ఎండాడ డబుల్ రోడ్డు నుంచి ముబారక్ కాలనీ మీదుగా రాజీవ్‌నగర్, ఎస్ఎల్‌పీ లే అవుట్, సన్ కళాశాల నుంచి బీచ్ రోడ్డుకు వెళ్లే సుమారు రెండు కిలోమీటర్ల మేరకు రహదారి


రాజీవ్‌నగర్‌కు వెళ్లే దారి..


మట్టితో పూడ్చిన సన్ కళాశాలకు వెళ్లే మార్గం

అడుగడుగునా గుంతలు పడడంతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. చిన్నపాటి జల్లు కురిసినా రహదారి మొత్తం చిత్తడిగా మారిపోతోంది. దీంతో వాహనదారులు గోతుల్లో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు గోతులను తాత్కాలికంగా మట్టి వేసి పూడుస్తున్నారు తప్ప శాశ్వత మరమ్మతులు చేపట్టడం


సన్‌కళాశాల వద్ద ఏర్పడిన భారీ గోతులు

లేదు. ఈ ప్రాంతంలో అధిక సంఖ్యలో భవన నిర్మాణాలు సాగుతుండటంతో భారీ వాహనాల రాకపోకలతో రహదారులు ఛిద్రమవుతున్నాయి. బీచ్ అనుసంధాన రహదారి నిర్మాణానికి అనుమతులు వచ్చినా కాంట్రాక్టర్ నిర్మాణం చేపట్టడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సుమారు రూ.2 కోట్లు మంజూరైనా పనులు ప్రారంభం కావడం లేదు. అంతేకాకుండా ఈ మార్గంలో రాత్రివేళలో వీధి దీపాలు వెలగకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి నిర్మాణ జరిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

బీచ్ పార్కులో రాజ్యమేలుతున్న చీకటి

తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న సందర్శకులు


చీకటిమయంగా ఉన్న సాగరతీరంలోని బీచ్ పార్కు

భీమునిపట్నం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): భీమిలి సాగర తీరంలో ఉన్న బీచ్ పార్కులో అంధకారం రాజ్యమేలుతుంది. దీంతో వివిధ ప్రాంతాల నుంచి తీరానికి వచ్చే సందర్శకులతో పాటు స్థానికులు పార్కులో చీకటి అలుముకోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఇక్కడకు విచ్చేసే సందర్శకులు భీమిలి బీచ్ గుర్తుగా పార్కులో సెల్ఫీలు, ఫొటోలు తీసుకునేందుకు ఎంతో ఉత్సాహపడతారు.

అయితే గత కొద్ది రోజులుగా బీచ్ పార్కులోని లైట్లు వెలగకపోవడంతో సాయంత్రమయ్యేసరికి చీకటి నెలకొంటుండడంతో సందర్శకులు అసంతృప్తికి గురవుతున్నారు. కాగా ఈ పార్కుని ఆనుకుని ఉన్న గాంధీజీ పార్కులో జీవీఎంసీ అధికారులు హైమాస్ట్ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఆ పార్కు నుంచి వస్తున్న చాలీచాలని వెలుగులతోనే బీచ్ పార్కుకు విచ్చేసే సందర్శకులు సరిపెట్టుకోవాల్సి వస్తుంది. బీచ్ పార్కు ప్రహరీకి ఆనుకుని బీచ్ రోడ్డు వైపు లైట్లు ఏర్పాటు చేశారని, వాటిలో కొన్నింటినైనా పార్కు వైపు వెలుగులు వచ్చేలా ఏర్పాటు చేసినా బాగుండేదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులో స్పందించి బీచ్ పార్కులో విద్యుత్ దీపాలు వెలిగేలా చర్యలు చేపట్టాలని పలువురు సందర్శకులు కోరుతున్నారు.

ఘనంగా భక్తి వేదాంతస్వామి ప్రభుదాస తిరోభావ దినోత్సవం


స్వామివారికి పంచామృతాభిషేకాలు చేస్తున్న వేదపండితులు

ఆనందపురం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గంభీరం పంచాయతీ పరిధిలోని ఐఐఎం రోడ్డులో ఉన్న హరేకృష్ణ వైకుంఠం ప్రాంగణంలో హరేకృష్ణ మూవ్‌మెంట్ వ్యవస్థాపక గురువు భక్తి వేదాంతస్వామి ప్రభుదాస 47వ తిరోభావ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా భక్తి వేదాంతస్వామి ప్రభుదాస విగ్రహాన్ని వేదపండితుల నడుమ ఊరేగింపుగా తీసుకువచ్చి పంచామృతాభిషేకాలు జరిపారు. ఈ సందర్భంగా హరేకృష్ణ మూవ్‌మెంట్ అధ్యక్షుడు డాక్టర్ నిష్కించిన భక్తదాస మాట్లాడుతూ కృష్ణ చైతన్యాన్ని ప్రపంచ నలుమూలల్లో వ్యాప్తి చేయడంలో భక్తి వేదాంత స్వామి ప్రభుదాస ఎంతో కృషి చేశారన్నారు. ప్రస్తుత కలియుగంలో కుల, మత, జాతి, ప్రాంత, లింగ బేదాలతో గొడవలు జరుగుతూ ప్రశాంతత లోపిస్తుందన్నారు. భక్తి వేదాంత స్వామి చెప్పిన ఒకే మంత్రంతో ప్రపంచంలోని అన్ని దేశాల వారు కులమతాలకు అతీతంగా హరేకృష్ణ జప యజ్ఞంతో సంకీర్తనలు నిర్వహిస్తూ ప్రశాంతతను కలుగజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు ప్రసాద వితరణ చేపట్టారు.

చిట్టివలసలో తాగునీటికి ఇక్కట్లు

అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ప్రజల వేడుకోలు


వాటర్ ట్యాంకర్ వద్ద నీటి కోసం బిందెలను క్యూలో పెట్టిన దృశ్యం

తగరపువలస నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): చిట్టివలస, కొత్తపేట, తదితర ప్రాంతాలలో మహిళలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతంలోని బావుల్లో ఉప్పు నీరు వస్తుండడంతో జీవీఎంసీ కొళాయిలు, పలువురు దాతలు సరఫరా చేసే టాంకర్లపై ఆధారపడుతున్నారు. వాటర్ ట్యాంకర్ వస్తుందంటే చాలు బిందెలను వరుసగా పెట్టి గంటల తరబడి నీటి నిరీక్షించాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి. జీవీఎంసీ ద్వారా రోజు విడిచి రోజు మాత్రమే కొళాయిల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. కొళాయిల ద్వారా వస్తున్న నీరు ఇళ్లల్లో వాడకానికి తప్పా తాగడానికి అనుకూలంగా లేకపోవడం వల్ల చాలామంది ట్యాంకర్ల కోసం ఎదురుచూస్తున్నారు. తమ ఇక్కట్లను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ పరంగా తాగునీటిని అందించడానికి అధికారులు ఏర్పాట్లు చేయడాని పలువురు కోరుతున్నారు. ఇక్కడి కొండపేటలో ఉన్న పంప్ హౌస్‌ను పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావడంతో పాటు బంగ్లామెట్ట వద్ద ట్యాంకర్‌ను అందుబాటులోకి తెస్తే తమకెంతో ఉపయుక్తంగా ఉంటుందని ప్రజలు పేర్కొంటున్నారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే చట్టపరమైన చర్యలు

జిల్లా సివిల్ జడ్జి ఎం.వెంకటశేషమ్మ

కొమ్మాది, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కళాశాలల్లో ర్యాగింగ్ నిషేధించడం జరిగిందని, అందువల్ల ర్యాగింగ్ పేరుతో జూనియర్లను సీనియర్ విద్యార్థులు ఇబ్బందులకు గురి చేస్తే చట్టపరమైన ఇబ్బందులను ఎదుర్కొనవలసి ఉంటుందని జిల్లా సివిల్ జడ్జి, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ ఎం.వెంకటశేషమ్మ పేర్కొన్నారు. మంగళవారం గాయత్రి విద్యాపరిషత్ ఇనిస్టిట్యూట్ ఫర్ హెల్త్ కేర్ అండ్ మెడికల్ టెక్నాలజీలో వైద్య విద్యలో కొత్తగా ప్రవేశాలు పొందిన విద్యార్థులతో పాటు సీనియర్లకు యాంటీ ర్యాగిగ్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు. నార్త్ జోన్ ఏసీపీ అప్పలరాజు ర్యాగింగ్ వల్ల జరిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో డీన్ ఎన్.సుబ్బారావు, సూపరింటెండెంట్ సత్యవరప్రసాద్, స్టూడెంట్ కో-ఆర్డినేటర్ జి.ఎం.కృష్ణారావు, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నగేశ్‌కుమార్ జన్మదిన వేడుకలు


నగేష్‌కుమార్‌ను సత్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా

పద్మనాభం రూరల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు కాళ్ల నగేశ్‌కుమార్ జన్మదిన వేడుకలు పార్టీ అభిమానుల మధ్య మంగళవారం సాయంత్రం భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ చేసి నగేశ్‌కుమార్‌కు గంటా తినిపించారు. అలాగే శాలువా కప్పి సత్కరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఇన్‌చార్జ్ కోరాడ రాజబాబు, భీమిలి ఏఎంసీ మాజీ చైర్మన్ గొరైపాటి పెద ఎర్నినాయుడు, మండల మాజీ ఎంపీపీ సాగి కృష్ణమూర్తిరాజు, గంధవరం ఎంపీటీసీ రమణరాజు. మద్ది పాల సొసైటీ మాజీ డైరెక్టర్ బుగత ప్రకాష్, కనకల ప్రకాష్, మొకర సన్నిబాబు, తాలాడ పైడిరాజు, ఎన్నింటి నరసింగరావు. మద్ది, పద్మనాభం, కృష్ణాపురం, అనంతవరం, గండవరం, బాందేవుపురం తదితర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని నగేశ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

సింహాచలంలో పుట్టల వద్ద కోలాహలంగా పూజలు


పుట్టలో పాలు పోస్తున్న కార్పొరేటర్ పివి, కర్రి అప్పలస్వామి

సింహాచలం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నాగులచవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మహా విశాఖ 98వ వార్డు పరిధిలోని పలువురు భక్తులు నాగేంద్రుడికి భక్తిప్రపత్తులతో నీరాజనాలిచ్చారు. సింహగిరి ఘాట్‌రోడ్డు, ప్రియాగార్డెన్స్, విజినిగిరిపాలెం రోడ్డుప్రాంతాల్లోని పుట్టలను వెతుక్కుంటూ వెళ్లి వాటి వద్ద రంగవల్లులు వేసి పసుపు కుంకుమలతో పువ్వులతో పూజలు చేసి దీపధూపాలను వెలిగించి తాటి టెంకలు, చలిమిడి, నువ్వుల పప్పు చిమ్మిలి, వడపప్పు, పానకం వంటి ప్రసాదాలను నివేదించారు. అలాగే పుట్టవద్ద పిల్లాపాపలతో కలసి టపాసులు పేల్చుతూ ఆనందంగా గడిపారు.

పద్మనాభంలో పుట్టల వద్ద భక్తుల సందడి

పద్మనాభం రూరల్, నవంబరు (ఆంధ్రజ్యోతి) : నాగుల చవతి పండగను ప్రజలు మంగళవారం ఉదయం అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వేకువ జామునే కుటుంబ సమేతంగా సమీపంలో ఉన్న పుట్టల వద్దకు వెళ్లి నాగదేవతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతవరం గ్రామంలో భీమిలి ఏఎంసీ మాజీ చైర్మన్ గొరైపాటి పెద ఎర్రినాయుడు కుటుంబ సభ్యులతో కలసి పుట్ట వద్ద పూజలు నిర్వహించారు. పుట్టల వద్ద పిల్లలు బాణసంచా కాల్చి సందడి చేశారు.

వన్‌టౌన్‌లో చాక్లెట్ సీఐ


దేముడు బాబు

జగదాంబ కూడలి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): 'పోలీసులూ ప్రజల్లో భాగమే.. ప్రజలూ పోలీసులే' అంటూ ఆ శాఖ ఉన్నతాధికారులు కలుపుగోలుమాటలు చెప్పినా పోలీసు స్టేషన్ మెట్లెక్కగానే చాలామంది ఇప్పటికీ భయం వ్యక్తపరుస్తారు. బెరుకు పోగొట్టి, ఆత్మీయతను పెంచడానికి వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ దేముడు బాబు చాక్లెట్‌ను ఎంచుకున్నారు. కొత్త సంప్రదాయానికి తెరతీసిన ఆయన ఛాంబరుకు వెళ్లే వారి చేతిలో తొలుత చాక్లెట్ పెట్టి పలకరిస్తారు. కేసుల పనిపై వచ్చేవారికి పోలీస్ స్టేషన్, పోలీసుల పట్ల సదభిప్రాయం కలిగించాలనేది తన ఉద్దేశమని సీఐ దేముడు తెలిపారు. ఇటీవల బాధ్యతలు స్వీకరించిన వెంటనే స్నేహ పూర్వక సేవలకు పోలీస్ స్టేషన్‌లో పరిస్థితులు కనిపించేలా అడుగులు వేశారు. ఈ విషయమై ఆయనను ఆంధ్రజ్యోతి ప్రశ్నించగా ప్రజల్లో భయం పోగొట్టాలన్నదే తన ప్రయత్నమన్నారు. నేరస్థులను వదిలేది లేదని, రాజకీయ సిఫార్సులకు తలొగ్గనని స్పష్టం చేశారు. బాధితులు భయపడకుండా పోలీసులతో స్నేహపూర్వకంగా మెలిగేలా చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. తాను ఉద్యోగ జీవితం ప్రారంభించిన దగ్గర నుంచి ఇదే పంథా అనుసరిస్తున్నట్లు చెప్పారు. బాధితులకు న్యాయం చేసేందుకు అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. వన్‌టౌన్‌లాంటి మాస్ క్రిమినల్ రికార్డులున్న పోలీస్ స్టేషన్‌లో చాక్లెట్ సీఐ ప్రయత్నం ఏమేరకు ఫలితమిస్తుందన్నది చూడాలి.

కనకమహాలక్ష్మికి కుంకుమ పూజలు

పూర్ణామార్కెట్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): వన్‌టౌన్ శ్రీకనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో మంగళవారం అష్టదళ పద్మారాధన సేవలు నిర్వహించారు. మూలవిరాట్‌ను 108 స్వర్ణ పుష్పాలతో అలంకరించి పూజలు చేశారు. అనంతరం కనకమహాలక్ష్మికి దేవాలయం ఈవో కె.శోభారాణి కుంకుమ పూజ చేశారు. అనంతరం భక్తులు దర్శనాలు చేసుకున్నారు.

డాబాగార్డెన్స్‌లో గాఢాంధకారం

డాబాగార్డెన్స్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ పరిధి 31వ వార్డు డాబాగార్డెన్స్‌లోని పలు ప్రాంతాల్లో గాఢాంధకారం నెలకొంది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతాలతో పాటు రాకపోకలు సాగించే డాబాగార్డెన్స్ డ్వాక్రాబజార్, శారదాస్ట్రీట్, రంగాస్ట్రీట్, లలితాకాలనీ ప్రాంతాల్లో కొన్నిచోట్ల వెలుగులు విరబూస్తే, .మరికొన్నిచోట్ల పూర్తిగా వెలగడం లేదు. దీంతో ఆయా ప్రాంతాల మీదుగా రాకపోకలు సాగించే వాహనదారులు, పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డ్వాక్రాబజార్ వద్ద మలుపు తిరిగే సమయంలో చీకటి ఉండటంతో అటుగా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. దీంతో వాహనదారులు అసహనం వ్యక్తం చేశారు. డాబాగార్డెన్స్ నుంచి సుధా నర్సింగ్ హోమ్‌కు వెళ్లే ప్రధాన రహదారిలోని మూడు విద్యుత్ దీపాలు వెలగకపోవడంతో డౌన్ రోడ్డుగా వచ్చే పాదచారులు, వాహనదారులు జారి పడిపోతున్నారు. కొన్నిచోట్ల దీపాలు వెలగకపోవడంతో మందుబాబులకు అడ్డాగా మారుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే వీటికి కారణమని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పూర్తి స్థాయిలో దీపాలు వెలిగేలా చూడాలని, దీంతో ప్రమాదాల నివారణతో పాటు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్టవేసే అవకాశం ఉంటుందని పలువురు ప్రజలు కోరుతున్నారు.


లలితాకాలనీలో వెలగని విద్యుత్ దీపాలు

ట్రాఫిక్ సమస్యపై ఉమ్మడి కార్యాచరణ

» వివిధ విభాగాల అధికారులతో జీవీఎంసీ కమిషనర్, సీపీ సమీక్ష

» సమస్యలు వివరించిన పోలీసు కమిషనర్ » పరిష్కారానికి ప్రత్యేక చర్యలు చేపడతామన్న గ్రేటర్ కమిషనర్

వెంకోజీపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : నగరంలో ట్రాఫిక్‌కు సంబంధించిన పలు సమస్యలను పరిష్కరించుటకు జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్‌కుమార్, నగర పోలీసు కమిషనర్ శంకబ్రత బాగ్చి పలు విభాగాల అధికారులతో జీవీఎంసీ సమావేశంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాలు, కూడళ్లలో కలుగుతున్న ట్రాఫిక్‌నకు సంబంధించి సీసీ కెమెరాలు, వీధిలైట్లు, ట్రాఫిక్ సిగ్నల్, జంక్షన్ లైట్లు, జాతీయ రహదారిపై లైట్లు, కాంతివంతం లేని లైట్లు, గుర్తించిన చీకటి ప్రదేశాలు, కొత్తగా ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటు రోడ్ల మరమ్మతులు తదితర సమస్యల పరిష్కారానికి జీవీఎంసీ సహకారం అవసరం అన్నారు. నగరంలో హత్యలు, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి తాగే బృందాలు వంటి వాటిని నియంత్రణకు పటిష్ఠ చర్యలు అవసరమన్నారు. రోడ్డు ఆక్రమణలు ఎక్కువగా ఉండడం కూడా ట్రాఫిక్‌కు ఇబ్బందిగా మారుతోందన్నారు.

అనంతరం జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్ స్పందిస్తూ నగరంలో 1.18 లక్షలకు పైగా వీధి దీపాలు వివిధ జంక్షన్లలో ఉన్నాయన్నారు. పని చేయని వాటిని మరమ్మతులు చేపడుతున్నామని, చీకటి ప్రాంతాలను గుర్తించి అక్కడ కొత్త లైట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కాంతివంతమైన లైట్లను ఏర్పాటు చేయాలని ఇప్పటికే అధికారులకు , సంబంధిత ఏజెన్సీలకు ఆదేశించినట్టు చెప్పారు. అలాగే సీసీ కెమెరాలను, పెడస్ట్రీయన్ క్రాసింగ్ సిగ్నల్స్‌లను పునరుద్ధరిస్తున్నామని, ప్రజా అవగాహన కోసం జీబ్రా లైన్స్‌ను, పబ్లిక్ అడ్రస్సింగ్ సిస్టమ్‌లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముఖ్యంగా రోడ్లు, ఫుట్‌పాత్ ఆక్రమణలకు సంబంధించి పోలీసు వారు సహకరించాలని, ఈ విషయమై పోలీసు, జీవీఎంసీ సంయుక్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి పలు కూడళ్లలో ట్రాఫిక్ ఐలాండ్‌లను ఏర్పాటు పరిశీలనలో ఉందన్నారు. డిసెంబరు ఆఖరి నాటికి పలు సమస్యలను పరిష్కరిస్తామన్నారు. సమావేశంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి.శివప్రసాద్‌రాజు, పర్యవేక్షక ఇంజనీర్లు పీవీవీ సత్యనారాయణరాజు, సంపత్‌కుమార్, కార్యనిర్వాహక ఇంజనీర్ శ్రీధర్, స్మార్ట్ సిటీ అధికారులు, కంట్రోల్ రూమ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ హుస్సేన్, ఈస్ట్-2 ట్రాఫిక్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ అమ్మి నాయుడు పాల్గొన్నారు.


సమీక్షలో పాల్గొన్న పోలీసు, జీవీఎంసీ అధికారులు

బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉదారత

మహారాణిపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): కేజీహెచ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగానికి రూ.20 లక్షల విలువైన ఎండో స్కోపి వైద్య పరికరాన్ని బ్యాంక్ ఆఫ్ ఇండియా సమకూర్చింది. మంగళవారం బ్యాంక్ జోనల్ మేనేజర్ కె.శ్రీనివాస్, ఇతర అధికారులు ఎండోస్కోపి పరికరాన్ని కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్ సమక్షంలో ఈ విభాగానికి అందించారు. దీని ద్వారా రోగి అంతర్భాగాలను పరిశీలించి వ్యాధి నిర్ధారణ చేయవచ్చు. విలువైన పరికరాన్ని సమకూర్చిన బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులకు సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద్ కృతజ్ఞతలు తెలిపారు. బ్యాంక్ అధికారులు ఎస్ సీతారామ్, జి.నాగేశ్వరరావు, డాక్టర్ గిరినాథ్, డాక్టర్ వంశీయాదవ్, డాక్టర్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.


కేజీహెచ్‌కు సమకూర్చిన ఎండోస్కోపి పరికరంతో బ్యాంక్ అధికారులు

'పోర్టు ఆసుపత్రి నిర్ణయం ఉపసంహరించుకోవాలి'

అక్కయ్యపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పోర్టు ఆసుపత్రిని ప్రైవేటు అజమాయిషీలో ఉంచాలనే యోచన విరమించుకోవాలని పోర్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆసుపత్రి ఎదుట నిర్వహిస్తున్న నిరాహార దీక్షలు మంగళవారానికి 36వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల తరబడి 40 వేల మందికి సేవలందిస్తున్న ఆసుపత్రిని ప్రైవేటుకు ఇవ్వడాన్ని పోర్టులో ఉన్న యూనియన్లు వ్యతిరేకించినా కేంద్ర ప్రభుత్వం, పోర్టు యాజమాన్యం ఈ నెల 8న టెండరు ఓపెన్ చేయడానికి సిద్ధమవుతున్నట్లు చెప్పారు.

ఇన్‌చార్జుల ఏలుబడిలో అటవీ శాఖ

... 3వ పేజీ తరువాయి

బాధ్యతలను శ్రీకాకుళం నుంచి డీఎఫ్‌వో పర్యవేక్షించడం కష్టం. అందువల్ల ప్రభుత్వం తక్షణమే విశాఖ డీఎఫ్‌వోగా రెగ్యులర్ కేడర్ ఐఎఫ్ఎస్ అధికారిని నియమించాలన్నారు. ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాల క్యూరేటర్‌గా పనిచేసిన నందినీ సలారియా బదిలీపై వెళ్లడంతో అక్కడ అసిస్టెంట్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టుగా ఉన్న మంగమ్మకు ఆ బాధ్యతలు అప్పగించారు. జూలో నిత్యం పని ఉంటుంది. జంతువుల సంరక్షణ, సందర్శకులకు వసతి, వారి నుంచి జంతువులకు ఇబ్బంది లేకుండా చూడాల్సి ఉంటుంది. ఇంకా ఉత్తరాంధ్ర జిల్లాల స్క్వాడ్ డీఎఫ్‌వో సోమసుందరం రాయలసీమకు బదిలీ కావడంతో ఆ పోస్టు కూడా మంగమ్మకు అదనంగా అప్పగించారు. ఇచ్ఛాపురం నుంచి పాయకరావుపేట వరకు కలప రవాణా, అటవీ ఉత్పత్తుల రవాణాను నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలి. ప్రధానంగా పాడేరు ప్రాంతం నుంచి అటవీ సంపద తరలింపుపై నిఘా పెట్టాలి. సిరిచందనం, ఎర్ర చందనం చెట్లు కటింగ్‌కు స్క్వాడ్ డీఎఫ్‌వో మాత్రమే అనుమతి ఇవ్వాలి. స్క్వాడ్ డీఎఫ్‌వోగా బాధ్యతలు నిర్వహిస్తే...జూలో పనులు పెండింగ్‌లో ఉండిపోతాయి. అందువల్ల జూ క్యూరేటర్ పోస్టును కూడా ప్రభుత్వం తక్షణం భర్తీ చేయాల్సి ఉంది.

వీఎంఆర్‌డీఏకు నిధుల కొరత

... 3వ పేజీ తరువాయి

వస్తున్నాయి. ఇంకా రూ.105.24 కోట్లు రావలసి ఉంది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన రాజశేఖర్‌రెడ్డి తనయుడు జగన్మోహన్‌రెడ్డి కూడా వీఎంఆర్‌డీఏ నిధులపై కన్నేశారు. జగనన్న కాలనీలకు మౌలిక వసతులు కల్పించే బాధ్యత అప్పగించారు. బ్యాంకుల్లో మిగిలిన డిపాజిట్లన్నీ తీయించేసి, రూ.450 కోట్లు ఖర్చు పెట్టించారు. ఈ నిధులు కూడా వెనక్కి వచ్చే సూచనలు కనిపించకపోవడంతో అధికారులు మేల్కొన్నారు. ఆ మొత్తానికి సమాన విలువ కలిగిన భూములు ఇవ్వాలని ప్రభుత్వానికి లేఖ రాసి కేటాయింపజేసుకున్నారు. అయితే వైసీపీ ప్రభుత్వం వీఎంఆర్‌డీఏపై అదనంగా మరికొన్ని భారాలు మోపింది. అవన్నీ లెక్క గడితే రూ.435.68 కోట్లుగా రావలసి ఉందని తేలింది.

ఇటీవల విశాఖపట్నం వచ్చిన పురపాలక శాఖ మంత్రి నారాయణకు అధికారులు ఈ వివరాలు సమర్పించి, తమకు ఆ మొత్తం ఇప్పించాలని అభ్యర్థించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నిధులకు కటకటలాడుతున్నందున వీలు చూసుకొని ఇస్తామని ఆయన హామీ ఇచ్చారు.

పదోన్నతులపై గందరగోళం

... 3వ పేజీ తరువాయి

జాబితా ఈనెల 4న విడుదల చేయాలి. అయితే రెండు హెచ్‌ఎం పోస్టుల కోసం ఇద్దరు సీనియర్ల పేర్లను ఖరారు చేసి మంగళవారం సర్టిఫికెట్లు పరిశీలించారు. బుధవారం పదోన్నతుల కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్స్ ఇవ్వనున్నారు. స్కూల్ అసిస్టెంట్ కేటగిరీలో తెలుగు ఏడు, ఫిజికల్ సైన్స్ ఐదు, గణితం, సోషల్, ఒరియా, పీడీ ఖాళీలు ఒక్కొక్కటి ఉన్నాయని ఉపాధ్యాయులు చెబుతున్నారు. ప్రాథమిక పాఠశాలల హెచ్‌ఎం పోస్టులు 5 ఉన్నట్టు అంచనా వేస్తున్నారు. ఉన్న ఖాళీలకు సీనియారిటీ జాబితా విడుదల చేసి ఈనెల 8న కౌన్సెలింగ్ నిర్వహించాల్సి ఉన్నా సీనియారిటీ జాబితానే విడుదల కాలేదు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పూజలు


పంచనాగేంద్రుడి పుట్ట వద్ద మొక్కు తీర్చుకుంటున్న నగరవాసులు


మేరీమాత ఆలయానికి చేరుకున్న భక్తులు


నక్కవానిపాలెం ఉమానీలకంఠునికి పూజలు

జగదాంబ కూడలి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): నాగుల చవితి పర్వదినం సందర్భంగా జగదాంబ థియేటర్ వద్ద ఎల్లగుడి పోతురాజు పుట్టకు మంగళవారం భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పుట్టలో పాలు పోసిన వారికి మేలు జరుగుతుందని భక్తుల నమ్మకం. ఈ నేపథ్యంలో నగరంలోని పలు ప్రాంతాల నుంచి కుటుంబాలతో పుట్ట వద్దకు చేరుకున్నారు. ఉదయం 6 గంటల నుంచే పుట్టలో పాలు పోసేందుకు క్యూ కట్టారు. పుట్ట వద్ద నుంచి ఎల్లగుడి మార్గం వరకు జనం బారులు తీరారు. నగరంలో ఎంతో ప్రసిద్ధి చెందిన పురాతన పుట్ట కావడంతో భక్తులు అత్యధిక శాతం ఎల్లమ్మగుడి పోతురాజు పుట్టలోనే పాలు పోసి మొక్కులు చెల్లించుకునేందుకు ఇష్టపడతారు వేదపండితుల సూచన మేరకు మంచి ముహూర్తంలోనే పుట్టలో పాలు పోయాలన్న ఉద్దేశంతో కుటుంబాలతో గుంపులుగా తరలివచ్చారు.

పోతురాజు పుట్టను దర్శించిన ఎంపీ

ఎల్లమ్మతోట (జగదాంబ జంక్షన్) వద్ద పోతురాజు పుట్టను విశాఖ ఎంపీ శ్రీభరత్ సందర్శించారు. టీడీపీ దక్షిణ ఇన్‌చార్జ్ సీతంరాజు సుధాకర్, పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి, సీనియర్ నాయకులతో కలసి ఎంపీ ఎల్లమ్మ గుడి వద్ద అమ్మవారికి ప్రత్యేకంగా పూజలు చేశారు. అనంతరం పోతురాజు పుట్ట వద్ద పంచ నాగేంద్రుడ్ని దర్శించారు. విశాఖ చరిత్రలో తొలిసారి ఒక ప్రజాప్రతినిధి ఎల్లమ్మ తల్లి పోతురాజు పుట్టను దర్శించడం విశేషంగా స్థానికులు సంతోషపడుతున్నారు. అక్కడ భక్తులు ఎంపీతో సెల్ఫీలు తీసుకునేందుకు ఉత్సాహం చూపారు.

సీతమ్మధార: విశాఖ ఉత్తర నియోజకవర్గం పరిధి 24వ వార్డు నక్కవానిపాలెంలో ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో నాగుల చవితి పూజలను భక్తి శ్రద్ధలతో చేశారు. ఆలయానికి ఉదయం నుంచి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి నాగేంద్రుడు, నాగదేవతలకు పాలతో అభిషేకాలు నిర్వహించారు. రావిచెట్టు, వేపచెట్టు చుట్టూ ఉన్న నాగదేవతలను పూజిస్తూ ప్రదక్షిణ చేశారు.

అక్కయ్యపాలెం: నాగుల చవితి వేడుకలను భక్తులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లోని పుట్టల్లో పాలు, గుడ్లు, తాటి గుజురు, నాగ ప్రతిమలు, నువ్వు చిమ్మిడి, నాగల తువ్వాలు పెట్టి వారి భక్తిని చాటుకున్నారు. అలాగే రైల్వే ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న షిర్డీ సాయి ధ్యానమందిరం ఆవరణలో వేంచేసిన నాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి భక్తులు స్వహస్తాలతో పంచామృతాభిషేకాలు, విశేష అభిషేకాలు, పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు నూకల శేషగిరిరావు, సభ్యుడు త్రిపురాన రాంబాబు పాల్గొన్నారు.

కంచరపాలెం: కంచరపాలెం పరిసర ప్రాంతాల్లో ప్రజలు పుట్టలో పాలు పోసి నాగేంద్రుడికి మొక్కులు తీర్చుకున్నారు. స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, తాటిచెట్లపాలెం రైల్వే క్వార్టర్స్ ప్రాంతాలకు ప్రజలు తండోపతండాలుగా వెళ్లి చవితి వేడుకల్లో పాల్గొన్నారు. పుట్టల వద్ద పూజలు నిర్వహించి నాగదేవతను ఆరాధించారు. జనాభాకు తగ్గట్టు పుట్టలు దొరక్క చాలా మంది జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న గ్రీన్‌బెల్ట్‌లో పూజలు చేశారు.

కన్నెమరియ గుడికి నాగుల చవితి శోభ

జ్ఞానాపురం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి) : భారతీయతకు మూలం భిన్నత్వంలో ఏకత్వం. ఏళ్లతరబడి అది మన సంస్కృతిలో జీర్ణించుకుపోయింది. కుల, మత విభేదాలు వెర్రితలలు వేసే ఘర్షణలు అక్కడ లేవు. ఆచారం, అనాచారం అనుంట వంటి విభజన రేఖలు అక్కడ భూతద్దం పెట్టినా కనిపించవు. ఇదంతా ఆధునిక నాగరిక సమాజానికి దూరంగా ఎక్కడో అడవుల్లోనో, ఏ కొండ కోనల్లోనో అనుకుంటే తప్పులో కాలేసినట్టే. శరవేగంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న విశాఖ మహానగరంలోనే. అన్యమత ప్రచారం అంటూ బురద జల్లడాలు పెచ్చుమీరుతున్న ఈ రోజుల్లోనూ పాత పోస్టాఫీసు పరిసర వీధుల్లో మతసామరస్యం చెక్కు చెదరలేదు. రమారమి 500 ఏళ్లుగా బంగాళాఖాతం అలల తీవ్రత నుంచి నగరాన్ని కాపాడే ఒడ్డు రాస్ హిల్స్‌పై ఉన్న కన్నె మరియమ్మ కొండ చుట్టూ మంగళవారం నాగుల చవితి శోభ సంతరించుకుంది. నిజానికి పునీత మరియమ్మ కొండపై ప్రసిద్ధ రోమన్ కేథలిక్ ఆలయం ఉంది. ఏటా డిసెంబరు 8న అక్కడ జరిగే పండగను క్రైస్తవులే కాదు.. అన్ని మతాల వారూ జరుపుకొంటారు. పెయిందొరపేట, అంబుసరంగ్ వీధి, బురుజుపేట, లక్ష్మీటాకీస్ ఏరియా వాసులే కాక, నగరం నలు చెరగుల నుంచి పలు కుటుంబాల వారు ఈ కొండకు వచ్చి నాగుల చవితి పండగ, బాణసంచాతో అట్టహాసంగా జరుపుకున్నారు. పూజ అనంతరం కొండపైకి వెళ్లి ఆలయంలో ప్రార్థనలు చేశారు.

ఎక్సైజ్‌లో వసూల్ రాజాలు

... 3వ పేజీ తరువాయి

మామూళ్ల కోసం ఇండెంట్ పెడుతున్నారు. ఎక్సైజ్ మంత్రితోపాటు ఇతర మంత్రులు ఇటీవల జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు చాలా ఖర్చయ్యిందని, ఆ మొత్తాన్ని ఎక్సైజ్ శాఖ భరించాల్సి ఉంటుంది కాబట్టి వ్యాపారులు తలాకొంత సర్దుబాటు చేయక తప్పదని సిబ్బంది చెబుతున్నట్టు తెలిసింది. అయితే అధికారుల ఆదేశాలతోనే సిబ్బంది నెలవారీ మామూళ్లు అడుగుతున్నారని వ్యాపారులు అభిప్రాయపడుతున్నారు. మామూళ్లు ఇవ్వడం గతం నుంచి వస్తున్నప్పటికీ ప్రస్తుతం పరిస్థితి గతానికి భిన్నంగా ఉందంటున్నారు. భవనాల సమస్య, స్థానికుల అభ్యంతరాలు, రాజకీయంగా ఎదురవుతున్న అవాంతరాల మధ్య ఇప్పటికీ దుకాణాలను పూర్తి స్థాయిలో ఏర్పాటుచేసుకోలేదని వాపోతున్నారు. మరోవైపు ప్రభుత్వం తమకు ఇస్తామని ప్రకటించిన 20 శాతం మార్జిన్ కూడా రావడం లేదని, దీనిపై అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేశామని చెబుతున్నారు. ఇలాంటి తరుణంలో నెలవారీ మామూళ్లు ఇవ్వడం వీలుకాదని కొంతమంది వ్యాపారులు చెబుతుండగా, మరికొందరు మాత్రం కొద్దిరోజులు ఆగండంటూ దాటవేస్తున్నట్టు తెలిసింది. నెలవారీ మామూళ్ల గురించి జిల్లా ఎక్సైజ్ ఉన్నతాధికారి వద్ద ప్రస్తావించగా అవన్నీ పుకార్లేనని కొట్టిపారేశారు. తమ శాఖ నుంచి ఎవరూ మామూళ్లు అడగడం లేదని, అలా ఎవరైనా అడిగినట్టయితే తమ దృష్టికి తీసుకొస్తే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. కొంతమంది వ్యాపారులు కావాలనే అధికారులను ఇరకాటంలో పెట్టేందుకు ఇలాంటి ప్రచారం చేస్తుండవచ్చునని అభిప్రాయపడ్డారు.

7,777

... 3వ పేజీ తరువాయి

అభ్యంతరాలు స్వీకరిస్తారు. అదే సమయంలో కొత్తగా ఓటరుగా నమోదుకు అవకాశం ఉందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్, విశాఖ డీఆర్వో బీహెచ్ భవానీశంకర్ పేర్కొన్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ఉత్తరాంధ్ర జిల్లాల్లో ప్రభుత్వ, ప్రైవేటు టీచర్లు కలిపి 19,593 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 2019లో ఉమ్మడి విశాఖ జిల్లాలో 9,694 మంది ఓటర్లు ఉన్నారు. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాల్లో 10,899 మంది ఓటర్లు ఉన్నారు.

సునామీ జాగ్రత్తలపై జబ్బరుతోటలో మాక్ డ్రిల్


మాక్ డ్రిల్‌లో పాల్గొన్న బృందం

మహారాణిపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): సునామీ వచ్చే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై జిల్లా అధికారులు మంగళవారం మాక్ డ్రిల్ నిర్వహించారు. మహారాణిపేట పరిధిలోని జబ్బరుతోట ప్రాంతంలో మాక్‌డ్రిల్ నిర్వహించి, తీసుకోవలసిన చర్యలు, అనుసరించవలసిన విధానాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో మహారాణిపేట తహసీల్దార్ మండల విభాగం ఆధ్వర్యంలో ఏపీఎస్‌డీఆర్ఎఫ్, పోలీసు, పంచాయతీ రాజ్, విపత్తు ప్రతిస్పందన అగ్నిమాపక సేవల విభాగం, జీవీఎంసీ విభాగాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

అధిక చెమటతో ముప్పు

మహారాణిపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుత వాతావరణంలో అధిక చెమటతో డిహైడ్రేషన్ ముప్పు తప్పదని రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ నాగరాజన్ రామసుబ్రమణ్యం తెలిపారు, మంగళవారం పందిమెట్ట జంక్షన్ రోడ్డులోని ఒక సమావేశమందిరంలో 'ప్రస్తుత వాతావరణ పరిస్థితులు.. మానవ శరీరంలో డిహైడ్రేషన్' తదితర అంశాలపై వైద్య విద్య అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుతుపవనాల కారణంగా వస్తున్న వర్షాలతో వేడి నుంచి ఉపశమనం కలిగి ఉండవచ్చు.. కాని అధిక తేమను ప్రజలు అనుభవిస్తున్నారని తెలిపారు, వర్షాకాలం సీజన్‌లోనూ హీట్ స్ట్రోక్ సంబంధిత అనారోగ్యాలను కలిగిస్తుందని తెలిపారు. దశాబ్ద కాలంగా రాష్ట్రంలో వేడి కారణంగా శరీరంలో అధిక చెమట ఎలక్ట్రోలైట్‌లు అవసరమైన ద్రవాలను కోల్పోయి డిహైడ్రేషన్‌కు గురవుతున్నారని దీనితో అనేక మంది ప్రాణాలు కోల్పోయే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు వర్షాకాలంలో చెమట పట్టడం ద్వారా శరీరం నుంచి అధిక మొత్తంలో నీరు ఎలక్ట్రోలేట్లు కోల్పోతామని ఇది అతిసార పరిస్థితులకు దారి తీస్తుందని, అందువల్ల ప్రపంచ ఆరోగ్య సంస్థ ఓ ఆర్ ఎస్ ద్రావణాల ద్వారా శక్తిని త్వరగా కోలుకోనే విధంగా సమస్యను పరిష్కరించి కాపాడతాయని తెలిపారు, ఈ సమావేశంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పీడీఎఫ్ అభ్యర్థిగా కోరెడ్ల విజయగౌరి

డాబాగార్డెన్స్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి, యూటీఎఫ్, వివిధ సంఘాలు బలపరిచిన కోరెడ్ల విజయగౌరిని గెలిపించాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. మంగళవారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. విజయగౌరి విజయానికి సమష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు. ఉద్యోగ, అధ్యాపక, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ గొంతుకగా ఉన్న విజయగౌరి గెలుపు అవసరమన్నారు. ఉత్తరాంధ్రలో గిరిజన యూనివర్సిటీని స్థాపించాలంటే, ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలంటే కచ్చితంగా శాసన మండలిలో ఆమె ఉండాలన్నారు. ప్రభుత్వ రంగాన్ని బతికించుకోవాలంటే ప్రజాతంత్ర హక్కులను, ప్రజల హక్కులను కాపాడుకోవాలంటే పీడీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థులు గెలవాలని కోరారు. ఈ సమావేశంలో ద్రవిడ యూనివర్సిటీ మాజీ వీసీ కె.ఎస్.చలం, మాజీ ఎమ్మెల్సీ ఎం.ఎ స్.శర్మ, ఉత్తరాంధ్ర అభివృద్ధి వేదిక కన్వీనర్ అజయ్‌శర్మ, యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఎస్.మురళీమోహన్‌రావు, ఆర్.మోహనరావు, ఎస్.కిషోర్‌కుమార్, వి.శ్రీలక్ష్మి, డి.రాము, సీహెచ్ రవీంద్ర, ఎస్.ఎస్.నాగమణి, యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దాసరి నాగేశ్వరరావు, టి.ఆర్.అంబేడ్కర్, చిన్నబాయి, రమేష్‌చంద్ర, ఈశ్వరరావు, రమేష్, భాస్కర్, బాబురావు, శ్రీరామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.


ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ అభ్యర్థి కోరెడ్ల విజయకు మద్దతుగా సంఘీభావం ప్రకటిస్తున్న వక్తలు

రెడ్డి మాస్టారు ఇకలేరు

... 3వ పేజీ తరువాయి

జనవరిలో జరిగిన ఎన్నికల్లో మాడుగుల టికెట్‌ను పార్టీ అధిష్ఠానం అల్లు భానుమతికి కేటాయించింది. రెడ్డి సత్యనారాయణ ఆమెకు డమ్మీగా నామినేషన్ వేశారు. పరిశీలనలో భానుమతి నామినేషన్ తిరస్కరణకు గురైంది. దీంతో డమ్మీగా నామినేషన్ వేసిన రెడ్డి సత్యనారాయణ టీడీపీ అధికారిక అభ్యర్థి అయ్యారు. కాంగ్రెస్ అభ్యర్థి బొడ్డు సూర్యనారాయణపై 16,882 ఓట్ల మెజారిటీతో గెలుపొంది తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు. 1985 మధ్యంతర ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కురచా రామునాయుడుపై 28,421 ఓట్లు, 1989 ఎన్నికల్లోనూ అతనిపైనే 10,084 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 1994 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కిలపర్తి సూరిఅప్పారావుపై 27,091 ఓట్లు, 1999 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి దొండా కన్నబాబుపై 5,831 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కరణం ధర్మశ్రీ చేతిలో ఓడిపోయారు. తరువాత ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయలేదు. ఉమ్మడి విశాఖ జిల్లాలో వరుసగా ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఏకైక వ్యక్తిగా రెడ్డి సత్యనారాయణ రికార్డు సృష్టించారు.

ఎన్టీఆర్‌తో అనుబంధం

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావుతో రెడ్డి సత్యనారాయణకు ప్రత్యేక అనుబంధం ఉంది. పార్టీ కార్యక్రమాల్లోగానీ, ఇతరచోట్లగానీ ఎంతమంది ఉన్నాసరే సత్యనారాయణ కనిపిస్తే...రెడ్డి మాస్టారు...రండి బ్రదర్ అంటూ ఆప్యాయంగా పిలిచేవారు. తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యునిగా నియమించిన తరువాత, వేంకటేశ్వరస్వామికి బంగారు కిరీటం చేయించే బృహత్తర బాధ్యతను ఎన్టీఆర్ అప్పగించడం తాను చేసుకున్న పుణ్యమని ఆయన తరచూ అనేవారు.

నేడు పెదగోగాడలో అంత్యక్రియలు

మాజీ మంత్రి రెడ్డి సత్యనారాయణ అంత్యక్రియలు బుధవారం పెదగోగాడలో నిర్వహించడానికి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యే, మాజీ మంత్రి కావడంతో అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహిస్తారు.ఆయన మృతికి ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు, ఉపాధ్యాయ, ప్రజా సంఘాల నేతలు, వివిధ రంగాల ప్రముఖులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు



వేపగుంట బస్టాపులో పనిచేయని డిస్ప్లే బోర్డు

ఆర్టీసీ బస్టాపులో మూలకు చేరిన డిస్ప్లే బోర్డులు

వేపగుంట నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): నగరంలోని బస్ రాకపోకల సమయాలను ఎప్పటికప్పుడు ప్రయాణికులకు తెలియజేసే డిస్ప్లే బోర్డులు మూలకు చేరాయి. ఆయా డిస్ప్లే బోర్డుల ద్వారా ప్రయాణికుని ఏ సమయానికి ఏ బస్సు వస్తుంది, ఏఏ ప్రాంతాలకు వెళ్లే బస్సులు ఇక్కడ ఆగుతాయనే సమాచారం ఈ బోర్డుల ద్వారా ప్రయాణికులకు సులభంగా ఉండేది. ఈ బోర్డుల నిర్వహణ బాధ్యతను ఓ ప్రైవేటు సంస్థకు ఆర్టీసీ యాజమాన్యం అప్పగించింది. అయితే ఆ కాంట్రాక్టు ముగిసి నాలుగేళ్లు పైనే గడిచింది. గత వైసీపీ వీటి నిర్వహణ గురించి పట్టించుకోకపోవడంతో ఈ బోర్డులు మూలకు చేరాయి.

దీంతో వీటికి ఉన్న విద్యుత్ సరఫరాను కూడా నిలిపివేయడంతో ప్రస్తుతం ఇవి దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. కాగా బస్టాపులలో ఆయా డిస్ప్లే బోర్డులను పలువురు తస్కరించనినట్టు సమాచారం. ఈ విధంగా ఎన్ఏడీ నుంచి పెందుర్తి వరకు సుమారు నలభైకు పైగా డిస్ప్లే బోర్డులు పనిచేయడం లేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినందున ఆర్టీసీ అధికారులు తగిన చర్యలు చేపట్టి సంబంధిత కాంట్రాక్టు పునరుద్ధరణ జరిగేలా చేస్తే ప్రయాణికులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని స్థానికులు కోరుతున్నారు.

పేద కుటుంబానికి చేయూత

పెదగంట్యాడ, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): జీవీఎంసీ 75వ వార్డు పరిధి సీతానగరంలోని నిరుపేద కుటుంబానికి టీడీపీ నాయకులు నిత్యావసర సరకులతో పాటు నగదు సాయం అందజేశారు. జి ఈశ్వరరావు, పద్మ దంపతులు ఇద్దరు కుమార్తెలతో కలిసి సీతానగరంలో అద్దె ఇంట్లో ఉంటున్నారు. కాగా ఈశ్వరరావు కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కేజీహెచ్‌లో చికిత్సలు చేయించుకుంటున్నారు. ఇంటికి పెద్దదిక్కైన ఈశ్వరరావు అనారోగ్యంతో ఉండడంతో ఆ కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతుంది. వారి పరిస్థితిని గమనించిన ఎన్టీఆర్ సెంటర్ ఆటో యూనియన్, టీడీపీ స్థానిక నాయకులు మంగళవారం నెలకు సరిపడా నిత్యావసర సరకులతో పాటు ఐదు వేల రూపాయలను అందజేశారు. కార్యక్రమంలో నాయకులు కాదా బాలకృష్ణ, నమ్మి అప్పారావు, ఆటో స్టాండ్ యూనియన్ అధ్యక్షుడు మొల్లి రమణ, తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

● **క :** జగదాంబ, శ్రీరామ, ఊర్వశి (కంచరపాలెం), సౌజన్య (గోపాలపట్నం), మోహిని (గాజువాక), గణేష్ (తగరపువలస)

● **లక్కీ భాస్కర్:** మెలోడి, శరత్,కామేశ్వరి, శ్రీలక్ష్మీనరసింహ-1 (104 ఏరియా), సుకన్య (గోపాలపట్నం), లక్ష్మీకాంత్ (గాజువాక), అన్నపూర్ణ (కూర్మన్నపాలెం), శ్రీరాములమ్మ (తగరపువలస)

● **అమరన్ :** శ్రీవెంకటేశ్వర, శ్రీకన్య, శ్రీలక్ష్మీనరసింహ-2 (104 ఏరియా), నరసింహ (గోపాలపట్నం), మోహిని కాంప్లెక్స్ (గాజువాక), నటరాజ్-1 (పెందుర్తి), సప్తగిరి (తగరపువలస)

● **బఘీర :** వెంకటేశ్వర, సంగం, కిన్నెర, గోకుల్, శ్రీనరసింహ (గోపాలపట్నం), శ్రీకన్య కాంప్లెక్స్ (గాజువాక), లిఖిత (శ్రీహరిపురం), సీతారామయ్య (పరవాడ)

● **దేవర :** రమాదేవి, శ్రీకన్య (గాజువాక), తాతా (తగరపువలస)

రైతు బజార్‌లో ధరలు (కిలో)

ఉల్లిపాయలు 52, టమాటా 38, వంకాయలు (తెలుపు) 34, వంకాయలు (నలుపు) 46, బెండకాయలు 32, పచ్చిమిర్చి 52 కాకరకాయలు 42, బీరకాయలు 40, ఆనపకాయ 26, కాలీఫ్లవర్ 60, క్యాబేజీ 36, క్యారెట్ 62 దొండకాయలు 38, బంగాళదుంపలు 32, అరటికాయ (పెద్దది) 7, మునక్కాడలు (కిలో) 60, అల్లం (పాతది)60, బరబాటి 40, ముల్లంగి 26, నిమ్మకాయలు (కిలో) 76, గోరుచిక్కుడు 46, దోసకాయలు 38, వెల్లుల్లి (పెద్దవి) 290, కొబ్బరికాయ (పెద్దది) 25, బీన్స్(పెన్సిల్) 120, పొటల్స్ 42, కీరదోస 28, క్యాప్సికమ్ 84, పొట్లకాయ (పెద్దది) 28, చేమదుంపలు 48, చిలగడదుంపలు 30, కంద 72, దేముడుచిక్కుడు 72, కొండఉసిరి 70, కరివేపాకు (కిలో) 40, కొత్తిమీర (పెద్ద కట్ట) 35, పుదీన (కట్ట) 5, చుక్కకూర (కట్ట) 4, పాలకూర (కట్ట) 4, తోటకూర (కట్ట) 4, మామిడికాయలు 100, కర్రపెండలం 45, బూడిద గుమ్మడికాయ 30, బొప్పాయి 40, మామిడిఅల్లం 60, జామకాయలు (కిలో) 45.

కోడిగుడ్లు (నెక్)
(వంద - రూ.లలో)

విశాఖపట్నం	550
విజయనగరం	554
శ్రీకాకుళం	554

చికెన్ ధరలు

బ్యాగ్	
రైతు ధర	110
ఫారం ధర	130
విత్ స్కిన్	230
స్కిన్‌లెస్	240



గాజువాక విద్యుత్ సబ్ స్టేషన్ వెనక ఉన్న పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు



గోపాలపట్నం ప్రశాంతినగర్ రైల్వే కార్యాలయం పుట్ట వద్ద భక్తుల పూజలు



స్టీల్‌ప్లాంట్ త్రిశక్తి ఆలయం వద్ద గల పుట్ట వద్ద పూజలు చేస్తున్న దృశ్యం

పుట్టలకు పోటెత్తిన భక్తులు

వైభవంగా నాగులచవితి వేడుకలు
నగరం కాంక్రీట్ జంగిల్‌గా మారడంతో పుట్టల కోసం ప్రజలకు తప్పని పాట్లు

గాజువాక, నవంబరు 5: నాగులచవితి వేడుకలను మంగళవారం పలు ప్రాంతాల్లోని ప్రజలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. పుట్టల్లో పాలు పోసేందుకు ఉదయం నుంచే కుటుంబ సమేతంగా పుట్టల వద్దకు వాహనాల్లో తరలివెళ్లారు. దీంతో పారిశ్రామిక ప్రాంత రహదారులు వాహనాలతో రద్దీగా మారాయి. కాగా గాజువాక పరిసరాల్లో పుట్టలు అందుబాటులో లేకపోవడంతో అత్యధికులు స్టీల్‌ప్లాంటు, బీహెచ్‌పీవీ క్వార్టర్స్ జింక్, దువ్వాడ, తదితర దూర ప్రాంతాలకు కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలపై వెళ్లారు.

ఆటోనగర్/కూర్మన్నపాలెం: జీవీఎంసీ 70వ వార్డు పరిధి ఆటోనగర్, చట్టివానిపాలెం, తోకాడ, కుంచుమాంబ కాలనీ, 87వ వార్డు వడ్లపూడి, కణితి, 88వ వార్డులోని వెదుళ్ల నరవ, దువ్వాడ, సంధ్యా నగర్ ప్రాంతాల్లోని పుట్టల వద్దకు అధిక సంఖ్యలో భక్తులు చేరుకుని పూజలు నిర్వహించారు. పుట్టల్లో పాలు, గుడ్లు వేసి పప్పు, బెల్లం, చలివిడి, తాటి గుంజులు వంటివి నివేదించి పూజలు జరిపారు. పుట్టబంగారాన్ని చెవులకు, నుదుట ధరించారు. పలువురు బాణసంచా కాల్చి ఆనందంగా గడిపారు. నగరం కాంక్రీట్ జంగిల్‌గా మారడంతో పుట్టల కోసం ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చింది. సందట్లో సడేమియాఅన్నట్టుగా పలువురు కృత్రిమ పుట్టలను ఏర్పాటు చేసి భక్తులు అందులో వేసిన గుడ్లను చేజిక్కించుకున్నారు. అలాగే 87వ వార్డు పరిధి వడ్లపూడిలోని పుట్ట వద్ద టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్ కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు. పుట్టలో పాలు, గుడ్లు వేసి ఇతర ప్రసాదాలను నైవేద్యంగా సమర్పించారు. మన సంస్కృతిని, సనాతన ధర్మాన్ని పరిరక్షించి భావితరాలకు అందించేందుకు ఇలాంటి పండగలు ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు.

ఉక్కుటౌన్‌షిప్: పారిశ్రామిక ప్రాంతంలో ఎక్కడా పుట్టలు లేకపోవడంతో ప్రజలు స్టీల్‌ప్లాంట్ ప్రధాన మార్గం వద్దకు అధిక సంఖ్యలో విచ్చేసి పూజలు చేశారు. దీంతో కణితి-స్టీల్ ప్లాంట్ మార్గంలో ట్రాఫిక్ స్తంభించింది. సుమారు రెండు గంటల పాటు ట్రాఫిక్ స్తంభించడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కాగా పుట్టల్లో వేసిన వేసిన గుడ్లను తమ కళ్ల ముందే పలువురు తీసుకుపోవడం చూసి భక్తులు విచారం వ్యక్తం చేశారు.



పెదగంట్యాడ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏరియాలో..

పెదగంట్యాడ: పెదగంట్యాడ ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఏరియా, ప్రభుత్వ ఐటీఐ, వెంకన్నపాలెం కొండ పక్కన, హౌసింగ్ బోర్డు కాలనీ రోడ్డు పక్కన, రామచంద్రానగర్ కాలనీ, రిక్షా కాలనీ, గోపాలరెడ్డి నగర్ పరిసరాల్లో ఉన్న పుట్టల్లో స్థానికులు పాలు పోసి, గుడ్లు వేసి పూజలు జరిపారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆయా పుట్టల వద్ద భక్తుల సందడి నెలకొంది.

అగనంపూడి: అగనంపూడి, ఉక్కు నిర్వాసిత గ్రామాలు,



భెల్ హెచ్‌పీవీపీ టౌన్‌షిప్‌లో..

ఫార్మాసిటీ పునరావాస కాలనీలు, పరిసర ప్రాంతాల్లోని పుట్టల వద్ద తెల్లవారుజాము నుంచే భక్తుల సందడి నెలకొంది. పుట్టల్లో పాలు, గుడ్లు వేసి పూజలు జరిపాక బాణసంచా కాల్చారు.

పెందుర్తి: మండలంలోని పలు గ్రామాల్లో ఉన్న పుట్టల వద్దకు భక్తులు వెళ్లి పూజలు చేశారు. పెందుర్తి, చినముషిడివాడ, సుజాతనగర్, తదితర ప్రాంతాల్లోని సంప్రదాయబద్ధంగా పుట్టల వద్ద పూజలు నిర్వహించారు. కాగా పెందుర్తి ప్రాంతంలో కృత్రిమ పుట్టలు అధికంగా కనిపించాయి.

గోపాలపట్నం: ఇక్కడి ఇందిరానగర్, లక్ష్మీనగర్ ప్రాంతాల్లోని భక్తులు కొండవాలు ప్రాంతాల్లోని పుట్టల వద్ద పూజలు చేశారు. గోపాలపట్నం దిగువ ప్రాంతాల్లోని ప్రశాంతినగర్, శ్రీరామ్‌నగర్, నాయుడు క్వార్టర్స్, రైల్వే స్టేషన్ ఏరియా ప్రాంతాలకు చెందిన భక్తులు రైల్వే ట్రాక్‌ల వద్ద గల పుట్టల్లో పాలు, గుడ్లు వేసి ఇతర పూజా సామగ్రిని నైవైద్యంగా సమర్పించారు. కొత్తపాలెం, యల్లపువానిపాలెం, వెంకటాపురం, పద్మనాభనగర్ ప్రాంతాలకు చెందిన ప్రజలు సమీపంలోని పుట్టల వద్ద, స్థానిక నాగేంద్ర కాలనీలోని నాగేంద్రుని ఆలయంలో పూజలు జరిపారు.

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలోని పుట్టల వద్ద ఉదయం నుంచే భక్తులు పెద్దసంఖ్యలో తరలి వచ్చి పూజలు చేసి, బాణసంచా కాల్చారు. భక్తులతో కొండ ప్రాంతాలు, గెడ్డల పరిసరాలు కిటకిటలాడాయి. పలువురు కృతిమ పుట్టలను ఏర్పాటు చేయడంతో వాటి వద్ద కూడా పూజలు చేశారు.

అక్కిరెడ్డిపాలెం: నాగులచవితి నేపథ్యంలో బెల్ హెచ్‌పీవీపీ టౌన్‌షిప్‌తో పాటు నాతయ్యపాలెం, అక్కిరెడ్డిపాలెం చెరువు ప్రాంతాలు భక్తులతో కళకళలాడాయి. మింది, ఆటోనగర్, తుంగ్లాం, నాతయ్యపాలెం పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు బెల్ హెచ్‌పీవీపీ టౌన్‌షిప్‌లోని పుట్టల వద్ద పూజలు చేసేందుకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. షీలానగర్ వద్ద జాతీయ రహదారిపై ఉన్న పుట్టల వద్ద భక్తులు పూజలు చేశారు. బీహెచ్‌పీవీ ప్రసన్నగిరిపై గల వేంకటేశ్వర వినాయకస్వామి దేవస్థానంలోని నాగదేవత ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి పూజలు నిర్వహించారు.

నాగదేవత కొండపై ప్రత్యేక పూజలు

కూర్మన్నపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 88వ వార్డు పరిధి దువ్వాడలో ఉన్న నాగదేవత కొండకు నాగులచవితిని పురస్కరించుకుని వేలాది మంది భక్తులు విచ్చేసి పూజలు జరిపారు. నాగదేవతను దర్శించుకుని మొక్కులు చెల్లించారు. మంగళవారం ఉదయం నుంచే నాగదేవత కొండకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలిరావడంతో ఈ ప్రాంతంలో సందడి వాతావరణం నెలకొంది. నాగదేవత దర్శనార్థం క్యూ లైన్లలో బారులుతీరారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దువ్వాడ పోలీసులు, ఆలయ కమిటీ సభ్యులు తగిన చర్యలు చేపట్టారు.



దువ్వాడలోని కొండపై కొలువుదీరిన నాగదేవత... పక్కన దర్శనం కోసం బారులుతీరిన భక్తులు

వృథాగా తాగునీరు.. అధికారులు పట్టించుకోరు!

కొళాయిల్లో పూర్తి స్థాయిలో నీరు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

గాజువాక, నవంబరు 5: జీవీఎంసీ గాజువాక జోన్ పరిధిలో పైపులైన్ల లీకేజీ సమస్యను నియంత్రించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో పలు ప్రాంతాల్లో తాగునీరు వృథాగా పోతుంది. పైపు లైన్ల లీకేజీల కారణంగా తమకు కొళాయిల ద్వారా నీరు అరకొరగా సరఫరా అవుతుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పైపు లైన్ల లీకేజీల సమస్యపై పలు వార్డుల సంబంధిత అధికారులకు ఎప్పటికప్పుడు ఫిర్యాదులు అందుతున్నా వారు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఫలితంగా తాగునీటి కోసం తాము నానాపాట్లు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. కాగా గాజువాక మునిసిపాలిటీగా ఉన్నప్పుడు ఏర్పాటు చేసిన పైపు లైన్లు తుప్పుపట్టి జీర్ణావస్థకు చేరుకోవడం వల్లే లీకేజీ సమస్యలు తలెత్తుతున్నట్టు సంబంధిత విభాగానికి చెందిన పలువురు సిబ్బంది చెబుతున్నారు. లీకేజీలకు తాత్కాలికంగా మరమ్మతులు



70వ వార్డు శ్రీనివాస నగర్ రోడ్డు-3లో వృథాగా పోతున్న తాగునీరు



కణితి రోడ్డులో తాగునీరు వృథాగా పోతున్న దృశ్యం

చేపట్టినా మళ్లీ కొద్ది రోజులకే సమస్యల మొదటికొస్తుంది. పాత పైపులైన్లను పూర్తిగా తొలగించి కొత్తవి ఏర్పాటు చేస్తేనే సమస్యకు పూర్తి స్థాయిలో పరిష్కారం లభిస్తుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

70వ వార్డులో..

ఆటోనగర్: జీవీఎంసీ 70వ వార్డు పరిధిలోని పలు కాలనీల్లో తాగునీరు వృథాగా పోవడం నిత్యకృత్యంగా మారిందని ప్రజలు వాపోతున్నారు. శ్రీనివాస నగర్ రోడ్డు-3, 11లలో తోకాడ, ఎల్వీ నగర్, చిట్టినాయుడు కాలనీ, తదితర ప్రాంతాల్లోని తాగునీటి పైపులకు లీక్‌లు ఏర్పడడంతో పెద్దఎత్తున నీరు పారుతూ మురుగు కాలువల్లో కలుస్తుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్దిరోజులుగా నీరు వృథాగా పారుతున్నా పట్టించుకునే నాథులే కరువయ్యారని వారు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి వృథాకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

శ్మశానవాటిక అభివృద్ధి పనులకు బ్రేక్

» పనులు చేపట్టేందుకు ముందుకురాని కాంట్రాక్టర్
» మళ్లీ టెండర్ పిలిచేందుకు జీవీఎంసీ అధికారుల యత్నాలు

మల్కాపురం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): మల్కాపురం శ్మశానవాటిక అభివృద్ధి పనులకు బ్రేక్ పడింది. పనులు ప్రారంభించాల్సిన సమయంలోనే కాంట్రాక్టరు అందుబాటులో లేకుండా పోవడంతో నిలిచిపోయాయి. దీంతో జీవీఎంసీ అధికారులు పాత టెండర్‌ను రద్దు చేసి కొత్తది పిలిచేందుకు సిద్ధమవుతున్నారు. శ్మశానవాటిక అభివృద్ధికి ఇటీవల జీవీఎంసీ రూ.2 కోట్లు కేటాయించి, టెండర్ పిలిచింది. రాజమహేంద్రవరం ప్రాంతానికి చెందిన ఓ కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించారు. అయితే నాలుగు నెలలు గడిచినా పనులు చేపట్టేందుకు సదరు కాంట్రాక్టరు ముందుకు రాలేదు. జీవీఎంసీ



అధ్వానంగా ఉన్న శ్మశానవాటికలోని మరుగుదొడ్డి



కోరమాండల్ గేటుకు సమీపంలో ఉన్న శ్మశానవాటిక

అధికారులు ఫోన్ చేస్తున్నా లిఫ్ట్ చేయడం లేదు. ఈ నేపథ్యంలో ఆ కాంట్రాక్టరుకు ఇచ్చిన టెండర్‌ను రద్దు చేశారు. ఇప్పటికే శ్మశానవాటిక అభివృద్ధికి నాలుగైదుసార్లు టెండర్లను ఆహ్వానించడం, కాంట్రాక్టర్ దక్కించుకోవడం.. పనులు ప్రారంభించే సమయానికి కనిపించకుండా పోవడం పరిపాటిగా మారింది. ఈ శ్మశానవాటిక కోరమాండల్ ఎరువుల కర్మాగారం కంపెనీ సమీపంలో ఉంది. కాటికాపారి గది దారుణంగా ఉంది. కిటికీలు ఊడిపోయి. విద్యుత్ సౌకర్యం లేకుండా అధ్వాన స్థితికి చేరింది. శ్మశానవాటిక చుట్టూ పిచ్చిమొక్కలు, తుప్పలు పెరిగిపోయాయి. కనీస సదుపాయాలు కూడా లేవు. ఆయా సమస్యలను గుర్తించిన గ్రేటర్ అధికారులు శ్మశానవాటికను సుందరంగా తీర్చిదిద్దేందుకు నిధులు కేటాయించినప్పటికీ ఏ కాంట్రాక్టరూ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకు రాకపోవడం గమనార్హం.

ఉక్కు పరిరక్షణకు ఉద్యమాన్ని ఉధృతం చేయాలి

» సొంత గనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలి
» పోరాట కమిటీ నాయకులు

ఉక్కుటౌన్‌షిప్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ కోసం చేస్తున్నా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని పోరాట కమిటీ నాయకులు పేర్కొన్నారు. ఏఐటీయూసీ ప్లాంట్ కార్యాలయంలో మంగళవారం జరిగిన పోరాట కమిటీ సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ ఉక్కు పరిరక్షణ కోసం కేంద్రం సహకారాన్ని అందించాలని, ఇందుకోసం కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని కోరారు. ఈ విషయమై త్వరలో ముఖ్యమంత్రిని కలుస్తామన్నారు. ప్లాంటుకు సొంత గనులు కేటాయించే అంశంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని పేర్కొన్నారు. ఉక్కు కర్మాగారంలో పూర్తి స్థాయి ఉత్పత్తిని సాధించేందుకు యాజమాన్యం తగిన వనరులను సమకూర్చాలన్నారు. మూడు బ్లాస్ట్ ఫర్నేస్‌లలో నిరంతరం ఉత్పత్తి జరిపేందుకు ముడిసరకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మికులకు సకాలంలో జీతాలు చెల్లించాలని, ఆయా అంశాలపై యాజమాన్యాన్ని కలిసి విన్నవించాలని నిర్ణయించారు. సమావేశంలో పోరాట కమిటీ నాయకులు డి.ఆదినారాయణ, కేఎస్ఎన్ రావు, కారు రమణ, వరసాల శ్రీనివాసరావు, రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేస్తాం

విశాఖ ఉమ్మడి జిల్లా నూర్ బాషా దూదేకుల బీసీ ముస్లిం సంఘం ప్రతినిధులు



సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులు

ఆటోనగర్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): తమ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా కృషి చేస్తామని విశాఖ ఉమ్మడి జిల్లా నూర్ బాషా దూదేకుల బీసీ ముస్లిం సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. 70వ వార్డు కుంచుమాంబ కాలనీలోని మసీదులో మంగళవారం వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై చర్చించారు. ముస్లింలలోని ప్రముఖులను, రాజకీయ నేతలను సత్కరించేందుకు, భారీ బహిరంగ సభ నిర్వహించాలని తీర్మానించారు. అందరం ఐకమత్యంగా ఉంటూ రాష్ట్రంలో నూర్ బాషా దూదేకుల ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేద్దామన్నారు. సమావేశంలో సంఘం ఉత్తరాంధ్ర కన్వీనర్ షేక్ ఇస్మాయిల్, జిల్లా అధ్యక్షుడు బాబ్జీ, కార్యదర్శి షేక్ రెహమాన్, తదితరులు పాల్గొన్నారు.

అంతర్గత శక్తి కోసం వచ్చే ఏడాది ఉపాసన దీక్ష

శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి



పూజలు చేస్తున్న స్వరూపానందేంద్ర సరస్వతి

పెందుర్తి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): అంతర్గత శక్తి సాధన కోసం వచ్చే ఏడాది మహాశక్తి ఉపాసన దీక్ష చేపట్టనున్నట్టు శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి అన్నారు. సనాతన ధర్మ వ్యాప్తి, అంతఃజ్ఞాన అన్వేషణ తమ పీఠం ముఖ్యోద్దేశమని ఆయన పేర్కొన్నారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని శారదాపీఠం ఆధ్వర్యంలో కాశీలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమం మంగళవారంతో ముగిసింది. నాగులచవితి పర్వదినాన జన్మించిన పీఠాధిపతికి అరవై ఏళ్ల పూర్తయిన షష్టిపూర్తి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన భక్తులకు అనుగ్రహభాషణ చేస్తూ ధర్మం కోసం, సనాతన మార్గం కోసం పీఠం కట్టుబడి ఉంటుందన్నారు. స్వరూపానందేంద్ర సరస్వతికి ఉత్తర పీఠాధిపతి స్వాత్మానందేంద్ర సరస్వతి పాదపూజ చేశారు.

88వ వార్డులో బోరింగులు ప్రారంభం

కూర్మన్నపాలెం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): గ్రేటర్ 88వ వార్డు పరిధి మంగళపాలెం, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో మంగళవారం కార్పొరేటర్ మొల్లి ముత్యాలనాయుడు ఆధ్వర్యంలో నూతన బోరింగులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు గాను ఈ బోరింగులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయమని, వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో కాలనీ వాసులు ముమ్మడివరపు రాము, యు.శ్రీను, ఎర్నిబాబు, ఒమ్మి రాము, తదితరులు పాల్గొన్నారు.

'వార్డులో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి'

అగనంపూడి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): వార్డు పరిధిలోని అన్ని ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ అన్నారు. వార్డు పరిధి పాతఅగనంపూడి, గల్లవానిపాలెం పరిసర ప్రాంతాల్లో మంగళవారం ఆయన పర్యటించారు. స్థానికంగా నెలకొన్న సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పిల్లేలమ్మ ఆలయానికి సీసీ రోడ్డుతో పాటు డ్రైనేజీలను నిర్మిస్తామన్నారు. గల్లవానిపాలెంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి స్థల పరిశీలిన చేశారు. ఆయన వెంట టీడీపీ నాయకులు కరణం జగదీశ్, సింగిడి సింహాచలం, తదితరులు ఉన్నారు.

దోమల నివారణకు ఫాగింగ్

జీవీఎంసీ 79వ వార్డు గొడ్డుపేట, ఎస్సీ కాలనీ, మాదిగపేట, కరణంవీధి, రామాలయం పరిసర ప్రాంతాల్లో దోమల నివారణకు ఫాగింగ్ చేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, డ్రైనేజీల్లో చెత్త వేయరాదని మలేరియా విభాగం సిబ్బంది ప్రజలకు సూచించారు. ఇళ్ల పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూస్తే దోమలు వృద్ధి చెందవని పేర్కొన్నారు. కార్యక్రమంలో సీజనల్ వర్కర్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మసూత్ర శివాలయ అభివృద్ధికి విరాళం

అగనంపూడి, నవంబరు 5 (ఆంధ్రజోతి): జీవీఎంసీ 79వ వార్డు పరిధి పాత అగనంపూడి సమీపంలో గల స్వయంభూ బ్రహ్మసూత్ర శివాలయం అభివృద్ధికి సమాచార హక్కు చట్టం ఉద్యమ కర్త పట్టా రామఅప్పారావు దంపతులు ఐదు వేల రూపాయల నగదును విరాళంగా మంగళవారం ఆలయ కమిటీ ప్రతినిధులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి అందరూ ముందుకు రావాలని కోరారు.

భక్తిశ్రద్ధలతో నాగుల చవితి

- పుట్టల వద్ద జన సందోహం
- శివారు ప్రాంతాలకు తరలివెళ్లిన నగర వాసులు
- కిటకిటలాడిన జూపార్కు, కంబాల కొండ

నాగులచవితిని జిల్లా వాసులు మంగళవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే పుట్టల వద్ద క్యూ కట్టారు. నగరంలోని పోర్టు స్టేడియం, జూ పార్కు, కంబాల కొండకు జనం పోటెత్తారు. పుట్టలో పాలు పోసి మొక్కులు తీర్చుకున్నారు.

- విశాఖపట్నం, ఆంధ్రజ్యోతి



ఎల్లమ్మ పుట్ట వద్ద పూజలు చేస్తున్న భక్తులు



పోతురాజు పుట్టలో పాలుపోస్తున్న ఎంపీ శ్రీభరత్, టీడీపీ నాయకులు



జంతుప్రదర్శన శాల వద్ద పుట్టలో పాలు పోస్తున్న భక్తులు



జూ పార్కు ప్రవేశ ద్వారం వద్ద టికెట్ల కోసం క్యూ



భక్తులు వేసిన కోడిగుడ్లు ఏరుతున్న మహిళ



పుట్టల్లో వేసిన కోడిగుడ్లను శుభ్రం చేస్తున్న దృశ్యం



ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ రోడ్డులో ట్రాఫిక్‌జామ్..



ఎల్లమ్మపుట్ట వద్ద పాలు పోసేందుకు బారులుతీరిన భక్తులు



ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ ఆవరణలో పూజలు చేస్తున్న భక్తులు

విశాఖ పోర్టుకు సముద్ర పర్యావరణ సురక్ష ట్రోఫీ



అవార్డు అందుకుంటున్న పోర్టు అధికారులు

విశాఖపట్నం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం పోర్టుకు మరో ప్రతిష్ఠాత్మకమైన అవార్డు లభించింది. సముద్ర జలాల్లో ఆయిల్ కలవకుండా చూడడం, విపత్తుల నిర్వహణకు ముందస్తు ప్రణాళిక, ఎదుర్కొనడానికి సంసిద్ధతలో అత్యుత్తమ పనితీరు ప్రదర్శించినందుకు సముద్ర పర్యావరణ సురక్ష ట్రోఫీని అందుకుంది. ఢిల్లీలోని కోస్టుగార్డు ప్రధాన కార్యాలయంలో మంగళవారం జరిగిన 26వ జాతీయ ఆయిల్ స్పిల్ డిజాస్టర్ కంటింజెన్సీ ప్లాన్, సంసిద్ధత సమావేశంలో ఈ అవార్డును అందజేశారని పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ తెలిపారు.

డీఎస్సీ ఉచిత శిక్షణకు 10న అర్హత పరీక్ష

మహారాణిపేట, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ ఎస్టీ సామాజికవర్గానికి చెందిన డీఎస్సీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ నిమిత్తం ఈ నెల 10న అర్హత పరీక్ష నిర్వహిస్తున్నట్టు కలెక్టర్ ఎంఎన్ హరేంధిర ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం సమావేశం నిర్వహించారు. పది కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో పరీక్ష నిర్వహిస్తామని జిల్లానుంచి సుమారు 3,200 మంది దరఖాస్తులు సమర్పించారన్నారు. సాంఘిక సంక్షేమశాఖాధికారి రామారావు మాట్లాడుతూ ప్రతిభ ఆధారంగానే ఎంపిక చేస్తామని, మూడు నెలల ఉచిత శిక్షణ, అభ్యసన సామగ్రి, భోజన చార్జీలిస్తామన్నారు.

క్రీడలను ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం: ఎమ్మెల్యే గణబాబు

విశాఖపట్నం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందని, కొత్త క్రీడావిధానం అమలులోనికి తెస్తోందని పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు క్రీడలపై ప్రత్యేక దృష్టిసారించారని, ఇందుకు అవసరమైన నిధులు కేటాయిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మరిన్ని ఈవెంట్లు నిర్వహించేందుకు, మౌలిక వసతుల కల్పనకు కృషి జరుగుతోందన్నారు. క్రీడా విజయాలకు ప్రోత్సాహకాలు, క్రీడాకారులకు ఉపాధి అంశంలో రిజర్వేషన్లు కల్పిస్తామని సీఎం ప్రకటించడం అభినందనీయమన్నారు.

సింహాచలేశుడి సన్నిధిలో అశోక్ దంపతులు

సింహాచలం, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): వరాహలక్ష్మీనృసింహ స్వామి దేవస్థానం వంశ పారంపర్య ధర్మకర్త, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు, సతీమణితో కలిసి మంగళవారం సాయంత్రం అప్పన్నను దర్శించుకున్నారు. ఆయనకు ఈవో వేండ్ర త్రినాథరావు, ఆలయ ప్రధానార్చకులు గొడవర్తి శ్రీనివాసాచార్యులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కప్పస్తంభ ఆలింగనం చేసుకున్న అశోక్ దంపతుల గోత్రనామాలతో అంతరాలయంలో అర్చకులు పూజలు చేసి శేషవస్త్రాన్ని పర్యవేట్టంగా చుట్టారు. గోదాదేవి సన్నిధిలో పూజలు చేసిన తరువాత పండితులు చతుర్వేద ఆశీర్వచనాలు ఇవ్వగా, ఈఓ శాలువతో సత్కరించి ప్రసాదాలను అందజేశారు.



కప్పస్తంభం వద్ద అశోక్‌గజపతిరాజు దంపతులు

ప్రసాద్ పనుల పరిశీలన

కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ పథకంలో భాగంగా దేవస్థానం పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను అశోక్‌గజపతిరాజు పరిశీలించారు. రెండో టోల్‌గేట్ వద్ద బస్‌కాంప్లెక్స్ నిర్మాణాన్ని, సింహగిరి బస్టాండ్‌లో షాపింగ్ కాంప్లెక్స్, తదితర నిర్మాణాలను మ్యాప్‌లతో సరిపోల్చారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈఓ త్రినాథరావు, ఈఈలు శ్రీనివాసరాజు, రాంబాబు, తదితరులున్నారు.

రాష్ట్రస్థాయి ఖోఖో విజేతలు విశాఖ బాల, బాలికల జట్లు





విజేతలుగా నిలిచిన విశాఖ జిల్లా బాలురు, బాలికల జట్లకు ట్రోఫీలను అందిస్తున్న అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ

అనకాపల్లి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు వుంటుందని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అన్నారు. తుమ్మపాలలో మూడు రోజులపాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలు సోమవారం రాత్రి ముగిశాయి. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కొణతాల మాట్లాడుతూ, క్రీడా రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందన్నారు. జాతీయస్థాయి క్రీడా పోటీల నిర్వహణకు అనకాపల్లిలో స్టేడియం నిర్మించే అంశాన్ని ఇప్పటికే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానన్నారు. కాగా అండర్-17 విభాగంలో జరిగిన ఈ పోటీల్లో ఉమ్మడి జిల్లాల నుంచి బాలురు, బాలికల జట్లు పాల్గొన్నాయి. బాలురు, బాలికల విభాగాల్లో ఉమ్మడి విశాఖ జిల్లా జట్లు విజేతలుగా నిలిచాయి. బాలుర విభాగంలో ద్వితీయ బహుమతిని ప్రకాశం జిల్లా, తృతీయ బహుమతిని కృష్ణా జిల్లా, బాలికల విభాగంలో ద్వితీయ బహుమతిని నెల్లూరు, తృతీయ బహుమతిని తూర్పుగోదావరి జిల్లా జట్లు పొందాయి.

జాతీయ పోటీలకు రాష్ట్ర జట్టు ఎంపిక

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో డిసెంబరు ఐదు నుంచి తొమ్మిదో తేదీ వరకు జరగనున్న జాతీయస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొనే రాష్ట్రస్థాయి అండర్-17 బాలురు, బాలికల జట్లను ఎంపిక చేశారు. బాలుర జట్టులో జి.అజయ్ (విశాఖపట్నం), బి.సాయి (విశాఖపట్నం), సీహెచ్.ప్రసాద్ (విశాఖపట్నం), డి.వినయ్ (ప్రకాశం), పి.నరేశ్ (ప్రకాశం), డి.రాకేశ్ (కృష్ణా), ఎం.శివ (విజయనగరం), బి.తిరుమల (శ్రీకాకుళం), ఈ.శశాంత్ గౌడ్ (అనంతపురం), ఎస్.నవీన్ (నెల్లూరు), జె.యాలప్ప (కర్నూలు), బి. పవన్ (చిత్తూరు) వున్నారు. బాలికల జట్టులో కె.లాస్య (విశాఖపట్నం), పి.జోత్స్న (విశాఖపట్నం), జె.గీత (విశాఖపట్నం), డి.నందిని (తూర్పుగోదావరి), సీహెచ్.లావణ్య (విజయగనరం), బి.భార్గవి (నెల్లూరు), డి.రంగ మహాలక్ష్మి(గుంటూరు), కాకి దివ్య (పశ్చిమగోదావరి), కె.పవిత్ర (నెల్లూరు), ఎన్‌ఏ హస్మిత (చిత్తూరు), జి.దేవి (కడప), జి.భవాని (శ్రీకాకుళం) వున్నారు.

జాతీయ లోక్ అదాలత్ విజయవంతం చేయాలి

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్

విశాఖపట్నం లీగల్, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): వచ్చేనెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా ప్రధానన్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ కోరారు. నూతన కోర్టు సమావేశమందిరంలో మంగళవారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. బాధితుల పరిహార పథకం, పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నివారణ, నిషేధం పరిహార చట్టం 2013పై వివరించారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ ఎ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.వెంకటరమణ, కుటుంబ న్యాయస్థానం న్యాయమూర్తి రాధారత్నం, జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఎంవీ శేషమ్మ, అదనపు జిల్లా న్యాయమూర్తులు, సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు, న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా జడ్జి, వేదికపై సీపీ, తదితరులు

తీరంలో తూటు పూల సోయగం

సముద్ర తీరంలో తూటుపూలు ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. ఓవైపు సముద్ర సోయగాలు మరోవైపు తూటు పూల అందాలు సందర్శకులను కట్టిపడేస్తున్నాయి. గుడ్లవానిపాలెం, సాగర్‌నగర్ వద్ద ఇసుక తెన్నెలపై గుర్రపుడెక్కకు పూసిన ఈ తూటుపూలు బీచ్‌రోడ్డులో ప్రయాణించేవారిని ఆకర్షిస్తున్నాయి. దీంతో ప్రతిరోజూ వందలామంది ఈ పూల వద్ద సెల్ఫీలు తీసుకుంటున్నారు. కాగా తీరప్రాంతం కోతకు గురికాకుండా గుర్రపుడెక్క కాపాడుతుంది. ప్రస్తుతం పూలు పూస్తుండడంతో సరికొత్త అందాన్ని సంతరించుకుంటోంది.

- సాగర్‌నగర్, ఆంధ్రజ్యోతి



అనుమానాస్పద స్థితిలో బాలుడి మృతి

- పుట్టలో పాలు పోసి వచ్చి ఇంట్లో విగతజీవిగా...
- చున్నీతో ఉరివేసుకుని మృతిచెందినట్టు అనుమానం
- దర్యాప్తు చేస్తున్న పోలీసులు



పవన్ (ఫైల్ ఫొటో)

పెందుర్తి, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ బాలుడు మృతిచెందాడు. ఈ సంఘటన పెందుర్తిలో మంగళవారం జరిగింది. సీఐ సతీశ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు పెందుర్తి అయ్యప్పనగర్‌లో నివాసముంటున్న ముత్యాలు, వరలక్ష్మి దంపతులకు పవన్ తేజ (13) కుమారుడున్నాడు. ఇతడు నారాయణ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. నాగుల చవితి పండుగ సందర్భంగా మంగళవారం తల్లిదండ్రులతో కలిసి పవన్ పుట్టలో పాలు పోసేందుకు వెళ్లాడు. పూజల అనంతరం అంతా తిరిగి ఇంటికి వచ్చారు. తల్లి వరలక్ష్మి ఆశ కార్యకర్త, తండ్రి ముత్యాలు ఓ కళాశాల బస్సు డ్రైవర్ కావడంతో వారి పనులపై వెళ్లిపోయారు. పవన్ ఒక్కడే ఇంటివద్ద ఉన్నాడు. దీంతో మధ్యాహ్నం బిర్యానీ తీసుకురావాలని తల్లిని కోరాడు. భోజన సమయానికి బిర్యానీ తీసుకుని తల్లి వరలక్ష్మి ఇంటికి వచ్చింది. ప్రధాన ద్వారం తలుపు తీసి ఉండడంతో లోపలికి వెళ్లింది. పవన్‌ను పిలిచినా స్పందన లేకపోవడంతో పడగ గదికి వెళ్లింది. అక్కడ లోపల గడియ పెట్టి ఉండడం, గట్టిగా పిలిచినా స్పందన లేకపోవడంతో స్థానికుల సహాయంతో గడియ పగలగొట్టి లోపలికి వెళ్లి చూడగా అదే తలుపు గడియకు పవన్ మెడ చున్నీ బిగించి ఉంది. ఆందోళనతో పవన్‌ను పెందుర్తి సీహెచ్‌సీ తీసుకువెళ్లింది. అక్కడ పరీక్షలు చేసిన వైద్యులు అప్పటికే బాలుడు మృతి చెందినట్టు నిర్ధారించారు. సమాచారం అందుకున్న సీఐ సతీశ్‌కుమార్ సంఘటనాస్థలాన్ని పరిశీలించి, బాలుడి మృతికి కారణాలు ఆరా తీశారు. ముగ్గురు మిత్రులతో కలిసి టీవీలో సినిమా చూశారని తెలిసింది. అయితే పడక గది తలుపునకు చున్నీతో పవన్ మెడ ఎలా బిగుసుకుందనేది ప్రశ్నార్థకంగా మారింది. బాలుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడని, కానీ కారణాలు తెలియరాలేదని సీఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

విద్యుదాఘాతంతో జూనియర్ లైన్‌మన్ మృతి



వెంకటేష్ మృతదేహం

ఎండాడ, నవంబరు 5(ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో జూనియర్ లైన్‌మన్ (జేఎల్‌ఎం) మృతి చెందాడు. ఈ సంఘటన పీఎంపాలెం స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... మధురవాడ రిక్షా కాలనీకి చెందిన బలివాడ వెంకటేష్ (37) కొమ్మాది సబ్ స్టేషన్‌లో ఐదేళ్లుగా జూనియర్ లైన్‌మన్‌గా పనిచేస్తున్నాడు. మారికవలస టయోటా, మెట్రో షోరూంల ప్రాంతంలో మంగళవారం రాత్రి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిందని సమాచారం రావడంతో అక్కడ ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌పై పనులు చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై, ట్రాన్స్‌ఫార్మర్ పైనుంచి కింద పడి మృతి చెందాడు. స్థానికులు వెంటనే సమీపంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించగా, అప్పటికే వెంకటేష్ మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. మృతుడిది శ్రీకాకుళం జిల్లా మందస మండలం హరిపురం అని కుటుంబసభ్యులు తెలిపారు. ఇదిలా ఉండగా వెంకటేష్ మృతితో బ్రేక్‌డౌన్ అయిన సరఫరాను జోన్-3 ఈఈ పోలాకి శ్రీనివాసరావు సరిచేశారు. కాగా జేఎల్‌ఎం విద్యుదాఘాతంతో మృతి చెందాడా లేక ట్రాన్స్‌ఫార్మర్ పైనుంచి జారీపడి, తలకి గాయమై మృతి చెందాడా అనే దానిని పరిశీలిస్తున్నామని పేర్కొన్నారు.

రాయితీ వంటనూనె విక్రయాలు కొనసాగించాలి: జేసీ

విశాఖపట్నం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): రైతుబజార్లలో క్యూ ఆర్‌కోడ్ ద్వారా బియ్యం కార్డుదారులకు రాయితీపై అందిస్తున్న వంటనూనెల విక్రయాలు కొనసాగించాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ పేర్కొన్నారు. లీటర్ పామాయిల్ రూ.110, సన్‌ఫ్లవర్ రూ.124కు విక్రయిస్తున్నారని, ప్రభుత్వం నుంచి తదుపరి ఆదేశాలు వచ్చే వరకు అమ్మకాలు చేపట్టాలన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లాస్థాయి ధరల నియంత్రణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వంటనూనెల నిల్వలపై టోకు వర్తకులు నుంచి వివరాలు తెలుసుకుని, కొరత లేకుండా నిల్వలు కొనసాగించాలన్నారు. టమాటా, ఉల్లిపాయల ధరలు, నిల్వలపై మార్కెటింగ్ శాఖాధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సమీక్షలో డీఎస్‌వో భాస్కరరావు, మార్కెటింగ్‌శాఖ ఏడీ యాసిన్, టోకు వ్యాపారులు, రైతుబజార్ ఈవోలు, రైసుమిల్లుల ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రైల్వేలో ముగిసిన విజిలెన్స్ వారోత్సవాలు

విశాఖపట్నం, నవంబరు 5 (ఆంధ్రజ్యోతి): వాల్తేరు రైల్వే డివిజన్‌లో నిర్వహించిన విజిలెన్స్ వారోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. డీఆర్‌ఎం కార్యాలయంలో సీనియర్ డివిజనల్ పర్సనల్ ఆఫీసర్ రంజన్ మహంతి మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం ఏర్పడాలన్నారు. వారోత్సవాల్లో భాగంగా ఉద్యోగులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు. అవినీతి నిర్మూలన పట్ల ప్రజలకు అవగాహన కల్పించేందుకు డివిజనల్ కల్చరల్ అసోసియేషన్ కళాకారులతో వీధుల్లో కళారూపాలు ప్రదర్శించారు.